
epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

నల్లగొండ

మంగళవారం 1 ఆగస్టు 2017

• కాంట్రాక్ట్ ఉద్యోగుల ధర్నా



హెచ్‌ఆర్ పాలసీని అమలుచేయాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు 6

• ఠారెత్తిస్తున్న ఎండలు



(నల్లగొండ)

ఎండలు మళ్లీ మండుతున్నాయి. వర్షాకాలంలో సెగపుట్టిస్తున్నాయి. దీంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. జిల్లాలో సోమవారం 36.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. శనివారం 35 డిగ్రీలు, ఆదివారం 36.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. క్రమంగా భానుడి ప్రతాపం పెరుగుతూ వస్తోంది. ఎండలకు తోడు ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఇక ఖరీఫ్ ప్రారంభం, ఆ తరువాత మూడు రోజుల పాటు కురిసిన వర్షాలకు జిల్లా వ్యాప్తంగా విత్తిన పత్తిచేలు వాడుబడుతున్నాయి. మొక్కలు ఎండుతున్నాయి. మరో వారం పాటు పరిస్థితి ఇలాగే ఉంటే పత్తికి చేతికందదు. 6

• అమ్మపాలు అమృతం



నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

(నల్లగొండఅర్బన్, నిడమనూరు)

ప్రతి శిశువుకు ప్రకృతి అందించే అమూల్య సంపద తల్లి పాలు. తల్లి పాలు అమృతంతో సమానం. ప్రేమానురాగాలతో బిడ్డకు పాలు పట్టిస్తే జీవితాంతం ఆరోగ్యంగా మనుగడ సాగిస్తారు. బిడ్డతోపాటు పాలను పట్టించిన తల్లికి కూడా లాభాలున్నాయి. అయితే చాలామంది తల్లులు వివిధ కారణాలతో బిడ్డలకు పోతపాలు పడుతున్నారు. దీంతో అవగాహ కల్పించేందుకు ప్రభుత్వం మంగళవారం నుంచి తల్లిపాల వారోత్సవాలు నిర్వహించనుంది.

స్ప్రెడ్‌లో...



మన గొర్రెలు మనకే..

- గుంటూరు, ప్రకాశం జిల్లాలో బోగస్ రైతులు
- వారి పేరుతో ఖాతాలు, ఆధార్‌కార్డులు
- లక్షలు వెనకేసుకుంటున్న దళారులు, పశువైద్యులు
- దేవరకొండ డివిజన్‌లో జోరుగా దందా 7
- ఏసీబీ రంగం దిగితేనే వాస్తవాలు వెలుగులోకి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

యాదవులను ఆర్థికంగా బలోపేతం చేస్తూ మాంసం ఉత్పత్తుల్లో రాష్ట్రాన్ని ముందుంచాలన్న సర్కారు తపన పశువైద్యులకు, దళారులకు కాసులు కురిపిస్తోంది. ప్రభుత్వ సాయం భారీగా ఉండటంతో లబ్ధిదారులు ఎంతో కొంత ఇచ్చేందుకు ముందుకు వస్తుండటం, కేటాయించిన జిల్లాల్లో గొర్రెల కొరత ఉండటంతో రీసైక్లింగ్ వ్యవహారానికి తెరలేచింది. సరిహద్దు జిల్లా, వ్యాపార పరిచయాలతో గుంటూరు, ప్రకాశం జిల్లాలో బోగస్ రైతులను సృష్టించి దేవరకొండ ప్రాంతాల్లో కొనుగోలు చేసిన గొర్రెలను లబ్ధిదారులకు అంటగడుతున్నారు.



జడ్పీలో కొత్త ఎత్తులు!

- హెచ్‌ఆర్‌ఏ రికవరీ కాకుండా యత్నాలు
- ప్రజాప్రతినిధి కోటాలో ఉన్నామంటూ బుకాయింపు

(నల్లగొండ)

ప్రభుత్వ క్వార్టర్‌లో ఉచితంగా ఉంటూ హెచ్‌ఆర్‌ఏ కొల్లగొట్టిన అధికారులు కొత్త ఎత్తులు వేస్తున్నారు. ప్రభుత్వ సొమ్మును జేబులో వేసుకున్న విషయం వెలుగు చూడటంతో దీని నుంచి బయటపడేందుకు ఓ ప్రజాప్రతినిధి కోటాలో ప్రభుత్వ కార్టర్‌లో ఉన్నట్టు బుకాయిస్తున్నారు. ఈ విషయం తెలిసిన సదరు ప్రజాప్రతినిధి ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. దీంతో సదరు అధికారులు హెచ్‌ఆర్‌ఏ విషయం నుంచి బయటపడేందుకు మరో మార్గం వెతుకుతున్నారు. 7

బెటాలియన్ సిబ్బంది

16 మంది బదిలీ

20 వీరంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి...

నిడమనూరు 3

ఎంపీడీవో సస్పెన్షన్

విధుల్లో అలసత్వం, అక్రమాల ఆరోపణలు

తండాల్లో తీజ్‌మార్

తొమ్మిది రోజుల సంబరాలు.. కఠోర నియమాలు.. డప్పుల మోతలు. తండంతా కేరింతలు.. పెళ్లికాని ఆడబిడ్డల ఆటాపాటలు.. అన్నాచెల్లెళ్ల.. అక్కాతమ్ముళ్ల అనుబంధాలు.. బావా మరదళ్ల అల్లరి చేష్టలు.. అపై భక్తి భావం.. వీటన్నిటి మేళవింపే తీజ్ పండుగ. తెలంగాణలోని ప్రతి గిరిజన తండా తీజ్ పండుగతో కళకళలాడుతోంది. తరతరాలుగా వస్తున్న సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా ఈ తీజ్ పండుగను లంబాడీలు ఘనంగా జరుపుకుంటున్నారు. బతకమ్మను ఈ తీజ్ పోలి ఉంటుంది. తీజ్‌ను ఎనిమిది రోజులపాటు పూజించి తొమ్మిదవ రోజు నిమజ్జనం చేస్తారు. ఈ ఉత్సవాలను తండాలోని పెళ్లికాని ఆడపిల్లలే నిర్వహిస్తారు. వర్షాకాలం ప్రారంభంలో కనిపించే ఎర్రని ఆరుద్ర పురుగును 'తీజ్' అంటారు. అలాగే గోధుమ మొలకలను కూడా 'తీజ్' గా పిలుస్తారు. బతుకమ్మను పూలతో అలకంరించినట్లే తీజ్‌లో గోధుమ మొలకలను పూజించడం లంబాడీల ఆనవాయితీ.

- నిడమనూరు



- బంజారాల బతుకమ్మ.. తీజ్
- మంచి భర్త కోసం సంప్రదాయ ఉత్సవం
- వానలు సమృద్ధిగా కురవాలని పూజలు
- గిరిజన యువతుల సందడే సందడి
- గోధేమనారు బుట్టలతో ఆటా-పాట
- తండాల్లో మొదలైన కోలాహలం

ఆడపిల్లలకు పెళ్లి చేస్తే ఇక వచ్చే ఏడాది తమ ఇంట్లో ఉండరనే ఉద్దేశంతో తల్లిదండ్రులు తీజ్ ఉత్సవాలను నిర్వహిస్తారు. పెళ్లీడుకు వచ్చిన ఆడపిల్లలు, తల్లిదండ్రులు తమ కంటే వయసులో పెద్దవాళ్ల ఆశీస్సులు తీసుకుంటారు. వర్షాకాలం ప్రారంభమై నాట్లు పూర్తయిన తర్వాత ఈ ఉత్సవాలను ప్రారంభిస్తారు. సీత్లా భవాని (లంబాడీల దేవత)పూజ ముగిసిన తర్వాత తీజ్‌ను జరుపుతారు. తండాకు పెద్దమనిషి 'నాయక్' నుంచి అనుమతి పొందిన తర్వాతే ఏర్పాట్లు మొదలు పెడతారు. నాయక్ బాపూ బొరామో తీజ్, భాయీ తారో పాలకోవంటి పాటలను ఆలపిస్తూ ఎంతో ఆనందంగా గడుపుతారు. ఆడపిల్లలందరూ ఇంటింటికి తిరిగి వేడుక కోసం విరాళాలు సేకరిస్తారు.

ఆ విరాళాలతో వారంలో ఒక రోజు అంగడికి వెళ్తారు. ఉత్సవానికి కావల్సిన గోధుమలు, శనగలు, ఇతరత్రా సామన్లు తెచ్చుకుంటారు. సాయంత్రానికి గోధుమలను నానబెట్టి, తీజ్‌లను మొలకెత్తించడానికి ఆడపిల్లలు, వారి సోదరులు బుట్ట (ఓల్డి)లను అల్లుతారు. ఇందుకోసం అడవిలో దొరికే దుసేరు తీగ (పిలోణీర్ వేళ్లీ)ను వాడుతారు. గోధుమలను నానబెట్టే క్రమం అత్యంత పవిత్రంగా చేస్తారు. పుట్టమట్టిని తెచ్చి అందులో మేక ఎరువును కలుపుతారు. లంబాడీల దేవతలు దండియాడి (తోళ్జా భవాని), సేవాభాయా, సీత్లాభవాని పేర్లతో 'దేసేరు తీగ' తో తయారు చేసిన బుట్టలో మొదటగా తండా నాయకుడి చేత ఎరువు కలిపిన మట్టిని పోయిస్తారు. ఆ తర్వాత నానబెట్టిన గోధుమలు చల్లిస్తారు. ఈ తీజ్ ఉత్సవంలో దేవుడి కోసం చేసే ప్రతికార్యం పాటతోనే సాగుతుంది.

తండాలోని ఒక్కొక్క ఆడపిల్ల నెత్తి మీద ఒక్కొక్క తీజ్ బుట్టను పెడతారు. ఆ బుట్టలన్నీ ఒకేచోట ఉండేందుకు పందిరి ఏర్పాటు చేస్తారు. ఆ పందిరిని వర్ణిస్తూ ఆడపిల్లలు పాటను అందుకుంటారు. ప్రతి ఆడపిల్ల తన బుట్టను గుర్తు పెట్టుకుని ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఆ బుట్టలపై నీళ్ల పోయాల్సి ఉంటుంది. రోజంతా ఏ పనుల్లో ఉన్నా ఆ సమయానికి కచ్చితంగా తీజ్ నీళ్ల పోయాల్సిందే.!

బోరడి ఝుష్కేరో.. కార్యక్రమం తీజ్ పండుగలో ప్రత్యేకమైన ఘట్టం. 'బోరడి' అంటే రేగుముళ్లనీ, 'ఝుష్కేరో' అంటే గుచ్చడమని అర్థం. నానబెట్టిన రేగుముళ్లను గుచ్చే ఈవిలక్షణమైన ఆచారాన్ని ఈ పేరుతో పిలుస్తారు. గోధుమలను బుట్టలో చల్లే రోజు సాయంత్రం బోరడి ఝుష్కేరోని నిర్వహిస్తారు. ఇది పూర్తిగా వినోదభరితం. పెళ్లికాని ఆడపిల్లలు రేగుముళ్లకు శనగలు గుచ్చేటప్పుడు తమకు బావ వరుసవారు ముళ్లను కదిలిస్తారు. అయినా సహనంతో ఆడపిల్లలు శనగల్ని ముళ్లకు గుచ్చాల్సిందే. చెల్లెల్ని ఏడిపించే అన్నల్ని కూడా ఈ కార్యక్రమంలో చూడవచ్చు.

తొమ్మిది రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ తీజ్ పట్ల తమ భక్తి, విశ్వాసాలను ప్రకటిస్తారు. పెళ్లి కాని యువతులు తీజ్ రోజులలో శుచి, శుభ్రతకు ప్రాధాన్యమిస్తారు. మితమైన శాఖాహారం తీసుకుంటూ ఉపవాసం పాటిస్తారు. సామూహికంగా భవాని మాతకు పూజలు చేస్తారు. తీజ్ బుట్టలను భవాని దేవతే పెట్టించిందని వారు విశ్వసిస్తారు. బంజార లంబాడీలు సేవాభాయాను తమ దైవంగా భావిస్తారు. తమ నీటి కష్టాలను తీర్చడానికి సేవాభా యా బావిని లోతుగా తవ్వించాడని బంజారాలుభావిస్తూ తీజ్ కోసం నీళ్లను తెచ్చే సందర్భంలో ఆడపిల్లలు సేవాభాయాను పాటలో స్మరించుకుంటారు. సేవాభాయా తవ్వించిన బావి నుంచి నీళ్లను తీజ్‌పై చల్లుతున్నట్లు భావిస్తారు.

'లాంబీ లాంబీయే లాంబడి ఎకేరియా లార లేరియే లాంబడి ఎకేరియా'

గోధుమలు, శనగలు మొలకెత్తి గునుగుపూలలా పొడుగ్గా పెరిగి వంగాలని ఆకాంక్షిస్తారు. ఇలా పెరిగితేనే నచ్చిన భాగస్వామి దొరుకుతాడని, తమ బతుకులు పచ్చగా ఉండి, తండా బాగుపడుతుందని వారి నమ్మకం. మంచిగా కాలమై పంటలు బాగ పండుతాయని తండా పెద్దలు భావిస్తారు. తీజ్ ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు రొట్టెలు, బెల్లం కలిపిన ముద్దను(చుర్మో) భవాని మాతకు సమర్పించు ఢమోళి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. తండా వాసులంతా తీజ్ దగ్గర చేరి ఢమోళిలో ఆటపాటలతో ఆనందంగా గడుపుతారు.



ఎనిమిదో రోజు యువతులు చెరువు నుంచి మట్టి తెస్తారు. ఆ మట్టితో ఆడ, మగ బొమ్మలను తయారు చేస్తారు. ఆ బొమ్మలకు సంబరంగా పెళ్లి జరిపించి ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేయడం జరుగుతుంది. దీనినే ఛ్వారీ ఛ్వారారో పండుగగా పిలుస్తారు.

తొమ్మిదో రోజు భోరడి ఝుష్కేరో వేడుక నిర్వహిస్తారు. చివరి ఘట్టంలో తీజ్ వేరాయెరో కరుణ రసపూరితంగా సాగుతుంది. మా అమ్మ మాకు దూరమైపోతుంది.. మళ్లీ ఎప్పుడొస్తావు అంటూ మహిళలు కన్నీటి పర్యంతమవుతారు. తండా పెద్ద వారిని ఓదారుస్తాడు. యువతులు భవాని మాతను కొలుస్తూ గోదుమనారు బుట్టలను కిందికి దింపి పూజలు చేస్తారు. కొంత నారును తెంపి సోదరులకు, బంధువులకు ఇస్తారు. పలువురు యువతులకు కానుకలు ఇవ్వడం జరుగుతుంది. అనంతరం పూజలు చేసి బుట్టలను ఎత్తుకొని సమీప చెరువుల్లో, వాగుల్లో నిమజ్జనం చేస్తారు. ఆ సమయంలో బంజారాలు తీజ్ పాటలతో చేసే నృత్యాలు ఎంతగానో అలరిస్తాయి. తీజ్ వేడుక ముగియగానే అందరూ సంతోషంతో ఇంటికి చేరతారు. ఇంతటితో తండాల్లో తీజ్ వ్రతం ముగిసినట్లుగా భావిస్తారు. బంజారాల బతుకమ్మగా పోరొందిన తీజ్ వేడుకను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించాలని గిరిజనులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.





రాష్ట్ర పండుగగా గుర్తించాలి..

తీజ్ గిరిజనుల సంప్రదాయ పండుగ. బంజారా యువతులు నియమనిష్ఠలతో జరుపుకునే వ్రతం. తండాల్లో బంజారాలు ఎంతో ఆనందంగా, సరదాగా జరుపుకునే తీజ్ పండుగను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించాలి. వివిధ పండుగలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం బంజారాలు ఆనందంగా ఏటేటా పంప్రదాయబద్ధంగా జరుపుకునే తీజ్ పండుగను కూడా ప్రోత్సహించాలి.

- ఆంగోతు సర్రిరాంనాయక్,
బంజారా సంఘం నాయకుడు, మేగ్యాతండా

మన దేవాలయం

అభయమిచ్చే ఆంజనేయస్వామి



నిడమనూరు: మండల కేంద్రంలోని శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయం భక్తులకు అభయమిచ్చే ఆలయంగా ప్రసిద్ధి చెందింది. సుమారు 50 ఏళ్ల క్రితమే ఆలయాన్ని నిర్మించారు. గ్రామానికి చెందిన మేరెడ్డి రాంరెడ్డి వంశీయులు ఆలయాన్ని అభివృద్ధి చేశారు. ఏటేటా హనుమాన్ జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఆంజనేయ స్వాములు మాలధారణ సమయంలో ఆలయంలో నిత్యం ప్రత్యేక పూజలు చేస్తారు.

ఎండోమెంట్ పరిధిలోకి తేవాలి...



మండల కేంద్రంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది. కోరిన కోర్కెలు నెరవేరుతుండటంతో భక్తులు స్వామి వారిని నిత్యం దర్శించుకుంటారు. ఆలయాన్ని ఎండోమెంట్ పరిధిలోకి తెచ్చి మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

- లక్ష్మణశర్మ, పూజారి

ఉద్యోగ భద్రత లేక ఇబ్బందులు



నిడమనూరు: సర్వశిక్షా అభియాన్‌లో ఏళ్ల తరబడిగా కాంట్రాక్టు ఉద్యోగులు పని చేస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి మండలంలోని ఎమ్మార్సీ భవనంలో మెసెంజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు చాలీచాలని వేతనాలతో 2006 నుంచి పని చేస్తున్నారు.

ఉపాధ్యాయుల వేతనాల బిల్లులు, మధ్యాహ్న భోజనం బిల్లులు, పాఠశాలల్లో విద్యార్థుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వీరి బాధ్యత. మెసెంజర్లు రూ.8 వేలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు రూ.12 వేల వేతనం మాత్రమే పొందుతున్నారు. వీరికి ప్రభుత్వం రెండేళ్లుగా వేతనాలు పెంచలేదు. సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఉద్యోగులు వాపోతున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



చాలా సంవత్సరాలుగా ఎస్ఎస్ఏలో ఉద్యోగులుగా పని చేస్తున్నాం. ఉద్యోగ భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. జూనియర్ అసిస్టెంట్ స్కేల్ ప్రకారం వేతనాలు చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలి.

- శంకర్, డేటా ఎంట్రీ ఆపరేటర్

చెరువు కుంటలో పడి యువతి మృతి

చండూరు: చెరువు కుంటలో పడి యువతి మృతి చెందింది. ఈ సంఘటన మండలం లోని ఛామలపల్లి గ్రామంలో జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. పెండోటి మమత(16) గొర్లను తోలుకుంటూ ఉదయం ఇంటి నుంచి వెళ్లింది. గొర్ల మాపొలంలో మేస్తున్నాయని పొలం వారు మమత అన్నకు చెప్పారు. గొర్ల వెంట ఎవ్వరూ లేరని తెలిపారు. దాంతో మమత సోదరుడు అక్కడికి వెళ్లాడు. చెరువు కట్ట వద్ద మమతకు సంబంధించిన చెప్పులు కనిపించడంతో అనుమానంతో కుంటలోకి దిగి వెతకడంతో మమత మృతదేహం లభ్యమయ్యింది. పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

మిర్యాలగూడ రూరల్: రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండల పరిధిలోని బాదలాపురం వద్ద సోమవారం జరిగింది. నేరెడుచర్ల వైపు నుంచి మిర్యాలగూడ వస్తున్న లారీని ఎదురుగా వెళ్తున్న కారు ఢీ కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న జగదీష్, అఖిత, సాయిలు స్వల్పంగా గాయపడ్డారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మతి స్థిమితం లేని మహిళపై అత్యాచారం

గుర్రంపోడ్ : మతి స్థిమితం లేని మహిళపై అత్యాచారం జరిగిన సంఘటన మండలంలోని కొప్పోలు గ్రామ పంచాయతీ పరిధిలో జరిగింది. మల్లేపల్లి సీఐ శివరాం రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మతి స్థిమితం లేని ఒంటరిగా ఇంట్లో ఉన్న సమీపంలోని ఇంటి నిర్మాణం చేస్తున్న చామలేడు గ్రామానికి చెందిన తాపీ మేస్త్రీ కోముల మల్లయ్య గమనించిన యువతి సోదరుడు మల్లయ్యను పట్టుకొని పోలీసులకు అప్పగించాడు. బాధితురాలు అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరిపి వైద్య పరీక్షల నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నిడమనూరు ఎంపీడీవో సస్పెన్షన్

నల్లగొండ : విధుల్లో నిర్లక్ష్యంతోపాటు అవినీతి, అక్రమాలకు పాల్పడినందుకు నిడమనూరు ఎంపీడీవో ఎం.ఇందిరను సస్పెండ్ చేసినట్లు జడ్పీ సీఈవో హనుమానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవోను సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

బహిరంగ సభకు వెళ్లకుండా చెక్ పోస్టు ఏర్పాటు

చిట్యాల: కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్లలో తలపెట్టిన బహిరంగ సభకు వెళ్లకుండా సోమవారం చిట్యాలలో పోలీసులు చెక్ పోస్టు ఏర్పాటు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే హైదరాబాద్‌కు వెళ్లడానికి అనుమతించారు. బహిరంగ సభకు వెళ్లకుండ అన్ని చర్యలు చేపట్టారు. చిట్యాలలో కూడ నలుగురు కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు.

మహిళ దారుణ హత్య

- హత్య చేసి మడుగులో వేసిన హంతకులు
- వేలిముద్రల నిపుణులు, డాగ్‌స్క్వాడ్‌తో పరిశీలన
- హంతకులను పట్టుకుంటామన్న ఎస్పీ


సంఘటనాస్థలం వద్ద డాగ్ స్క్వాడ్

చండూరు: మండలంలోని ఇడికూడ గ్రామంలో నల్ల వెంకటమ్మ(30) అనే మహిళ దారుణ హత్యకు గురయ్యింది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... ఇడికుడ గ్రామ పంచాయితీ పరిధిలోని తాస్కానిగూడెం గ్రామానికి చెందిన అబ్బనబోయిన అంజయ్య కూతురు వెంకటమ్మను ఇడికూడ గ్రామానికి చెందిన నల్ల నర్సింహకు ఇచ్చి పదేళ్ల క్రితం వివాహం చేశారు. భర్త వృత్తి రీత్యా బోరుబండి మీద డ్రిల్లర్‌గా కరీంనగర్‌లో పని చేస్తుంటాడు. అత్తా మామలు హైదరాబాద్‌లోని బంధువుల ఇంటికి బోనాల ఉత్సవాలకు వెళ్లారు. వెంకటమ్మ తనకున్న పొలంలో తమ్ముడు చేత గుంటుక కొట్టిస్తున్నది. ఆదివారం ఉదయం 8 గంటల ప్రాంతంలో తమ్ముని కోసం, తన కోసం రెండు టిఫిన్ బాక్సులు తీసుకొని పొలానికి బయలుదేరింది. మధ్యాహ్నం వరకు కూడా అక్క టిఫిన్ తీసుకురాక పోవడంతో తమ్ముడే ఇంటికి వచ్చి, పొలం పనులు అయిపోయాక తిరిగి తన సొంత ఇంటికి తాస్కానిగూడెం వెళ్లాడు.

రాత్రి కూడా అక్క ఇంటికి రాలేదని తెలుసుకున్న తమ్ముడు, బంధువులు సోమవారం ఉదయం పొలానికి వెళ్లే దారిలో వెతకగా వారికి ఓ చోట బుట్ట, టిఫిన్ బాక్సులు కనిపించాయి. బాక్సులు పడి ఉన్న ప్రదేశం నుంచి కొద్ది దూరంలో ఉన్న మడుగులో ఆమె నిర్జీవంగా పడి ఉంది. దీంతో బంధువులు మృతదేహాన్ని బయటకు తీసి చూడగా మెడపై మారుణాయుధాలతో దాడి చేసిన ఆనవాళ్లు కనిపించటంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి సీఐ రమేష్, ఎస్ఐ భాస్కర్ రెడ్డి చేరుకొని విచారణ చేపట్టారు. వీరితో పాటు సంఘటనా స్థలానికి ఎస్పీ ప్రకాశ్‌రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాంగోపాల్‌రావ్ కూడా చేరుకొని విచారణ చేపట్టారు. వీరితో పాటు వేలిముద్రల నిపుణులు, డాగ్ స్క్వాడ్‌ను కూడా రప్పించారు. డాగ్ స్క్వాడ్ టిఫిన్ బాక్స్ దగ్గరలో ఉన్న గుట్కా ప్యాకెట్ వాసనను చూసి గ్రామంలోని ఒక ఇంటిలోకి వెళ్లి అక్కడ బకెట్ వద్ద వాసన చూసి పడుకుంది. ఆ తరువాత వెంకటమ్మ పొలం వద్ద ఉన్న వంపు వద్దకు వెళ్లి పడుకుంది. వేలిముద్రల నిపుణులు సైతం అనుమానాస్పద వస్తువుల పైన ఉన్న వేలిముద్రలను సైతం సేకరించారు. మృతురాలి దేహం పైన మెడ వెనుక భాగంలో మారణాయుధాలతో దాడి చేసిన గాయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. విచారణ జరిపిన పోలీసులు ఈ మేరకు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతురాలికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. వేరే చోట హత్య చేసి ఇక్కడికి తీసుకువచ్చి వేసి ఉంటారని, హత్యా ఘటనలో కూడా ముగ్గురు వరకు ఉండవచ్చనే అనుమానాలను వ్యక్త పరుస్తున్నారు. హత్యా సంఘటనను పరిశీలించిన అనంతరం ఎస్పీ ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ నల్లవెంకటమ్మ హత్యకు గల కారణాలను సేకరించి, హంతకులను పట్టుకుంటామని వెల్లడించారు.



నీటి మడుగులో మృతదేహం (ఇన్‌సెట్లో) వెంకటమ్మ

పిచ్చికుక్క స్వైరవిహారం

- 23మందికి గాయాలు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని సాగర్‌రోడ్డుపై సోమవారం పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. గాంధీనగర్ నుంచి రాజీవ్‌చౌక్ వరకు పరుగులుతీస్తూ అక్కడున్న వారిపై విచ్చలవిడిగా దాడికి పాల్పడింది. పట్టణానికి అవసరాల నిమిత్తం వచ్చిన సుమారు 23 మందిని గాయపరిచింది. ప్రజలు భయాందోళనకు గురై పరుగులుతీశారు. పిచ్చికుక్కదాడిలో బొడ్డు లింగస్వామి, వెంకటేష్, శెట్టి శివకుమార్, షరీఫ్‌తోపాటు ఐదేళ్ల చిన్నారి నవ్య తదితరులు గాయపడ్డారు. కుక్క కాటుకు గురైన వారిలో తొమ్మిదిమందికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం నల్లగొండ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మరో ఐదుగురు బాధితులకు స్థానిక ఏరియా ఆస్పత్రిలో చికిత్స చేయగా, మిగతా 14 మంది బాధితులు స్వల్పంగా గాయపడ్డారు. వీరంతా పట్టణంలోని పలు ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స తీసుకొని తమ స్వస్థలాలకు వెళ్లినట్లు వైద్యులు తెలిపారు. కాగా పట్టణంలో కొద్ది నెలలుగా కుక్కల బెడద పెరిగిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ వీధుల్లో కుక్కల సంచారాన్ని తగ్గించేదుకు మునిసిపల్ అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరముందని పలువురు కోరుతున్నారు.


కుక్కదాడిలో గాయపడ్డ మహిళ

చెక్ బౌన్స్ కేసులో 4 నెలల జైలు

నల్లగొండ లీగల్: చెల్లని చెక్ ఇచ్చి మోసం చేసిన వ్యక్తికి 4 నెలల జైలు అనుభవించడంతో పాటు రూ.4 లక్షల 20 వేలు నష్టపరిహారం బాధితుడికి చెల్లించాలని నల్లగొండ ప్రత్యేక మద్యపాన నిషేధిత న్యాయమూర్తి రాణి తీర్పు చెప్పారు. వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి. నల్లగొండ మండలం నర్సింగ్‌భట్ల గ్రామానికి చెందిన దోమలపల్లి రవికుమార్ వద్ద నల్లగొండ వీటీ కాలనీకి చెందిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు సోమయాజుల రఘుప్రసాద్ రూ. 250 లక్షలను 2011 అక్టోబర్ 3న అప్పుగా తీసుకుని ప్రామిసరీ నోటు రాసిచ్చాడు. ఆ తర్వాత డబ్బును తిరిగి ఇవ్వమని రవికుమార్ అడగ్గా 2014 మే 8న ఎస్బీహెచ్ నల్లగొండ బ్రాంచ్‌కు చెందిన చెక్‌పై రూ.4.20 లక్షలకు రాసిచ్చాడు. సదరు చెక్ ఖాతాలో డబ్బులు లేవని బ్యాంక్ వారు తిరిగి ఇవ్వటంతో సదరు బాధితుడు న్యాయ స్థానాన్ని ఆశ్రయించాడు. కేసుకు సంబంధించిన సాక్ష్యాధారాలను పరిశీలించి న్యాయమూర్తి తీర్పును వెలువరించారు.

గంజాయి కేసులో ఇద్దరు వ్యక్తుల రిమాండ్

మిర్యాలగూడ అర్బన్ : గంజాయి కేసులో పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులపై ఎన్‌డీపీఎస్ యాక్టుకింద కేసు నమోదుచేసి సోమవారం రిమాండ్‌కు పంపినట్లు టూటౌన్ ఎస్ఐ సాయిఈశ్వర్‌గౌడ్ తెలిపారు. ఈ నెల 30న మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఎస్ఐ శేఖర్, సిబ్బంది రబ్బానీ, నరహరిలు గస్తీ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన హైదరాబాద్‌లోని గోల్కొండ ప్రాంతంలోని సాలార్జంగ్‌కాలనీకి చెందిన మహ్మద్ అబ్దుల్ ఖనీ అలియాస్ సల్మాన్, బోలిచౌక్‌కు చెందిన నూర్ అహ్మద్ విచారించారు. ఖనీ వద్ద 8గ్రాముల గంజాయి, నూర్ అహ్మద్ వద్ద 7గ్రాముల గంజాయి లభ్యమైనట్లు తెలిపారు. వీరిద్దవురూ దూల్‌పేటలో గుర్తుతెలియని వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసినట్లు చెప్పారు. కాగా పట్టణంలో గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తుల వివరాలను పోలీసులకు అందించాలని సీఐ ప్రజలను కోరారు.

రహస్య ప్రదేశంలో మంతనాలు...

మునుగోడు: జిల్లాలోని పలు ప్రాంతాల్లో రైస్ పుల్లింగ్, రేడియేషన్ పవర్‌ల పేరుతో ప్రజలను నమ్మించి కోట్లాది రూపాయలు గుట్టుగా అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని తెలుస్తోంది. ఈ అక్రమ వ్యవహారంపై ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రత్యేక కథనం రావడంతో సదరు మాయగాళ్ల అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. దీనిపై పత్రికల్లో వరుస కథనాలు వస్తున్న నేపథ్యంలో వసూళ్ల మాయగాళ్లు అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. పక్కా ప్రణాళిక ప్రకారం నమ్మించి ప్రజల నుంచి రూ.లక్షలు వసూళ్లు చేసినట్లుగానే, తమది అక్రమ దందా అనే విషయం బయటకు చెప్పనీయకుండ బాధితులను చైతన్యం చేస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలోని ప్రధాన పట్టణ ప్రాంత శివారులోని రహస్య ప్రదేశంలో సోమవారం మాయగాళ్ల సమావేశం అయినట్లు సమాచారం. ఈ రహస్య సమావేశానికి కొందరు బాధితులను పిలిపించుకున్నట్లు తెలుస్తోంది. వారిని మాయ మాటలతో మళ్లీ మభ్య పెట్టినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై బయటకు చెబితే డబ్బులు ఎవరికీ రావని, కొద్ది రోజుల తర్వాత మీకు చెప్పినట్లుగానే అదనంగా డబ్బులు వస్తాయని నమ్మబలుకుతున్నట్లు సమాచారం. దీంతో బాధితులు బయటకు చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నట్లు సమాచారం. డబ్బులు వస్తాయని ఇంకా ఆశతోనే ఉన్నట్లు సమాచారం. అయినా కొందరు బాధితులు పోలీసులకు చెప్పేందుకు సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. బాధితులు ఫిర్యాదు చేస్తే వసూళ్ల గుట్టును నిగ్గ తేలుస్తామని పోలీసులు పేర్కొంటున్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల వెల్లువ

మర్రిగూడ: మండలంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకోసం 215 మంది దరఖాస్తు చేసుకున్నట్లు సోమవారం ఇంచార్జి ఎంపీడీవో రామకృష్ణ శర్మ తెలిపారు. మర్రిగూడ మండలానికి 35 యూనిట్లు మంజూరు చేసిందని, ఒక లక్షకు 25 మంది, రెండు లక్షలకు 10 మంది, 5 లక్షలకు ఇద్దరు చొప్పున ఎంపిక చేయాల్సి ఉందని ఆయన తెలిపారు. ఈనెల 22 నుంచి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు.

‘ఓటు విలువ గొప్పది’



విద్యార్థులకు ప్రశంస పత్రాన్ని అందజేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

మునుగోడు: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు విలువ ఎంతో గొప్పదని మునుగోడు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మునుగోడులోని శ్రీ సిద్ధార్థ డిగ్రీ కళాశాల ఆవరణలో సోమవారం ‘ఓటు హక్కు ప్రాముఖ్యత’పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును పొందాలన్నారు. ఓటు హక్కు పొందేందుకు విద్యార్హతలు ఏమీ అవసరం లేదన్నారు. నిర్ణీత వయస్సు కలిగి ఉంటే చాలన్నారు. అనంతరం గత విద్యాసంవత్సరం కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయసేవా పథకంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంస పత్రంతో పాటు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కడారి కిరణ్‌కుమార్, లింగస్వామి, కొండే శ్రీశైలం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

మునుగోడు: అనారోగ్యంతో మృతి చెందిన చేనేత కార్మికుల బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసినట్లు మునుగోడు చేనేత సహకార సంఘం మేనేజర్ కందగట్ల గణేష్, సంఘం కార్యదర్శి మిర్యాల వెంకన్నలు తెలిపారు. సోమవారం స్థానిక సహకార సంఘం కార్యాలయంలో ముగ్గురు బాధిత కుటుంబ సభ్యులకు ఒకొక్కరికి రూ. 12500ల చొప్పున మొత్తం రూ. 37,500ల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ ఏడాది మృతి చెందిన బాధిత కుటుంబాల్లో 12 మందికి చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో సహకార సంఘ సభ్యుడు, కార్మిక సంఘం సీనియర్ నాయకుడు మారెం భిక్షం, బి.రాములు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని ఎరువులు విక్రయిస్తే

చర్యలు తప్పవు: ఏవో

నాంపల్లి: మండలంలో అనుమతులు లేని ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి డి.మల్లేష్ హెచ్చరించారు. సోమవారం మండలకేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండలకేంద్రంలోని విజయలక్ష్మి ఫెర్టిలైజర్స్ దుకాణంలో ఇటీవల సీజ్ చేసిన ఎన్‌జీ ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ కంపెనీకి చెందిన 452 బస్తాల మిశ్రమ ఎరువులను పరిశీలించారు. స్వాధీనం చేసుకున్న ఎరువులను దుకాణ యజమాని విక్రయించడం లేదని తెలిపారు. మండలంలో లైసెన్సులు లేకుండా ఇళ్ల వద్ద అక్రమంగా ఎరువులు విక్రయిస్తున్న వ్యాపారుల వివరాలు సేకరించి త్వరలో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రామాల్లో విత్తనాలు, ఎరువులు విక్రయిస్తున్న వారిపై తమకు సమాచారం అందించాలని కోరారు.

నీరుగారుతున్న హరితహారం...

- అధికారుల నిర్లక్ష్యంతో...
- రూ. లక్షల నిధులు నేలపాలు
- సక్రమంగా అమలుకు నోచుకోని హరితహారం పథకం



నిర్లక్ష్యంగా వదిలేసిన హరితహారం మొక్కలు

మర్రిగూడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న హరితహారం పథకంపై సంబంధిత అధికారులు పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. నిర్దేశించిన మొక్కలను నాటాల్సిన కనీస బాధ్యతలను అధికారులు విస్మరించడంతో లక్ష్యం నీరుగారిపోతుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి నిదర్శనం మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో బట్లపల్లి నుంచి లక్ష్మణాపురం వెళ్లే రోడ్డు వెంట మొక్కలు వదిలివేసిన సంఘటన ఇందుకు నిదర్శనం. మండలంలో మూడు లక్షల మొక్కలను నాటాల్సిన లక్ష్యం ఉంది. ఆయా గ్రామాల్లో మొక్కలు నాటేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. కాని క్షేత్రస్థాయిలో ఆదిశగా అమలు కావడంలేదని పలువురు పేర్కొంటున్నారు. అధికారులు మెప్పు కోసం మొక్కుబడిగా కార్యక్రమాన్ని చేస్తున్నారే తప్పా... లక్ష్యం దిశగా పయనించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. నాటాల్సిన మొక్కలు బట్లపల్లి -లక్ష్మణాపురం రోడ్డు వెంబడి నిల్వ ఉంచారు, వాటికి నీరులేకపోవడంతో ఆ మొక్కలు ఎండిపోతున్నాయి. భవిష్యత్‌లో వృక్షాలుగా మారి ప్రయోజనం అందించాల్సిన మొక్కలు తొలి దశలలోనే ఎండిపోవడం పట్ల పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రూ. లక్షల వ్యయంతో చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని చెబుతున్నప్పటికి అధికారుల నిర్లక్ష్యంతో పథకాన్ని నీరుగారుస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్లక్ష్య ధోరణి అలంభించకుండా హరితహారం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలయ్యేలా చూడాలని, నిర్ధేశించిన లక్ష్యాన్ని సాధించే విధంగా కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

‘యువత మత్తుకు దూరంగా ఉండాలి’



ర్యాలీలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

నాంపల్లి: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఎక్సైజ్, సివిల్ సీఐలు కె.మాధవయ్య, బాల గంగిరెడ్డి అన్నారు. సోమవారం ఎక్సైజ్, పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో మండలకేంద్రంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్లో మానవహారంగా ఏర్పడి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో కళాశాల స్థాయిలోనే విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటుపడి అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. యువత మత్తుకు బానిసలు కాకుండా, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై గ్రామీణ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బోయపల్లి రాంశెట్టి, ఆధ్యాపకులు బి.సైదులు, కె.వెంకన్న, ఏఎల్.నర్సింహ్మారావు, ఎం.వెంకన్న, ఈ.రజినీకాంత్, ఎస్. శ్రీనివాస్, ఇ.సంపత్‌రావు, ఎ.శిరీష, పి.ప్రసన్నల ఎక్సైజ్, పోలీసు సిబ్బంది తదిదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్షలు

చండూరు: గట్టుప్పల మండలం కోసం గ్రామస్థులు చేపడుతున్న దీక్షలు సోమవారం నాటికి 294వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 294 రోజులుగా వివిధ పద్ధతుల్లో నిరసనలు తెలిపినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గట్టుప్పలను మండలంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సాధన కమిటీ కోకన్వీనర్ భీమగాని మల్లేశం, మోదుగు బాల్‌రెడ్డి, రాపోలు సత్తయ్య, చెరుపల్లి కృష్ణ, మాజీ సర్పంచ్ ముత్తారెడ్డి పాల్గొన్నారు.



294వ రోజు చేపడుతున్న నిరసన దీక్ష

టీఎన్‌ఎస్‌ఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక



నియామక పత్రాలను అందజేస్తున్న రఘుమారెడ్డి

మునుగోడు: మండల కేంద్రంలోని రామకృష్ణ జూనియర్ కళాశాలలో సోమవారం టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఈ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఏనుగు రఘామరెడ్డి తెలిపారు. నూతన అధ్యక్షుడిగా చెన్నగోని శివ, ఉపాధ్యక్షులు రేవెల్లి శివశంకర్, చెన్నగోని శంకర్, ప్రధాన కార్యదర్శి పందుల రవితేజ, అధికార ప్రతినిధులు వంగూరి స్వామి, బొడ్డు స్వామి, గొడిగెపాక బాలకృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శులు రేవెళ్లి శ్రీకాంత్, వంగూరి స్వామి, జీడిమెట్ల హరికృష్ణ, కోశాధికారి ఏరుకొండ కుమార్, ప్రచార కార్యదర్శులు సింగపంగ శ్రావణ్, దినేష్, కార్యదర్శులు ఏర్పుల వేణు, మారేపల్లి రాకేష్, పరుషురాం, వంశీ, సహాయ కార్యదర్శులుగా రేవెల్లి అనిల్, గుర్రం రాకేష్, వనం సైదులతో పాటు మరికొంత మందిని కమిటీ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు రఘుమారెడ్డి తెలిపారు. అనంతరం ఎన్నికైన నాయకులకు నియామకపత్రాన్ని అందజేశారు.

కూరగాయలు

కిలోకు

మునుగోడు : దోస రూ.20, బెండ 45, కాకర 25, బీర 36, ఆలుగడ్డ 20, దొండ 20, వంకాయ 15, గోకరకాయ 35, చిక్కుడు 30, టమాట 50, పచ్చిమిర్చి 40, క్యాబేజీ 10, క్యారెట్ 20, బీట్‌రూట్ 30, బీన్స్ 40, కీరా 30, మునగ 35

గ్యాస్ సమాచారం

(మునుగోడు)

విజయలక్ష్మి భారత్ గ్యాస్ ఏజెన్సీలో బుక్ చేసుకున్న మూడు రోజుల్లో గ్యాస్ వస్తుంది. ఆన్‌లైన్ ఫోన్ నెంబర్. 08681 237858, 94401 56789

లక్ష్యసాధనలో సమయపాలన ముఖ్యం

● ఆర్థిక విశ్లేషకుడు డాక్టర్ సత్యం



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ అందె సత్యం

నల్లగొండ కల్చరల్: లక్ష్యాన్ని సాధించడంలో సమయ పాలన ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఆర్థిక విశ్లేషకుడు డాక్టర్ అందె సత్యం అన్నారు. సోమవారం ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణ పొంది పీజీ, ఎకనామిక్స్‌లో అడ్మిషన్లు పొందిన విద్యార్థుల అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిర్దిష్టమైన లక్ష్యాలను ఎంచుకుని కష్టపడి పనిచేయటంతో పాటు సమయానికి అనుకూలంగా సాధన చేస్తే లక్ష్యాన్ని చేరుకోవటం సులువవుతుందని అన్నారు. సమాజాన్ని ప్రభావితం చేసే విధంగా జీవన శైలిని రూపొందించుకోవాలని, నేటి పోటీ ప్రపంచంలో క్రమశిక్షణ, కార్యాచరణలను అలవర్చుకోవాలని అన్నారు. ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలను కొనియాడారు. ట్రస్ట్ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, అక్కెనపల్లి మీనయ్య మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరేళ్ల నుంచి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణ పొందిన వారిలో 13 మంది గ్రూప్-2 ఇంటర్వ్యూకు ఎంపికయ్యారని, ఎకనామిక్స్ ఎంట్రన్స్‌లో ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల్లో మొదటి ర్యాంక్‌తో పాటు 40మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారని గుర్తుచేశారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థి కృష్ణకు లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ స్నేహ అధ్యక్షురాలు సుధారాణి రూ.2 వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో యోగా మాస్టర్ ఎం.శంకరయ్య, ట్రస్ట్ కార్యదర్శి పి.నర్సిరెడ్డి, ఫ్యాకల్టీలు వి.కొండల్, పి.నరేష్, సుల్తానా, శోభ, యాదగిరి పాల్గొన్నారు.

ఇంటింటి ఓటరు
నమోదు ప్రారంభం

నల్లగొండ: అర్హులైన 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు కల్పించడం కోసం అధికారులు సోమవారం ఇంటింటికి ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని 39వ వార్డులో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కొత్తగా ఓటరు నమోదుతో పాటు సవరణలు కూడా చేయనున్నారు. ఎవరైనా ఇల్లు మారినా, ఆయా ప్రాంతంలో ఓటరు నమోదులో ఉన్న పొరపాట్లను సవరణ చేయనున్నారు. ఈ సందర్భంగా ఆ వార్డు కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధలాంటిదని, ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలని అన్నారు. ఓటు హక్కును ప్రతి ఎన్నికల్లో ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఎంజీయూలో టాపర్‌గా
రామలింగేశ్వర డిగ్రీకాలేజీ విద్యార్థినులు

నార్కట్‌పల్లి: ఎంజీయూ పరిధిలో వెల్లడైన డిగ్రీ రెండో సంవత్సరం సెమిస్టర్ ఫలితాల్లో నార్కట్‌పల్లిలోని శ్రీ రామలింగేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థినులు దుర్గపతి భవాణి బీఎస్సీ (ఎంపీసీ) విభాగంలో 9.56 పాయింట్స్, బీఎస్సీ (బీజడ్సీ) విభాగంలో తోటకూరి శిరీష 9.4 పాయింట్స్‌తో యూనివర్సిటీ పరిధిలో టాపర్‌లుగా నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి సోమవారం అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ పుల్లెంల అచ్చాలుగౌడ్, శంకర్‌కుమార్, వెంకటేశం పాల్గొన్నారు.

'సర్వాయి పాపన్న
చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి'

నార్కట్‌పల్లి: సర్వాయి పాపన్న చరిత్ర ను పాఠ్యాంశంగా చేర్చాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు భీమగాని శ్రీనివాసులు, పామనుగుండ్ల అచ్చాలు డిమాండ్ చేశారు. సర్ధార్ పాపన్న జయంతిని పురస్కరించుకుని ఈనెల 1 నుంచి 10 వరకు జిల్లాలో నిర్వహించే ప్రచారజాతా కరపత్రాన్ని సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ వద్ద విడుదల చేసి మాట్లాడారు. ప్రధాన కూడళ్లలో సర్వాయి పాపన్న విగ్రహాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ అచ్చాలు, కొప్పు శ్రవణ్, పుల్లెంల ముత్తయ్య, వేముల నర్సింహ పాల్గొన్నారు.

టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు

నార్కట్‌పల్లి: బంగారు తెలంగాణలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక శ్రీ రామలింగేశ్వర డిగ్రీ కాలేజీలో టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదును ప్రారంభించి మాట్లాడారు. టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు కన్నెబోయిన మహేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పుల్లెంల అచ్చాలుగౌడ్, ఎన్‌కే.షరీఫ్, కల్యాణ్, లింగస్వామి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమల్లో మండలం జిల్లాలోనే ముందువరుసలో ఉండాలని ఎంపీపీ మల్లికార్జున్‌రెడ్డి కోరారు. హరితహారం, ఓడీఎఫ్‌లపై సోమవారం ఎంపీడీవో సమావేశ మందిరంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు.

విద్యార్థినులకు రక్షణ కల్పించాలని ఏబీవీపీ ధర్నా

నల్లగొండ కల్చరల్: సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు రక్షణ కల్పించాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విభాగ్ సంఘటనా కార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని రెండు రోజుల క్రితం వసతిగృహం నుంచి అదృశ్యమై ఆచూకీ తెలియకపోవటంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారని అన్నారు. ఈ ఘటనలో కళాశాల ప్రిన్సిపాల్, హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ఈ విషయాన్ని రాష్ట్ర గురుకుల ప్రిన్సిపాల్ సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని ఆరోపించారు. దీనిపై ప్రిన్సిపాల్ సెక్రటరీ వెంటనే స్పందించాలని, లేనిచో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ధర్నా చేస్తున్న సమయంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ జోనల్ ఇన్‌చార్జి ఏపూరి దయాకర్, నాయకులు సిలివేరు అశోక్, ముంత లింగస్వామి, కిరణ్, సంపత్, మణి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ మైదానాన్ని పునరుద్ధరించాలి



కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు

నల్లగొండ టౌన్: మేకల అభినవ్ అవుట్‌డోర్ స్టేడియంలో వాలీబాల్ కోర్టును తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్‌కు సమర్పించారు. ఔట్‌డోర్ స్టేడియంలో ప్రతి నిత్యం సుమారు 30 మందికి పైగా క్రీడాకారులు వాలీబాల్ ఆడుతారని అన్నారు. మైదానంలో వాలీబాల్ కోర్టు పూర్తిగా ధ్వంసం కావటంతో ఏ చిన్నపాటి వర్షం వచ్చినా ఆటకు అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. ఎన్నోసార్లు అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఇప్పటికీ మైదానం చిత్తడిగానే మారింది. దీంతో ఏ మాత్రం ఆటలు ఆడుకునేందుకు వీలుగా లేకుండాపోయింది. అదే విధంగా స్టేడియంలో క్రీడాకారులకు సరైన సౌకర్యాలు లేక స్టేడియానికి వచ్చే వాకర్స్ సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ నాగుల్ షరీఫ్, ఎం.చంద్రశేఖరాచారి, ఎల్.భగత్, ఎస్‌కె. అశ్రఫ్, కె.శివకుమార్, వి.మనోజ్, పురుషోత్తం, శంకర్, హరి, నగేష్, ప్రవీణ్, సాయి, కత్తుల శివరాజ్, బాచి, వినయ్‌కుమార్, చెన్నయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల కోసం మరో ఉద్యమం

నల్లగొండ అర్బన్: ఉద్యోగాల కోసం మరో ఉద్యమానికి సిద్ధం కావాలని నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పాల్వాయి రవి, టీవీయూవీ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.సైదులు నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరుద్యోగ జేఏసీ, టీవీయూవీ ఆధ్వర్యంలో సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వివాదాస్పదమైన జీవోలు తీసి ఉద్యోగ ప్రకటనల్లో అర్థంపర్థం లేని నిబంధనలు పెట్టి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. టీఎస్‌పీఎస్‌సీ ద్వారా పరీక్ష నిర్వహించడం చేతకాని టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ ఘంటా చక్రపాణి, ఇతర సభ్యులను పదవుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్‌సీ ఏర్పడ్డ తర్వాత ఏ ఒక్క నోటిఫికేషన్‌ను కూడా విడుదల చేయకపోగా ఉద్యోగ నియామకాలు కూడా చేపట్టలేదని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్ ఖరారు చేసి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ పాత పద్ధతి మాదిరిగానే టీచర్ల ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. సమావేశంలో విజయ్‌కుమార్, కె.మల్లేష్, నరేందర్, ప్రసాద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవనప్రమాణాలు
మెరుగుపరచాలి

నకిరేకల్: తెలంగాణ రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచకపోవడమే కాకుండా వాటిని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని టీమాస్ ఫోరం స్టీరింగ్ కమిటీ సభ్యుడు కోల జనార్దన్ అన్నారు. సోమవారం పట్టణంలో జరిగిన ఫోరం సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల హక్కులు కాపాడేందుకు విడివిడిగా పోరాడడం కంటే ఒకే ఐక్యవేదిక ద్వారా ఉద్యమించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం హామీలు అమలు చేయకపోగా ప్రశ్నించే ప్రజలను అణగదొక్కుతుందన్నారు.

స్టూడెంట్ వాయిస్...



ప్రైవేట్ ఫీజులు తగ్గించాలి

● కె.మౌనిక, విద్యార్థిని

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల మోత మోగుతోంది. మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లలు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకునే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో పాటు పాఠ్య పుస్తకాల బరువులు కూడా మోయలేనంతగా ఉంటున్నాయి. సుమారు 10 నుంచి 20 కిలోల బరువు ఉండటంతో విద్యార్థులకు వెన్నునొప్పి వచ్చే ప్రమాదం ఉంది. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు సామాన్యులకు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. దీనిపై ప్రభుత్వం, విద్యాశాఖాధికారులు స్పందించాలి. ● రామగిరి

నీటి సమాచారం

ఉదయం: ఆర్పీ రోడ్, పెద్దబండ, దారుషఫా కాలనీ, మిర్యాలగూడ రోడ్, బొట్టుగూడ, గొల్లగూడ, అలకాపురి కాలనీ, గరుడాద్రి కాలనీ, జామ మసీదు, మునుగోడు రోడ్ హౌజింగ్ బోర్డ్ కాలనీ, అక్కచల్మ, ఏసురత్నం ఏరియా, శ్రీనివాస కాలనీ, సంజయ్ గాంధీ కాలనీ.

సాయంత్రం: పద్మావతి కాలనీ, ఆర్జీసీ కాలనీ, శివరాం నగర్, వెంకటసాయి గార్డెన్, దారుషఫా కాలనీ, అన్సారి కాలనీ, బషీర్‌బాగ్ చౌరస్తా.

కూరగాయల ధరలు

ఆలుగడ్డ 30, దోసకాయ 20, సొరకాయ 20, బెండకాయ 60, దొండకాయ 40, వంకాయ 40, కాకరకాయ 60, బీరకాయ 60, టమాటా 100, క్యాప్సికం 60, గోకరకాయ 60, మిర్చి 120, క్యారెట్ 100, క్యాబేజీ 50, బీట్‌రూట్ 60, బీన్స్ 100, ఉల్లిగడ్డ 12, చిక్కుడు 60, పొట్లకాయ 30.

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: ఒక రోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. (08682-244684), ఆన్‌లైన్ బుకింగ్ నెం: 9848824365

హైదరాబాద్ రోడ్డు: ఒక రోజు ముందు బుక్ చేసిన వారికి, ఫోన్- 08682-247001/ ఆన్‌లైన్ బుకింగ్- 9440156789

హెచ్‌పీ: ఒకరోజు ముందు బుక్ చేసుకున్న వారికి సిలిండర్ సరఫరా చేస్తారు. 08682-248587 ఆన్‌లైన్ 9666023456

ఇండేన్: ఒకరోజు ముందు బుక్‌చేసుకున్న వారికి (08682-229944), ఆన్‌లైన్ బుకింగ్- 9848824365

సినిమాలు

తిరుమల - ఫిదా
వెంకటేశ్వర - గౌతమ్‌నంద
వీవీఎన్ - పటేల్

ఎనిమిదో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

త్రిపురారం: పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారం ఎనిమిదవ రోజుకు చేరింది. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మడప శ్రీనివాస్, అధికార ప్రతినిధి మంద శ్రీనివాస్, యువసేన కన్వీనర్ చిలుముల శ్రీను, రాములు, చిన సైదులు, సత్యం, వీరయ్య, శ్రీకాంత్, సతీష్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలుగా తండాలు

● పాత అనుముల మండలంలో 7 తండాలు పంచాయతీలు ● 2014 ప్రతిపాదనలే ఫైనల్ ● కొత్త జీపీలోనే వచ్చే స్థానిక ఎన్నికలు

హాలియా: తండాలను గ్రామ పంచాయతీలుగా చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేసే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. ఇటీవలే ప్రభుత్వం చేసిన ప్రకటనతో పాత అనుముల మండలంలో 7 తండాలు పొరుగున ఉన్న ఆవాస ప్రాంతాలను జత చేసుకొని గ్రామ పంచాయతీలు గా ఆవిర్భవించబోతున్నాయి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి కొత్త గ్రామ పంచాయతీలకు సైతం ఎన్నికలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో ఈజీపీల ఏర్పాటుపై సర్వత్రా ఆసక్తితో పాటు హర్షం వ్యక్తం అవుతోంది. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2014లో గ్రామ పంచాయతీల పరిధిలోని తండాలు ఆవాసా ప్రాంతాల జనాభాపై సర్వే నిర్వహించారు. ఇందులో 500 జనాభా ఉన్న తండాలను జీపీలుగా చేయనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. 500 కంటే తక్కువ జనాభా ఉంటే ఇరుగు పొరుగున ఉండే మరో తండా ప్రాంత జనాభాను కలుపుకొని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో 7 నూతన గ్రామ పంచాయతీల కోసం మండల అధికారులు 2014లో ప్రతిపాదనలు పంపించారు. కొద్ది నెలల క్రితం ప్రభుత్వం మళ్లీ ప్రతిపాదనలు కోరగా జనాభాలో పెద్దగా ఎలాంటి మార్పులు లేవుగనుక అవే ప్రతిపాదనలు తిరిగి పంపినట్లు తెలుస్తుంది. దీంతో రాబోయో స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రతిపాదిత నూతన జీపీల పరిధిలోని ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ఔత్సాహికులు కొత్త అవకాశాలను ఆశిస్తూ సమీకరణాలను సిద్ధం చేసుకుంటున్నారు.

ప్రతిపాదిత 7 జీపీలు ఇవే

పాత అనుముల మండలంలో అధికారులు పంపించిన నూతన గ్రామ పంచాయతీ ప్రతిపాదనలో వీర్లగడ్డతండా, అంజనేయతండా జనాభా కలిపి వీర్లగడ్డతండా జీపీగా, పంగవానికుంటతండా, అల్వాల అడ్డరోడ్డు కలిపి పంగవానికుంటతండా జీపీగా, జువ్విచెట్టుతండా, డొక్కులబావితండా జనాభా కలిపి జువ్విచెట్టుతండా జీపీగా, కిచ్యాతండా, ఎర్రగట్టుతండా జనాభా కలిపి కిచ్యాతండా జీపీగా, చినబావితండా, పెద్దబావితండా, సింహపురి కాలనీ జనాభా కలిపి పెద్దబావితండా(జానారెడ్డి కాలనీ) జీపీగా, తూటిపేట్‌తండా, గాత్‌తండా జనాభా కలిపి తూటిపేట్ తండా జీపీగా, సుంకిశాలతండాను ప్రత్యేక జీపీలుగా ఏర్పాటు చేసేందుకు ప్రతి పాదనలు సిద్ధం చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శుల కొరత, భవనాలు, వనరుల కొరతతో కొత్త జీపీలకు ఆరంభంలో కొన్ని నెలల పాటు బాలారిష్టాలు తప్పవని ప్రస్తుత పరిస్థితులు సూచిస్తున్నాయి. తండాలు గ్రామ పంచాయతీలుగా రూపొందడంతో వచ్చిన నిధులను తండాకే వినియోగించడంతో అభివృద్ధి జరిగే అవకాశం ఉందని పలువురు ఆశాభావం వ్యక్త పరుస్తున్నారు.



నూతన జీపీగా ఆవిర్భవించనున్న గాత్‌తండా

ప్రతిపాదనలు పంపాం



ప్రభుత్వ ఆదేశానుసారం 2014లో 500 జనాభా కలిగిన తండాలను గుర్తించి తక్కువ జనాభా ఉన్నట్టైతే పక్కన ఉన్న మరో తండాను కలిపి పాత అనుముల మండలంలో 7 నూతన జీపీలకు ప్రతి పాదనలు పంపాం.
- జానయ్య, ఎంపీడీవో అనుముల

ఇంటర్వ్యూ



రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన

- హరికృష్ణ, తహసీల్దార్

ఆంధ్రజ్యోతి: రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం నిర్వహిస్తున్నారా?

తహసీల్దార్: నేటి నుంచి రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఇందులో భాగంగా అన్ని గ్రామాల్లో పాస్‌పుస్తకం, 1బీ, పహానీ, వాస్తవంగా కబ్జాలో ఉన్న రైతు పేర్లను నిశితంగా పరిశీలిస్తాం. రైతులు గ్రామంలోకి వచ్చినప్పుడు తమ పాస్ పుస్తకాన్ని సమర్పించి సహకరించాలి.

ఆంధ్రజ్యోతి: సాదా బైనామాల పరిస్థితి ఏమిటి?

తహసీల్దార్: సాదా బైనామాల కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారిని గుర్తించి పట్టాలు తయారు చేశాం. త్వరలో ఉన్నతాధికారుల ఆదేశానుసారం వాటిని పంపిణీ చేస్తాం.

ఆంధ్రజ్యోతి: డబుల్ బెడ్ రూం ఇళ్ల దరఖాస్తుదారుల పరిస్థితి ఏమిటి?

తహసీల్దార్: డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి గురించి విచారణ పూర్తి చేశాం. ఇంకా ఇళ్ల నిర్మాణం చేపట్టి పట్టాలు ఇవ్వాల్సి ఉంది.

ఆంధ్రజ్యోతి: ఇసుకకు అనుమతులు ఇస్తున్నారా?

తహసీల్దార్: ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తులకు ఇసుక కోసం అనుమతులు ఇస్తున్నాం. తగిన ఆధారాలు జత పరిస్తే వ్యక్తికి గాని సంస్థకు గాని 33 ట్రాక్టర్ల వరకు పనిని బట్టి అనుమతులు ఇస్తున్నాం. అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి: హరితహారంలో కింద మొక్కలు నాటారా

తహసీల్దార్: 20వేల మొక్కలు నాటాల్సి ఉంది.

● హాలియా

ఆర్యవైశ్య సంఘం ఎన్నిక



త్రిపురారం: త్రిపురారం ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక సోమవారం జరిగింది. అధ్యక్షుడిగా పోలిశెట్టి ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శిగా కుంచకూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా కొండా మనోహర్, తెలుకుంట్ల శ్రీనివాస్, కోశాధికారిగా గౌరు వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా కుంచకూరి వెంకటేశ్వర్లు, ఉపకార్యదర్శిగా కే నారాయణ, గౌరవ అధ్యక్షుడిగా మంచికంటి సుధాకర్, సలహా సంఘం సభ్యులుగా తెలుకుంట్ల లక్ష్మయ్య, పొలిశెట్టి రామకోటయ్య, ఆకుల వెంకటేశ్వర్లు, మల్లయ్య, వెంకట్రామయ్య, రామస్వామి, సభ్యులుగా రాచకొండ వెంకటేశ్వర్లు, అంజనేయులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికకు సహకరించిన వారందరికి ఆదినారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

'ఆలోచించండి' కరపత్రం విడుదల



కరపత్రం విడుదల చేస్తున్న తహసీల్దార్

పెద్దవూర: సామాజిక కార్యకర్త తగరం శ్రీను విడుదల చేసిన ఆలోచించండి కరపత్రాన్ని తహసీల్దార్ సిహెచ్ విజయ్ కుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తగరం శ్రీను మాట్లాడుతూ ఉద్యోగులు తన పదవీ కాలంలో అవినీతికి పాల్పడే కొందరు అధికారులు, ఉద్యోగులకు రాకుండా జీతాలు తీసుకోవడం మరికొందరి అధికారులకు పరిపాటిగా మారింది. అందుకే వారిని దృష్టిలో పెట్టుకుని కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఏఎస్ఐ కె. లింగయ్య, ఎంఆర్ఐ దేవి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆడెపు నాగార్జున, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో జరిమానా

నిడమనూరు: డ్రంకెన్ డ్రైవ్ కేసులో 9 మంది నిందితులకు జరిమానా విధిస్తూ నిడమనూరు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రాధాకృష్ణమూర్తి సోమవారం తీర్పు చెప్పారు. కోర్టు నాజిర్ దైద శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం డ్రంకెన్ డ్రైవ్‌కు పాల్పడినందున నిడమనూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏడుగురు, హాలియా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరు నిందితులకు రూ.రెండు వేల చొప్పున జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారని వెల్లడించారు.

'అనుబంధ రంగాలపై దృష్టి సారించాలి'

త్రిపురారం: వ్యవసాయం రంగం ఒడిదుడుకులకు లోనవుతున్నందున అనుబంధ రంగాలైన గొర్రెలు, చేపలు, కోళ్ల పెంపకంపై రైతులు దృష్టి సారించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త గోవర్ధన్ సూచించారు. మండలంలోని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో ఆర్య ప్రాజెక్టు పథకం కింద సోమవారం సమగ్ర వ్యవసాయ పద్ధతులపై యువ రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తక్కువ ఖర్చుతో లాభాలు ఆర్జించే పద్ధతులను పాటించాలన్నారు. కార్యక్రమంలో కంపసాగర్, పాలెం కెవికె ప్రోగ్రాం- కో ఆర్డినేటర్‌లు బాలాజీనాయక్, జగన్మోహన్‌రెడ్డి, శాస్త్రవేత్తలు శంకర్, వీరాంజనేయులు, హరిక, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోవర్ధన్

నాల్గో విడత రుణమాఫీని రైతుల ఖాతాల్లో జమ చేయాలి

హాలియా: నాల్గో విడత రుణమాఫీని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని పండ్ల తోటల జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తామని ప్రకటించినా ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా కల్తీ విత్తనాల వ్యాపారం కొనసాగుతుందని, కల్తీ విత్తనాల వ్యాపారులను అదుపు చేయాలని డిమాండ్ చేశారు. పోడు, ఫారెస్ట్, అటవీ భూములు సాగు చేస్తున్న రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కోశాధికారి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, అవుతా సైదయ్య, కుర్ర శంకర్ నాయక్, కాంసాని లక్ష్మారెడ్డి, రామాంజిరెడ్డి, సుదీర్‌రెడ్డి, పంతునాయక్, రమేష్‌నాయక్, యాదగిరి పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

నిడమనూరు: కార్మికుల సంక్షేమాన్ని కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ఆరోపించారు. సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సంఘం సమావేశంలో పాల్గొని అనంతరం విలేకరులతో మాట్లాడారు. మూడేళ్ల టీఆర్ఎస్ పాలనలో కార్మికులకు ఒరిగిందేమి లేదన్నారు. కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మంత్రులు, ఎమ్మెల్యేల జీతాలు భారీగా పెంచిన ప్రభుత్వం కార్మికుల వేతనాలు పెంచడంలో వివక్ష చూపుతుందన్నారు. కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. హామీలు తుంగలో తొక్కి పూటకో ప్రకటన చేస్తున్న కేసీఆర్‌కు ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో గోగుల వెంకన్న, కొమాండ్ల గుర్వయ్య, బొడ్డ లింగయ్య, వింజమూరి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

కూరగాయలు

మార్కెట్ ధరలు (కిలో)

హాలియా: టమాట 50, వంకాయ 30, పచ్చిమిర్చి 70, బెండకాయ 30, దొండకాయ, 25, దోసకాయ 15, గోకర 35 ఆలుగడ్డ 35, చామగడ్డ 35 ఉల్లిగడ్డ 15, కీరా 40, క్యారెట్ 70, బీట్‌రూట్ 40

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్ఏజెన్సీ (హాలియా)
ఫోన్ నెంబర్: 08680 278999
జూలై 15వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు (హాలియా)

అచ్చిరెడ్డి: గౌతమ్‌నందా

ఆంధ్రజ్యోతి
dvk.abn
@gmail.com
5 దేవరకొండ
నల్లగొండ ● మంగళవారం 1 ఆగస్టు 2017

దేవరకొండ ముఖ్య ప్రజాప్రతినిధులు, అధికారుల ఫోన్ నెంబర్లు

జడ్పీ ఛైర్మన్	నేనావత్ బాలూనాయక్	9440867082	నగర పంచాయతీ	వైస్‌చెర్మన్ జాన్‌యాదవ్	9440113830
ఎమ్మెల్యే	ఆర్.రవీంద్రకుమార్	9440140755	దేవరకొండ డీఎస్పీ	రవికుమార్	9440795638
ఎంపీపీ	శ్రీనివాస్ యాదవ్	9949014329	దేవరకొండ ఆర్డీఓ	లింగ్యానాయక్	8332843720
నగరపంచాయతీ ఛైర్మన్	మంజ్యానాయక్	9618455166	జడ్పీటీసీ	ఆలంపల్లి నర్సింహా	9440335121



డీఈ కార్యాలయం ఎదుట సంబరాలు చేసుకుంటున్న కార్మికులు

కాంట్రాక్టు విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయడం అభినందనీయం

కొండమల్లేపల్లి : కాంట్రాక్టు విద్యుత్ కార్మికులను ప్రభుత్వం రెగ్యులర్ చేయడం అభినందనీయమని కొండమల్లేపల్లి విద్యుత్ డీఈ నాయిని రుక్మారెడ్డి అన్నారు. సోమవారం మల్లేపల్లి డీఈ కార్యాలయం ఎదుట రెగ్యూలర్ అయిన కార్మికులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 15 సంవత్సరాల నుంచి డివిజన్ పరిధిలోని 8మండలాలలో పనిచేస్తున్న 133మంది కార్మికులను ప్రభుత్వం రెగ్యులర్‌గా చేయడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలి

దేవరకొండ టౌన్ : డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని దేవరకొండ ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం దేవరకొండ మునగాల కొండల్‌రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో దేవరకొండ ఎక్సైజ్ ఎస్ఐ పరమేష్‌గౌడ్, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్‌పాల్‌రెడ్డి, డీఎస్ఎస్ఆర్ కృష్ణ, ప్రోగ్రాం అధికారి నారోజీ, వై.రాజరావు తదితరులు పాల్గొన్నారు.

యోగా పోటీల్లో దేవరకొండ వాసి ప్రతిభ

దేవర కొండ : హైదరాబాద్‌లో యోగా ప్రచార సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాపోటీల్లో దేవరకొండకు చెందిన ఎర్వ కృష్ణయ్య ప్రథమస్థానంలో గెలుపొందారు. సోమవారం హైదరాబాద్‌లో 40 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలలోపు వారు యోగాపోటీల్లో పాల్గొనగా దేవరకొండకు చెందిన కృష్ణయ్య ప్రథమస్థానంలో గెలుపొందగా కొల్‌ముంతల్‌పహాడ్‌కు చెందిన పాండునాయక్ ద్వితీయస్థానంలో గెలుపొందినట్లు యోగా గురూజీ అర్జున్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

బంజార సేవాసంఘం మండల అధ్యక్షుడిగా దస్రునాయక్



కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండలం బంజార సేవా సంఘం అధ్యక్షుడిగా రమావతు దస్రునాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు సోమవారం తెలిపారు. గౌరవఅధ్యక్షుడిగా వడ్త్య పృద్విరాజ్, ఉపాధ్యక్షులుగా ధారవతు పాండు, ఇస్లావత్ శంకర్, కార్యదర్శిగా రమావతు గిరి, కోశాధికారిగా రమావతు శ్రీనునాయక్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షుడు రమావతు దస్రునాయక్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా బంజారసేవా సంఘం ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. తనఎన్నికకు సహకరించిన రమావతు లాలు, లక్ష్మణ్, లోక్యాలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

దేవరకొండ టౌన్ : ఎస్ఐసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎల్ఐసీ ఏజెంట్ల సంఘం లియాపీ సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షుడు గాజుల రాజేష్ డిమాండ్ చేశారు. సోమవారం దేవరకొండ ఎల్ఐసీ కార్యాలయంలో జరిగిన ఎల్ఐసీ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఎస్ఐసీ లియాపీ ఉద్యోగుల సంఘం నూతన కమిటీని ప్రకటించారు. దేవరకొండ శాఖ అధ్యక్షుడిగా గునమోని వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా లక్ష్మయ్య, కోశాధికారిగా ఎనుగోటి ఎల్లయ్యలను ఎన్నుకున్నట్లు ఆయన ప్రకటించారు.

టీఆర్ఎస్ కార్యకర్తలకే రుణాలు : బీజేవైఎం

డిండి : టీఆర్ఎస్ పార్టీలో చేరినవారికే ఎస్సీ కార్పోరేషన్ రుణాలు ఇప్పిస్తామని మండలంలోని టీఆర్ఎస్ సర్పంచ్‌లు ఒత్తిడి చేస్తున్నారని బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు చెన్నకేశవులు సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రకటన విడుదల చేసిన వారిలో బీజేవైఎం ప్రధానకార్యదర్శి ప్రసాద్, కొండల్, నరేష్, వెంకటేష్, రఘునాయక్ తదితరులు ఉన్నారు.

దేవరకొండ ఖిల్లా భద్రతకు చర్యలు

పురావస్తుశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి

దేవరకొండ : దేవరకొండ ఖిల్లాకు భద్రత కల్పిస్తున్నట్లు పురావస్తుశాఖ అసిస్టెంట్ డైరెక్టర్, హరితహారం ఇన్‌చార్జ్ డి.బుజ్జి అన్నారు. సోమవారం దేవరకొండ ఖిల్లాలో పురావస్తుశాఖ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా నగరపంచాయతీ ఛైర్మన్ మంజ్యానాయక్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో దేవరకొండ ఖిల్లాలో 15 వేల మొక్కలు నాటనున్నట్టు ఆమె తెలిపారు. దేవరకొండ గుట్టలపై పచ్చదనానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. హరితహారం భాగంగా గుట్టపై మొక్కలను పెంచనున్నట్టు తెలిపారు. దేవరకొండ ఖిల్లా రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అందులో భాగంగా ఖిల్లాలో అక్రమ తవ్వకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు చేపడుతామని, భద్రతా పరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో దేవరకొండ నగరపంచాయతీ కమిషనర్ పూర్ణచందర్‌రావు, పురావస్తుశాఖ అధికారులు శంకర్, జనార్దన్, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





దేవరకొండ ఖిల్లాలో మొక్కలు నాటుతున్న బుజ్జి తదితరులు

ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి : సీఐ

కొండమల్లేపల్లి : ఆడపిల్లలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని కొండమల్లేపల్లి సీఐ శివరాంరెడ్డి, షీటీం ప్రత్యేకాధికారి సీఐ అనురాధ అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి గురుకుల పాఠశాల విద్యార్థినులకు షీటీం, రక్షిత కార్యక్రమాన్ని నిర్వహించారు. తమపై జరిగే అఘాయిత్యాలను ఏవిధంగా ఎదుర్కోవాలని అమ్మాయిలకు అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. బాగా చదువుకొని చైతన్యవంతంగా ముందుకు వెళ్ళి జీవితలక్ష్యాలను చేరుకోవాలని కోరారు. బాల్య వివాహాలు చేసుకోకూడదని సూచించారు. భ్రూణహత్యలు, శిశువిక్రయాలు చట్టరీత్యానేరమని తెలిపారు. షీటీం, రక్షిత కార్యక్రమాలు ఎస్పీ ప్రకాష్‌రెడ్డి ఆదేశాలమేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం షీటీం పోస్టర్ ఆవిష్కరించారు. కొండమల్లేపల్లి ఎస్ఐ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్‌బీ సీఐ ధనంజయ్య, ఎస్ఐలు రాజశేఖర్‌రెడ్డి, రాజశేఖర్‌గౌడ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమణమ్మ, అనిత, అశోక్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



షీటీం పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐ తదితరులు

చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి



నియామక పత్రం అందజేస్తున్న జనార్దన్‌రాజు

దేవరకొండ : చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సరికొండ జనార్ధన్‌రాజు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం దేవరకొండ నియోజకవర్గంలోని పోలేపల్లి గ్రామంలో జరిగిన బీసీ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా బీసీలకు రుణాలు అందజేయాలన్నారు. అనంతరం పోలేపల్లి గ్రామశాఖ నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్ష, కార్యదర్శులుగా గుండాల వెంకటయ్య యాదవ్, అంజయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా పగిళ్ళ పర్వతాలు, కోశాధికారిగా నోముల శ్రీనివాస్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. సమావేశంలో నాయకులు చనగాని శ్రీనివాస్‌గౌడ్, రేవెల్లి వెంకటయ్య, ఆనందచారి, పగిళ్ళ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

డిండి : బీసీ సంఘం బొలనపల్లి గ్రామశాఖను సోమవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉడుత అంజయ్య, ఉపాధ్యక్షుడిగా రాగిపని చక్రపాణి, కార్యదర్శిగా దుర్గయ్య, కోశాధికారిగా శ్రీను ఎన్నికయ్యారు. ఎన్నికకు మండల బీసీ సంఘం అధ్యక్షులు ద్రోణాచారి, డివిజన్ అధ్యక్షుడు జనార్ధన్‌రాజు, రేవల్లి వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జనార్ధన్‌రాజు మాట్లాడుతూ బీసీ కులవృత్తులకు బ్యాంక్ నిబంధనలు లేకుండా రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూం ఇళ్ళు మంజూరు చేయాలని కోరారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆగస్టు 7,8 తేదీల్లో ఢిల్లీలో జరిగే ధర్నాకు బీసీలు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

మొలకల పండుగకు గిరిజనులు సహకరించాలి

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో జరిగే టీజ్ (మొలకల) పండగకు గిరిజనులు సహకరించాలని బంజార సేవా సంఘం నాయకులు సోమవారం కోరారు. టీజ్ పండగకు స్థల పరిశీలన చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన కుల దైవమయిన మత్రాలు అమ్మవారి ఆవరణంలో టీజ్ పండుగ చేయాలని నిర్ణయించారు. గిరిజనులు సంప్రదాయ దుస్తులతో పండగ చేసేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సేవా సంఘం నాయకులు రమావతు దస్రునాయక్, వడ్త్య పృద్విరాజ్, కొర్ర లోక్యా, ఇస్లావత్ శంకర్, లక్ష్మన్‌నాయక్, నవీన్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.



స్థల పరిశీలన చేస్తున్న బంజారా నాయకులు

ప్రజావాణితో సమస్యల పరిష్కారం

చింతపల్లి : ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంపీడీవో ఆర్.మమతాబాయి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.రామలింగేశ్వరరావు, సీడీపీవో లావణ్యకుమారి, డీఆర్‌డీఏ సెర్ఫ్ ఏపీఎం విజయలక్ష్మీ, వెలుగు ఏపీఎం వెంకటయ్య, ప్రసాద్‌తో పాటు పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

దేవరకొండ : దేవరకొండ ఆర్టీసీ డిపోలో మంగళవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలోని ప్రయాణికులు, ప్రజలు తమ సమస్యలు, సలహాలు, సూచనలను మంగళవారం ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు 7382826311 నెంబర్‌కు ఫోన్‌చేసి తెలియచేయాలని కోరారు.

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.60, ఆలుగడ్డ40, పచ్చిమిర్చి80, బెండకాయ40, కాకరకాయ 40, దొండకాయ40, క్యాబేజీ 45, దోసకాయ40, క్యారెట్30, బీరకాయ40, చిక్కుడు60, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

సినిమాలు

దేవరకొండ
మనోజ్ - ఫిదా
శ్రీవెంకటేశ్వర - గౌతమ్‌నంద

గ్యాస్ సమాచారం

జులై 27 వరకు బుక్ చేసుకున్న హెచ్‌పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంతోపాటు చందంపేట మండలంలో మంగళవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

ఆంధ్రజ్యోతి
nlgtownoffice
@ gmail.com
5 నల్లగొండ
నల్లగొండ ● మంగళవారం 1 ఆగస్టు 2017
నల్లగొండ | కనగల్ | తిప్పర్తి | మాడ్గులపల్లి

సమాచారం

అరెస్టు చేయడం అప్రజాస్వామికం

నల్లగొండ రూరల్: సిరిసిల్లలో జరిగే బహిరంగ సభకు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం జిల్లా చైర్మన్ పెరిక వెంకటేశ్వర్లును ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండించారు. దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ సిరిసిల్లలో చేపట్టే సభను భగ్నం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ నాయకులు చింతపల్లి బాలకృష్ణ, జిల్లా శివాజీ, చిరుమర్తి శ్రీను, ఎన్. అశోక్, ఎం.అశోక్, వినోద్, సందీప్, లింగయ్య, వెంకన్న పాల్గొన్నారు.

పిచ్చిరెడ్డి కుటుంబానికి పలువురి పరామర్శ

నల్లగొండ రూరల్: మండలంలోని చందనపల్లి గ్రామానికి చెందిన బండా పెద పిచ్చిరెడ్డి అనారోగ్యంతో మృతిచెందారు. సోమవారం ఎంపీ సుఖేందర్‌రెడ్డి పిచ్చిరెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి పిచ్చిరెడ్డి, ఆయన కుమారులు మాధవరెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డిలు భాగస్వాములు అయ్యారని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిచ్చిరెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన పార్టీకి చేసిన సేవలను అందించారని కొనియాడారు. పరామర్శించిన వారిలో బొడ్డుపల్లి శ్రీనివాస్, తుమ్మల లింగస్వామి, గుమ్మల మోహన్‌రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, సర్పంచ్ లక్ష్మి బిక్షం ఉన్నారు.



పనులు పరిశీలిస్తున్న అధికారులు

మిషన్ భగీరథ పనుల పరిశీలన

కనగల్: మిషన్ భగీరథలో భాగంగా మండల కేంద్రంలో జరుగుతున్న ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణ పనులను సోమవారం క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఎల్లారెడ్డి, ముజీబుద్దీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. నిర్దేశించిన సమయానికి పనుల పూర్తికి తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పనుల్లో నాణ్యత కొరవడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు షఫీ, విషాల్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల అసోసియేట్ అధ్యక్షుడిగా శ్రీనివాస్

తిప్పర్తి: పీఆర్‌టీయూ మండల అసోసియేట్ అధ్యక్షుడిగా చిలక రాజు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన పీఆర్టీయూ సర్వసభ్య సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సుంకరి బిక్షంగౌడ్, ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి సమక్షంలో శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలి



మొక్క నాటి నీరు పోస్తున్న ఎంపీపీ తదితరులు

కనగల్: ప్రతి ఒక్కరు మొక్కలను విధిగా నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీపీ కొప్పుల కృష్ణయ్య కోరారు. సోమవారం కనగల్ సబ్‌మార్కెట్ యార్డులో నిర్వహించిన హరితహారంలో ఆయన పాల్గొన్నారు. వివిధ రకాల మొక్కలను నా టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం తక్కువగా ఉందన్నారు. మొక్కలను నాటి పచ్చదనాన్ని పెం చేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. చెట్లు ఉన్న ప్రాంతాలు సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో తులతూగుతాయన్నారు. నల్లగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సుగుణ కుమారి మాట్లాడుతూ అసంపూర్తిగా నిలిచిన సబ్ మార్కెట్ యార్డు ప్రహరీకి త్వరలో పనులు ప్రారంభించి పూర్తి చేయిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్‌గౌడ్, ఎల్‌డీసీ ఖలీల్, జేఏఎస్ కాశయ్య, సర్పంచ్ పందుల గోపాల్, ఎంపీటీసీ సునీతాకృష్ణయ్య, కోఆప్షన్ హఫీజుద్దీన్ మార్కెట్ కమిటీ సిబ్బంది వంపు ప్రేమయ్య, మామిడాల నర్సింహ, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

మాడ్గులపల్లి: పర్యావరణ పరిరక్షణ కోసం విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్వేష్ అన్నారు. సోమవారం మండలంలోని కన్నెకల్ గ్రామంలో రేణుకా ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా సంరక్షించాలని అన్నారు. మానవ మనుగడ సాధించాలంటే మొక్కలు అవసరమని, దానిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మధుసూదన్, సందీప్, నవీన్, కోటేష్, రమేష్, మహేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలి

● ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు స్వామి

నల్లగొండ టౌన్: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు 100 రో జుల్లో చట్టం చేస్తామని బీజేపీ ఇచ్చిన హామీ మేరకు ప్ర స్తుత పార్లమెంటు సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును ప్ర వేశపెట్టి ఆమోదింపజేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కొమిరె స్వామి, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి బొజ్జ సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మా ర్పీఎస్ ఆధ్వర్యంలో క్లాక్‌టవర్ సెంటర్‌లో చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షలు సోమవారం 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత యూపీఏ ప్రభుత్వం వర్గీకరణ విషయంలో సానుకూలంగా ఉంటూనే మాదిగలను మోసం చేసిందన్నారు. గత యూపీఏ ప్రభుత్వం మాదిరిగానే ఎన్‌డీఏ ప్రభుత్వం కూడా మాదిగలను మోసం చేయాలని చూస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఇచ్చిన హామీ మేరకు కేంద్ర మాజీమంత్రి వెంకయ్యనాయుడు మరింత చొరవ తీసుకుని తక్షణమే పార్లమెంటులో ప్రవేశపెట్టేలా చర్య తీసుకోవాలన్నారు. దీక్షల్లో నాయకులు బీపంగి అనిల్, గడ్డం ఖాసిం, ఇరుగు శ్రీశైలం, బోడ సునీల్, ముదిగొండ వెంకటేశ్వర్లు, అరుణ్, సందీప్, ప్రవీణ్, మధు, నరసింహ, శివ, రమేష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

కనగల్: ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు పోలె వెంకటాద్రి, రాష్ట్ర కార్యదర్శి దుబ్బ దేవేందర్‌మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణను చేపట్టి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని బీజేపీ నిలబెట్టుకోవాలని అన్నారు. లేనిచో రానున్న ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించేదుకు మాదిగలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సమావేశంలో టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పెరిక వెంకటేశం, దుబ్బ వెంకటేశం, తొరకొప్పుల శేఖర్, పేర్ల వెంకన్న, తలారి రాములు, బీరెళ్లి నాగరాజు పాల్గొన్నారు.

సమాచార హక్కును సద్వినియోగం చేసుకోవాలి



నియామకపత్రాలను అందజేస్తున్న నాయకులు

కనగల్: సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షుడు కన్నెకంటి క్రాంతికుమార్, ప్రధాన కార్యదర్శి ఎన్నమల్ల భాస్కర్ కోరారు. సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన సమాచార హక్కు ప్రచార అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి దశాబ్ద కాలం గడిచినా ప్రజల్లోకి ఆశించిన స్థా యిలో చేరలేదన్నారు. ప్రజలకు సమాచార హక్కు చట్టం అనేది వజ్రాయుధం లాంటిదని అన్నారు. అవినీతి లేని పా రదర్శకత పాలన కోసం ప్రజలు చట్టాన్ని ఉపయోగించాలని సూచించారు. అనంతరం జరిగిన ప్రత్యేక సమావేశంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మాదాసు అంజయ్య, బైరు పరమేష్, ఉపాధ్యక్షుడు పిల్లి జనార్దన్, సహాయ కార్యదర్శి కొరె జానయ్య, కోశాధికారి ఆదిమళ్ల శేఖర్, గౌరవ సలహాదారు ఆదిమళ్ల సహదేవ్, ప్రచార కార్యదర్శిగా నామ కృష్ణ నియమితులయ్యారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

రైతు సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

మాడ్గులపల్లి: రైతు సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దేవిరెడ్డి అశోక్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలనే డిమాండ్‌తో తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు ఈ సీజన్ నుంచే ఎకరాకు రూ.7 వేలు అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సాదాబైనామా క్రమబద్ధీకరణలో వేగవంతం చేయాలని, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలని అన్నారు. ప్రభుత్వం 24 గంటల కరెంట్ రద్దు చేసి 9 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తేచాలని కోరారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు పుల్లెంల శ్రీకర్, కట్టా వెంకటరెడ్డి, దేవిరెడ్డి మల్లారెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగయ్య, నగిరె నర్సింహ, కృష్ణయ్య, శివ, లింగయ్య, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు

తిప్పర్తి: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దగోని వెంకన్న మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లకు సన్నబియ్యం అందించడం వల్ల విద్యార్థుల నమోదు పెరిగిందన్నారు. ఇంగ్లీష్ మీడియంను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించడంతో పాటు ప్రత్యేక గురుకులాలను ప్రారంభించిందని అన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ మండల ఇన్‌చార్జి మామిడి శ్రీను, గణేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



గుంతను పూడ్చివేస్తున్న యువకులు

రోడ్డు గుంతలను పూడ్చిన యువకులు

తిప్పర్తి: మండలంలోని పజ్జూరు నుంచి ఎర్రగడ్డలగూడెం మధ్య రోడ్డును ఒకచోట మిషన్ భగీరథ పైపులైన్ కోసం కొన్ని రోజుల క్రితం తవ్వారు. అయితే పైపులైన్ వేసిన తర్వాత గుంతలను సరిగా పూడ్చకపోవడంతో రోజురోజుకూ అది లోతుగా కుంగిపోయింది. దాంతో ఆటోలు, ఆర్టీసీ బస్సు రావడం సమస్యగా మారి, బస్సు సర్వీసును రద్దు చేశారు.

దీంతో గ్రామస్థులు సర్పంచ్‌కి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో ఎర్రగడ్డలగూడెం గ్రామానికి చెందిన యువకులు సోమవారం ఆ గుంతను పూడ్చారు. అదేవిధంగా రోడ్డుకు ఉన్న కంపచెట్లను తొలగించారు. దీంతో ఆర్టీసీ బస్సు సౌకర్యం ఆ గ్రా మానికి మొదలైంది. కార్యక్రమంలో మామిడి శ్రీను, రావుల గోపి, గణేష్, రమేష్, సాయి, కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి: సీపీఐ

దామరచర్ల : రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఆగస్టు 1న చేపట్టనున్న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆపార్టీ మండల అధ్యక్షుడు రాయికింది సైదులు కోరారు. సోమవారం మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాసమస్యలు పరిష్కరించటంలో విఫలమైందన్నారు. సమస్యల పరిష్కారం కోసం అనుసరించాల్సిన విధానాలపై సదస్సులో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో నాయకులు గజ్జెల లక్ష్మినర్సింహారెడ్డి, కోటయ్య, ధర్మోజీ, లింగానాయక్ పాల్గొన్నారు.

అధ్వానంగా వ్యవసాయ రహదారులు

● తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరైతులు, కూలీలు

దామరచర్ల : అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాల్లోని పలు గ్రామాల్లోని పొలాలకు వెళ్లే రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయి. దశాబ్ధాలుగా మరమ్మతులకు నోచుకోకపోవటంతో గుంతలు, కంపచెట్లతో నిండిపోయాయి. దీంతో ఈ రహదారుల గుండా వెళ్లాలంటే రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు బురదమయంగా తయారయ్యాయి. ఈరోడ్లలో ట్రాక్టర్లు సాగు పనులకు వెళ్తుండటంతో గుంతలు ఏర్పడి రోడ్లు చిత్తడిగా మారాయి.

వ్యవసాయ భూములకు వెళ్లే దారులకు మర్మతులు ఈయేడాది సాగు ప్రారంభంలో చేపడుతారనుకున్నప్పటికీ ఆపరిస్థితి కనిపించటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికల్లో వ్యవసాయ రోడ్లకు ప్రాధాన్యం కల్పించాలని కోరినప్పటికీ అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ గోడు పట్టించుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.


అధ్వానంగా ఉన్న అడవిదేవులపల్లిలో పొలాలకు వెళ్లే రోడ్డు

రోడ్లకు మరమ్మతులు నిర్వహించాలి..



పొలాలకి వెళ్లాలంటే రోడ్లు బాగోలేక తీవ్ర ఇబ్బందిపడుతున్నాం. కంపచెట్లు రోడ్లను కమ్మేశాయి. పొలాల వద్దకు బండ్లు సైతం వెళ్లలేని పరిస్థితి ఉంది. ఇటీవల రోడ్లకు మరమ్మతులు నిర్వహించలేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మరమ్మతులు చేపట్టాలి.

- మద్దెల శ్రవణ్‌కుమార్, అడవిదేవులపల్లి

ఇంటర్వ్యూ



శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

● రామన్‌గౌడ్, ఎస్ఐ

ఆంధ్రజ్యోతి: అక్రమ వ్యాపారులపై ఎలాంటి చర్యలు చేపట్టారు?

ఎస్ఐ: అనుమానం ఉన్న ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నాం. అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యం వాహనాలను ఇటీవల పెద్దఎత్తున పట్టుకున్నాం.

ఆంధ్రజ్యోతి: హరితహారంలో ఎన్ని మొక్కలు నాటారు?

ఎస్ఐ: పోలీసుశాఖ ఆధ్వర్యంలో మండలంలో ఇప్పటికే ఆరువేల మొక్కలు నాటాం. మరో 4 వేల మొక్కలు త్వరలో నాటుతాం. మొక్కల ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: జనమైత్రి పోలీసుల ద్వారా ఎలాంటి ఫలితాలు వస్తున్నాయి?

ఎస్ఐ: గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో జనమైత్రి పోలీసులు బాగా పనిచేస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులు గ్రామాల్లో కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలి.

● దామరచర్ల

కార్పొరేటు సంస్థలకు దీటుగా విద్యాబోధన: డీఈవో


పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకుంటున్న డీఈవో చంద్రమోహన్

వేములపల్లి: ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన కార్పొరేటు సంస్థలకు ధీటుగా అందుతుందని డీఈవో చంద్రమోహన్ అన్నారు. సోమవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాట్లను సమీక్షించి విద్యార్థినీలతో మాట్లాడారు. పాఠశాలలోని ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పూర్తి స్థాయిలో సదుపాయాలు కలిపించేందుకు చర్యలు వేగవంతం చేసినట్లు ఆయన తెలిపారు. మెనూ ప్రకారం సకాలంలో నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంఈవో వీరయ్య, ఎస్‌వో శాలిని, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, సీసీ వేణు, మోహన్, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

విశ్వ బ్రాహ్మణులకు చేయూతనందించాలి


సభ్యత్వాలను అందజేస్తున్న జిల్లా కన్వీనర్ బోగోజు సత్యనారాయణ

వేములపల్లి: ఆర్థికంగా వెనుకబడిన విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో చేయూతనందించి కుల వృత్తులను ప్రోత్సహించాలని విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా కన్వీనర్ బోగోజు సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విశ్వబ్రాహ్మణ సంఘ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి సహకారంతో విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి 200కోట్లు కేటాయించారని వీటిని పేదలైన విశ్వబ్రాహ్మణులు సద్వినియోగపరుచుకోవాలన్నారు. గ్రామ స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ సభ్యత్వాన్ని నమోదు చేసుకొని గ్రామం, మండల కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అన్నబీమోజు మోహనాచారి, వైకుంఠాచారి, శ్రీనివాసచారి, శంకర్, అనంతాచారి, మల్లాచారి, నాగాచారి, ఈశ్వర్, వీరాచారి, రామాచారి, రత్నాచారి తదితరులున్నారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

వేములపల్లి: గ్రామాల్లో నెలకొన్న మంచి నీటి సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట మండలంలోని ఎరుకల గుట్టలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా గ్రామంలో తాగునీటి సరఫరా లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గ్రామస్థులు అధికారులకు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించక పోవడం బాధకరమన్నారు. గ్రామంలో ఇప్పటికే మూడు మినీ ట్యాంకులు, ఓహెచ్‌ఆర్ ట్యాంక్ ఉన్నప్పటికీ బోరుమోటర్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో నిరుపయోగంగా మారాయన్నారు. అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. అనంతరం సూపరింటెండెంట్ శంకర్‌నాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పాల్వాయి రామిరెడ్డి, పల్లా వెంకటేశ్వర్లు, పట్టాభి, వీరేశం, అబ్రహం, ఏర్పుల వెంకటయ్య, రెమడాల పరుశరాముడు, అంకెపాక శ్రీను, సారమ్మ, వెంకమ్మ, వీరమ్మ తదితరులున్నారు.


ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

గిరిజన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి


సమావేశంలో మాట్లాడుతున్న జగన్‌నాయక్

మిర్యాలగూడ అర్బన్: ప్రభుత్వం గిరిజన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని గిరిజన విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మూడావత్ జగన్‌నయక్ అన్నారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో సభలు, సమావేశాలు నిర్వహించాలని అన్నారు. పోరాటాల ఫలితంగా 1994 మొట్ట మొదటి సారిగా ఐక్యరాజ్యసమితి గిరిజనుల హక్కు గురించి మాట్లాడే అవకాశం వచ్చిందన్నారు. ఈ రోజును ప్రపంచ వ్యాప్తంగా గిరిజన దినోత్సవంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఇప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సమస్యల పై నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్ఎఫ్ నాయకులు ఆంగోతు గణేష్ నాయక్, రమావత్ మధు, ఆర్ చందు, సతీష్, పీ.ప్రేమ్, ఎస్. శివ పాల్గొన్నారు.

పైపులైన్ అపహరణపై గ్రామస్థుల ఫిర్యాదు


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్థులు

దామరచర్ల : మండలకేంద్రంలో పుష్కరాల సందర్భంగా బౌద్ధమాలయాల వద్ద ఏర్పాటు చేసిన మంచి నీటి పైపులైన్‌లు అపహరణకు గురయ్యాయని తక్షణమే విచారించాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ ప్రమీలకు గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన పైపులు, మోటార్‌లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని తక్షణమే విచారణకు ఆదేశించాలని కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో మున్నా వెంకటేశ్వర్లు, మర్రి రమేష్, శ్రీను, బాసాని వెంకటేశ్వర్లు, దేవతల సైదయ్య, గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కిలోకు : టమాట రూ.70, వంకాయ 30, పచ్చిమిర్చి 90, బెండ 30, దొండ 20, దోసకాయ20, బీర 40, చిక్కుడు40, గోకర 30,ఆలుగడ్డ20, చామగడ్డ 40, ఉల్లి గడ్డ20, కీర40, క్యారెట్80, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.460
చికెన్ కేజీ ధర - రూ.146

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

హెచ్‌పీ: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ	పటేల్‌సర్
శ్రీనివాస	ఫిదా
వెంకటేశ్వర	గౌతమ్‌నందా

● మిర్యాలగూడ టౌన్



మండుతున్న ఎండ



(నల్లగొండ)

ఎండలు మళ్లీ భగ్గుమంటున్నాయి. జూలై 2, 3వ వారాల్లో వర్షాలు కురిసి కొంతమేర వాతావరణం చల్లబడింది. గత మూడురోజుల నుంచి వాతావరణం ఎండాకాలాన్ని తలపిస్తోంది. ఉక్కపోతతో జనం అల్లాడిపోతున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల దాకా ఎండతీవ్రత బాగా కనిపిస్తోంది. ఏసీలు, కూలర్లు మరిచిపోయిన జనం మళ్లీవాటిని వినియోగించాల్సి వస్తోంది. 36.8 నుంచి 38 డిగ్రీల దాకా ఉష్ణోగ్రత నమోదవుతున్నట్లు సమాచారం. ఇదేరకంగా ఎండ ఉంటే మెట్టపైర్లకు ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు భూగర్భజలాలు పెరిగాయి. మళ్లీ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో భూగర్భజలాలు తగ్గే అవకాశమూ లేకపోలేదు. జిల్లాలోని కొన్ని మండలాల్లో అత్యధిక వర్షపాతం కురియగా, కొన్ని మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదైంది. ఒక్కోసారి 80మి.మీ.పైగా వర్షపాతం కురియగా కొన్నిచోట్ల వర్షం పడలేదు. సగటు వర్షపాతం కన్నా ఈసారి ఎక్కువగానే కురిసింది. వర్షాకాలంలో ఎండాకాలాన్ని తలపిస్తుండటంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ ఏడాది ఏప్రిల్, మే నెలలో ఎండతీవ్రత అధికంగా ఉంది. ప్రస్తుతం ఎండతో పాటు ఉక్కపోత కూడా ఎక్కువగానే ఉంది. ప్రజలు శీతలపానీయాలను వర్షాకాలంలో కూడా సేవించాల్సిన పరిస్థితి వచ్చింది. మూడురోజుల నుంచి ఉష్ణోగ్రత అధికంగా నమోదువుతోంది.

- తీవ్ర ఉక్కబోత..
- 36.8 కి చేరిన ఉష్ణోగ్రత
- ఉపశమనం కోసం
- శీతలపానీయాలను ఆశ్రయిస్తున్న జనం
- ఎండాకాలాన్ని తలపిస్తున్న వానాకాలం



ఎండకు తప్పదు మరి....



హెచ్ఆర్ పాలసీని అమలుచేయాలి

● కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్

నల్లగొండ టౌన్: సర్వశిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీని అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఎస్ఎస్ఏ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు టి.సంతోష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎస్ఏ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వ శిక్షా అభియాన్‌లో 5 సంవత్సరాలుగా పని చేస్తున్న డీపీవో స్టాఫ్, క్లస్టర్ రీసోర్స్ పర్సన్, ఐఈఆర్పీలు, కంప్యూటర్ ఆపరేటర్స్, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, మెసెంజర్లు, పార్ట్‌టైం టీచర్లు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, బోధన, బోధనేతర సిబ్బంది, అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ ఎవరూ కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చినా ఎస్ఎస్ఏలో మాత్రం ఆ హామీ నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ఎస్ఎస్ఏలో పని చేసే కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని, సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా పని చేస్తున్న ఉద్యోగులను కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చాలన్నారు. భవిష్య నిధి, హెల్త్‌కార్డుల సౌకర్యం కల్పించాలన్నారు. మహిళకు వేతనంతో కూడిన సెలవులను ప్రకటించాలని, ఆరు నెలల ప్రసూతి సెలవులను మంజూరు చేయాలని, సంవత్సరానికి 22 సాధారణ సెలవులను కేటాయించాలని కోరారు.

ధర్నా అనంతరం కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి లింగయ్య, పగిడిపాటి ప్రవీణ్, గుమ్ముల మధుసూదన్ రెడ్డి, మొలుగూరి కృష్ణ, కారింగు జానయ్య, కునుకుంట్ల కొండయ్య, రొయ్య లక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఉద్యోగులు



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సీఎల్పీ ఉపనేత వెంకట్‌రెడ్డి

నేడు బహిరంగ సభ

గొల్లగూడ: ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్‌ల ఆధ్వర్యంలో 'సేవ్ ఇండియా-ఛేంజ్ ఇండియా' అనే నినాదంతో చేపట్టిన లాంగ్ మార్చ్ బస్సుయాత్ర మంగళవారం జిల్లా కేంద్రమైన నల్లగొండకు చేరుకోనుందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బరిగెల వెంకటేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్సుయాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు కోరారు. బస్సుయాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.

జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో విజేత బొట్టుగూడ

నల్లగొండ స్పోర్ట్స్: సీనియర్ కబడ్డీ క్రీడాకారుల సంఘం ఆధ్వర్యంలో పెద్దవూర మండల కేంద్రంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి ఉన్నత పాఠశాలల కబడ్డీ పోటీల్లో నల్లగొండ పట్టణంలోని బొట్టుగూడ ఉన్నత పాఠశాల జట్టు విజేతగా నిలిచింది. ఈ పోటీల్లో 10 ఉన్నత పాఠశాలల జట్లు పాల్గొనగా లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో జరిగిన మ్యాచ్‌లో అన్ని పాఠశాలల జట్లపై గెలుపొంది ఫైనల్‌లో అనుముల పాఠశాల జట్టును ఓడించి సత్తాను చాటింది. పోటీల ముగింపు సందర్భంగా నాగార్జునసాగర్ సీఐ ఆదిరెడ్డి, ఎస్ఐ నాయుడు, పెద్దవూర ఏఎస్ఐ లింగయ్య, క్రీడాకారుల సంఘం అధ్యక్షుడు పల్లెబోయిన సత్యనారాయణయాదవ్, పీఈటీ బొమ్మపాల గిరిబాబు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీల్లో టోర్నమెంట్ బెస్ట్ రైడర్‌గా దుగ్యాల శ్రీకాంత్, డిఫెండర్‌గా ఇస్రం వంశీకృష్ణ ఎంపికయ్యారు. బొట్టుగూడ హైస్కూల్ విద్యార్థులు టోర్నమెంట్ విజేతగా నిలవటంతో ఆ విద్యార్థులను ఆ పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.




విజేతలకు బహుమతి అందజేస్తున్న దృశ్యం

మినీ లోకం



మంచి మాట

సాఫీగా సాగిపోయే జీవితం కోసం ప్రార్థించకు, తట్టుకొని నిలబడే బలం కోసం ప్రార్థించు...



● బ్రూస్‌లీ

సమాచారం

సదస్సును జయప్రదం చేయాలి

నల్లగొండ కల్చరల్: తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధిని, సామాజిక న్యాయాన్ని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి విశ్వనాథుల లెనిన్ ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో దళిత, గిరిజన, బీసీ కులాలకు అభివృద్ధి ఫలాలు అందని ద్రాక్షలా మారాయని, అందరికీ అభివృద్ధి ఫలాలు అందే విధంగా పోరాటం చేయాలని కోరారు.

డీఐవోగా రామకృష్ణ



రామకృష్ణ

నల్లగొండ అర్బన్: వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి (డీఐవో)గా డాక్టర్ రామకృష్ణ నియమితులయ్యారు. కమిషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు డీఐవోగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. గతంలో డీఐవోగా ఎ.బాలనరేంద్ర వ్యవహరించారు. అదేవిధంగా నూతనంగా కేంద్రప్రభుత్వం ప్రవేశం పెట్టబోయే మీజిల్స్ రూబెల్లా (ఎంఆర్) జిల్లా కోఆర్డినేటర్‌గా కూడా డాక్టర్ రామకృష్ణ వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టే ఎంఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాకు 4 లక్షల ఎంఆర్ వ్యాక్సిన్ టీకాల కోసం ప్రతిపాదనలు పంపగా ఇప్పటికే 2 లక్షల 50 వేల టీకాలు వచ్చాయని తెలిపారు. ప్రతి పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ విధిగా ఎంఆర్ టీకా వేయించాలని తల్లిదండ్రులను కోరారు.

మన గొర్రెలు మనకే...

గుంటూరు, ప్రకాశం జిల్లాలో బోగస్ రైతు ఖాతాలు

లక్షలు వెనకేసుకుంటున్న దళారులు, పశువైద్యులు

దేవరకొండ డివిజన్‌లో జోరుగా దందా

ఏసీబీ దిగితేనే వాస్తవాలు వెలుగులోకి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

మన రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి బహిరంగ మార్కెట్‌లో మనకే విక్రయించిన తరహాలో గొర్రెల పథకాన్నీ పక్కదారి పట్టిస్తున్నారు. యాదవులను ఆర్థికంగా బలోపేతం చేస్తూ మాంసం ఉత్పత్తుల్లో రాష్ట్రాన్ని ముందుంచాలన్న సర్కారు తపన పశువైద్యులకు, దళాలరులకు కాసుల వర్షం కురిపిస్తోంది. ప్రభుత్వ సాయం భారీగా ఉండటంతో లబ్ధిదారులు ఎంతో కొంత ఇచ్చేందుకు ముందుకు వస్తుండటం, కేటాయించిన జిల్లాల్లో గొర్రెల కొరత ఉండటంతో రీసైక్లింగ్ వ్యవహారానికి తెరలేచింది. సరిహద్దు జిల్లా, వ్యాపార పరిచయాలతో గుంటూరు, ప్రకాశం జిల్లాలో బోగస్ రైతులను సృష్టించారు. దేవరకొండ డివిజన్‌లోని గొర్రెలను తక్కువ ధరకు కొనుగోలు చేసి పక్క రాష్ట్రంలో కొనుగోలు చేసినట్టు రికార్డులు సృష్టించడంతో సర్కారు సొమ్ము భారీగా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తోంది. దళారులు, వైద్యుల చేతివాటం ఎక్కువ కావడంతో ఆ మేరకు గుంపులో చిన్నపిల్లలు సైతం చేరుతున్నాయి. ఉచితంగా వచ్చేది కావడంతో లబ్ధిదారులు ప్రశ్నించకపోవడంతో దీనికి అడ్డులేకుండా పోయింది. ఏసీబీ రంగంలోకి దిగితేనే వాస్తవాలు బయటికి వస్తాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

స్థానిక దళారులదే కీలక పాత్ర

దేవరకొండ డివిజన్‌లో గొర్రెల పెంపకం, బేరం చేసే కొందరు దళారులు ఈ కుంభకోణానికి శ్రీకారం చుట్టగా పశువైద్యుల అండతో నిరాటంకంగా సాగుతోంది. నల్లగొండ జిల్లాకు గొర్రెల కొనుగోలుకు గుంటూరు, ప్రకాశం జిల్లాలను ప్రభుత్వం కేటాయించింది. దేవరకొండ ప్రాంతానికి చెందిన దళారులు కృష్ణా నదిని దాటితే గుంటూరు జిల్లాకు వెళ్తారు. అక్కడ గొర్రెలను మేపడం, కొనుగోలు వ్యవహారాలు దశాబ్దాలుగా సాగుతోంది. అక్కడి రైతులు మన జిల్లాలోని కృష్ణపట్టె ప్రాంతానికి రావడం పరిపాటి. ఇది ఓ భాగమైతే యాదవులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క యాదవ కుటుంబ సభ్యుడికి 20 ఆడ గొర్రెలు, ఒక పొట్టేలుతో ఒక యూనిట్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ యూనిట్ ధర రూ.లక్ష 20వేలు కాగా, అందులో రూ.31 వేలు లబ్ధిదారుడు భరించాల్సి ఉండగా, మిగిలినది ప్రభుత్వం ఏక మొత్తంగా ఇస్తుంది. గ్రామ సొసైటీల్లో సభ్యులు రిజిష్టర్ చేసుకోగా, డ్రా పద్ధతిన లబ్ధిదారులను ఖరారు చేస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన పథకంతో గుంటూరు, ప్రకాశం జిల్లాలో గొర్రెలకు విపరీతంగా డిమాండ్ ఏర్పడింది. అక్కడ అంత సులభంగా గొర్రెలు దొరికే పరిస్థితి లేదు. దీంతో మన జిల్లాకు చెందిన దళారులు కొత్త ఎత్తు వేశారు. స్థానికంగా ఉన్న గొర్రెలను తక్కువ ధరకు కొనుగోలు చేసి, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని రైతులకు చేరవేస్తున్నారు. అక్కడ బోగస్ రైతులను సృష్టించారు. వారికి ఎలాంటి గొర్రెలు లేకపోయినా మన దగ్గర కొన్నవే వారివిగా చూపారు. వారికి బ్యాంక్ అకౌంట్లు సృష్టించి, ఆధార్ కార్డులు సేకరించి అవసరమైన ప్రక్రియ అంతా పకడ్బందీగా పూర్తి చేశారు. ముందే వాటాలు మాట్లాడుకున్న డాక్టర్లు, దళారులు ఏం చక్కా వెళ్లడం, కొనుగోలు ప్రక్రియ చకచకా ముగించుకోవడం, వాటాలు పంచుకోవడం, మన గొర్రెలనే తిరిగి మన రైతులకే అప్పగించడం జరుగుతోంది.

లక్షలు వెనకేసుకుంటున్న దళారులు, పశువైద్యులు

ఈ వ్యవహారం భారీగా జరుగుతుండటంతో దళారులు, పశువైద్యులు లక్షల్లో వెనకేసుకుంటున్నారు. ఒక్కో యూనిట్ మీద పశువైద్యులు, దళారులు కనీసంగా రూ.8వేల నుంచి రూ.15వేల వరకు పంచుకుంటున్నారు. దళారులు చూపించిన గొర్రెలను గుడ్డిగా ఆమోదించడం, కనీసంగా 8 నెలల వయసు ఉండాలన్న నిబంధనను పక్కకు పెట్టి ఆరు నెల వయసున్న పిల్లలను గుంపులో కలిపేస్తున్నారు. యూనిట్‌లో పిల్లల సంఖ్య పెరిగే కొద్దీ దళారులు, వైద్యులకు మిగులుబాటు పెరుగుతుంది. ఇది ఒక భాగమైతే వైద్యులకు కొనుగోలు చేసి లబ్ధిదారులు పంపిణీ చేసినందుకు గ్రామ సొసైటీ నుంచి రూ.40 వేల చొప్పున అధ్యక్షులు ముట్టజెబుతున్నారు. దీంతో దేవరకొండ డివిజన్‌లో వైద్యులు కొత్త కార్లు కొనుగోలు చేసి దావత్‌లు చేస్తుండటంతో స్థానికులు అవాక్కవుతున్నారు. నాబార్డు కింద రూ.2 లక్షలతో గొర్రెల షెడ్ల నిర్మాణ పథకం రాగా, దేవరకొండ డివిజన్‌లోని ఓ పశువైద్యుడు గతంతో భారీగా దుర్వినియోగం చేశారు. సర్వీసులో చేరిన కొద్ది సంవత్సరాలకే ఆయన చేతి వాటం తట్టుకోలేక లబ్ధిదారులు గత కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, నాబార్డు ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. దీంతో చేసేది లేక సదరు వైద్యుడు లబ్ధిదారుల చేతులు పట్టుకొని వారికి చెందాల్సిన మొత్తాన్ని ప్రైవేటు పంచాయతీలో సెటిల్ చేసుకొని కుంభకోణం బయటికి రాకుండా జాగ్రత్త పడ్డారు. సదరు ప్రబుద్ధుడే తాజాగా, గొర్రెల కుంభకోణంలో జోరు చూపుతుండటంతో స్థానికులు అవాక్కవుతున్నారు.



ఏసీబీ రంగంలోకి దిగితేనే...

ఏసీబీ రంగంలోకి దిగితేనే కుంభకోణం మూలాలు కదులుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అక్కడి రైతుల బ్యాంక్ అకౌంట్లు, ఆధార్ వివరాలు తీసుకుంటే వారి చరిత్ర మొత్తం బయటికి వస్తుంది. వారిని అదుపులోకి తీసుకొని లోతుగా విచారిస్తే ఇక్కడి దళారులు, వైద్యుల వ్యవహారం పూస గుచ్చినట్టు చెప్పే అవకాశాలు ఉన్నాయి. స్థానిక గొర్రెలను కొనుగోలు చేస్తే రాష్ట్రంలో గొర్రెల సంపద పెరగదు. అంతేగాక అవినీతికి ఆస్కారం ఉంటుంది. గొర్రెలు వాస్తవ లబ్ధిదారులకు చేరవన్న యోచనతోనే ప్రభుత్వం ఇతర రాష్ట్రాల్లోని జిల్లాలోనే కొనుగోలు చేయాలన్న నిబంధన విధించింది. గొర్రెల కొనుగోలు అంతా ఆన్‌లైన్‌లో జరిగితేనే అక్రమాలకు అవకాశం ఉండదని అక్కడి వారి బ్యాంక్ అకౌంట్, ఆధార్ వివరాలు ఉండాలని షరతు పెట్టింది. సర్కారు ప్రయత్నాలకు స్థానిక దళారులు, వైద్యులు గండికొడుతున్నారు. ఇతర పథకాల మాదిరిగా దీన్ని సైతం దారి మళ్లించడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

డ్రైవింగ్ వృత్తి బాధ్యతాయుతమైంది





కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి జిల్లా ఆర్టీసీ డ్రైవర్లు, మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

● కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

నల్లగొండ అర్బన్: డ్రైవింగ్ వృత్తి బాధ్యతాయుతమైందని కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ అన్నారు. సోమవారం నల్లగొండ ఆర్టీసీ డిపోలో ప్రమాద నివారణ వారోత్సవాల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీ డ్రైవర్లు ప్రమాదాలు జరగకుండా డ్రైవింగ్ చేసి ప్రయాణికులను సురక్షితంగా గమ్యాలకు చేర్చడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. డ్రైవింగ్ చేసేప్పుడు ఏకాగ్రత పాటించాలని, మనలను మనం కాపాడుకుంటూ ఎదురుగా వచ్చే వారి వాహనాలను గమనిస్తూ ముందుకు సాగాలని సూచించారు. డ్రైవర్లు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా 10 నిముషాలు ఆలస్యమైనా సరే ప్రమాదాలు జరగకుండా వాహనాన్ని నడపాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు చికిత్స చేయించుకోవాలని, యువత, యోగా, మెడిటేషన్ వాటిని అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఆర్‌ఎం విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆర్టీసీ రోడ్డు భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితమైందని, ప్రజలు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఆర్టీసీలో ప్రమాదాల సంఖ్య ఏటేటా తగ్గుముఖం పడుతుందన్నారు. ప్రతి రోజూ సుమారు 3లక్షల మంది ప్రయాణికులను ఆర్టీసీ బస్సులు సురక్షిత గమ్యాలకు చేరవేస్తున్నాయన్నారు. ప్రమాదాలు చోటుచేసుకోకుండా డ్రైవింగ్ చేసిన ఉమ్మడి జిల్లాకు చెందిన డ్రైవర్లకు ఈ సందర్భంగా కలెక్టర్ అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. సమావేశంలో డీవీఎం మధుసూదన్, డిపో మేనేజర్ సురేష్‌కుమార్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్రమాదరహితంగా విధులు నిర్వహించిన డ్రైవర్లకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న కలెక్టర్

జడ్పీలో కొత్త ఎత్తులు!

● హెచ్‌ఆర్‌ఏ రికవరీ కాకుండా కొత్త యత్నాలు

● ప్రజాప్రతినిధి కోటాలో ఉన్నామంటూ బుకాయింపు


నల్లగొండ: జిల్లా పరిషత్‌లో హెచ్‌ఆర్‌ఏ (ఇంటి అద్దె భత్యం) దుర్వినియోగంపై చర్యలకు ఉన్నతాధికారులు సమాయత్తమవుతుండగా, ఏళ్లుగా సాగిన ఈ వ్యవహారంలో భాగస్వామ్యమైన అధికారులు అప్రమత్తమైనట్లు తెలిసింది. ఎట్టి పరిస్థితుల్లో హెచ్‌ఆర్‌ఏ అక్రమంగా తీసుకున్నట్లు రికార్డుల్లో ఉండకుండా, విచారణ వరకు ఈ విషయం రాకుండా సదరు అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలిసింది. వారు తప్పించుకునే ప్రయత్నాల్లో భాగంగా కీలకమైన ఓ ప్రజాప్రతినిధి కోటాలో ఉన్న క్వార్టర్‌లో బస చేస్తున్నట్లు బుకాయించే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న ఆ ప్రజాప్రతినిధి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడమే గాక తక్షణమే క్వార్టర్ ఖాళీ చేయించేలా అధికారులు, ఉద్యోగులకు మౌఖిక ఆదేశాలిచ్చినట్లు వినికిడి. దీంతో చేసిన తప్పు ఒప్పుకోకుండా, దుర్వినియోగం చేసిన డబ్బు కట్టకుండా వేస్తున్న ఎత్తులపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో పనిచేసిన అధికారులు కూడా హెచ్‌ఆర్‌ఏను జేబుల్లో వేసుకొని ప్రభుత్వ భవనాన్ని ఉచితంగా వినియోగించుకొని వెళ్లారు. ప్రస్తుతం పనిచేస్తున్న అధికారులు కూడా హెచ్‌ఆర్‌ఏ కట్ చేయకుండా ఉచితంగా సౌకర్యాలు పొందుతున్నారు. దీంతో లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు గండి పడుతోంది. ప్రభుత్వ క్వార్టర్‌లో ఎప్పటి నుంచి ఏయే అధికారి ఉండిపోయారు, ఆ అధికారి హెచ్‌ఆర్‌ఏ కట్ చేశారు, లేక డ్రా చేశారా అనే దానిపై ఉన్నతాధికారులు విచారణకు పురమాయించినట్లు తెలిసింది. ఈ అక్రమాల తతంగంలో ఎవరున్నప్పటికీ ఉపేక్షించకుండా చర్యలు తీసుకునేందుకు చైర్మన్ నేనావత్ బాలు నాయక్ కూడా ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే భవనంలో ఎవరూ ఉచితంగా ఉండకుండా ఆదేశాలివ్వడంతోపాటు హెచ్‌ఆర్‌ఏ కట్ చేసేలా అధికారులకు సూచనలు కూడా జారీ చేసినట్లు తెలిసింది. ప్రభుత్వ ధనాన్ని ఎవరు దుర్వినియోగం చేసినా చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని చైర్మన్ ఘాటుగానే స్పందించినట్లు సమాచారం. ఒకటి రెండు రోజుల్లో ఈ విషయంపై స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం




నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.80 (అడుగులు)
(116.57 టీఎంసీలు)

నీటి విడుదల


ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్‌ఎల్‌బీసీ : 400 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 400 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : నిల్
శ్రీశైలం నీటిమట్టం : 777.80 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 632.70 అడుగులు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్‌ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.20 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21అడుగులు కాగా, 20.6 అడుగులుగా నమోదైంది.



తప్పనున్న పొగ తిప్పలు

● గ్యాస్‌లేని నిరుపేద కుటుంబాలన్నింటికీ దీపం కనెక్షన్లు

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

గ్యాస్ కనెక్షన్ లేక.. కట్టెల పొయ్యిమీద వంట చేస్తున్న పేద కుటుంబాల్లో దీపం వెలుగులు రానున్నాయి. ఆహార భద్రత కార్డు కలిగి గ్యాస్ కనెక్షన్‌లేని ప్రతి కుటుంబానికి దీపం పథకం అందనుంది. ఈ మేరకు దీపం పథకంలో అర్హులైన లబ్దిదారుల గుర్తింపు నుంచి, మంజూరు వరకు నిబంధనలు సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీపం పథకం లబ్ధిదారుల ఎంపికకు గతంలో ఇన్‌చార్జి మంత్రుల అనుమతి తప్పనిసరిగా ఉండేది. దీంతో లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం కారణంగా మంజూరు ప్రక్రియ నత్తనడకన సాగుతుండేది. ఈ ఆలస్యాన్ని నివారించడానికి ఇక నుంచి దీపం పథకం మంజూరు అధికారం జిల్లా కలెక్టర్లకే అప్పగిస్తూ నిబంధనలు సవరించారు. అదే విధంగా అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు బాధ్యతలను కూడా ఎంపీడీవోల నుంచి తప్పించి రెవెన్యూ శాఖకు చెందిన తహసీల్దార్లు, పౌర సరఫరాల శాఖకు అప్పగిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి గ్యాస్ కనెక్షన్ లేని ప్రతి కుటుంబానికి సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన యూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయడమే కాకుండా అదనంగా దీపం కనెక్షన్లు మంజూరు చేయడం ద్వారా రాష్ట్రాన్ని పొగలేని రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్టుగా తెలుస్తోంది.

గ్యాస్‌లేని కుటుంబాలకు దీపం కనెక్షన్లు

ప్రభుత్వం ప్రతి ఏటా దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తోంది. ప్రతి జిల్లాకు పరిమిత సంఖ్యలో యూనిట్లు కేటాయిస్తుండటంతో మంజూరులో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. అర్హులైన లబ్ధిదారులను కాదని.. పలుకుబడి.. పైరవీలు గల కుటుంబాలే ముందు వరుసలో ఉంటున్నాయి. దీంతో ఆర్థిక స్థోమత లేని వేలాది కుటుంబాలు గ్యాస్ కనెక్షన్‌లేక.. కట్టెల పొయ్యిలు, కిరోసిన్ స్టవ్‌లను వినియోగించి వంటలు చేసుకుంటున్నారు. దీంతో మహిళలకు ఆరోగ్య సమస్యలు తలెత్తడమే కాకుండా వంట చెరుకు కోసం చెట్లను నరకడం వంటి చర్యలతో పర్యావరణం దెబ్బతింటోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆహార భద్రత కార్డుల జారీ ప్రకారం 2లక్షల 4వేల 414 కుటుంబాలు దారిద్ర్యరేఖకు దిగువన.. దీపం పథకానికి అర్హులై ఉన్నారు. జిల్లాలో దీపం పథకంలో ఇప్పటి వరకు 17 గ్యాస్ ఏజెన్సీల పరిధిలో 31,866 మందికి దీపం పథకం కింద ప్రభుత్వం గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశారు. ఇంకా అర్హులైన వేలాది మంది దీపం పథకంలో గ్యాస్ కనెక్షన్ల కోసం నిరీక్షిస్తున్నారు. అయితే పొగలేని పొయ్యిల రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు గ్యాస్ కనెక్షన్‌లేని అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి దీపం పథకం వర్తింపచేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రంలోని గ్యాస్ కనెక్షన్ల గణంకాల పరిశీలన ప్రకారం 20 లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడం ద్వారా గ్యాస్ కనెక్షన్లు లేని కుటుంబం ఉండకపోవచ్చునని భావిస్తున్నారు.

లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్ల కోసం దీపం పథకం కింద 9.12లక్షల యూనిట్లు మంజూరు చేసింది. ఇందుకోసం రూ.96.74 కోట్లు చమురు సంస్థలకు కేంద్రం విడుదల చేసింది. ఈ నిధుల ప్రకారం 6లక్షల 4వేల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడానికి అవకాశం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు 4లక్షల 65వేల కనెక్షన్లు మాత్రమే మంజూరు చేశారు. ఇంకా 1.39 లక్షల కనెక్షన్లకు అవకాశం ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో అర్హుల ఎంపికలో నిబంధనల కారణంగా తీవ్ర జాప్యం జరుగుతోందని ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయడానికి తహసీల్దార్లకు బాధ్యతలు అప్పగిస్తూ నిబంధనలు సవరించారు. దీపం పథకంలో లబ్ధిదారుల ఎంపికకు ఆహార భద్రత కార్డును ప్రాతిపదికగా చేసుకోనున్నారు. రేషన్ కార్డు కలిగి ఉండి గ్యాస్ కనెక్షన్ లేని వారికి పథకాన్ని మంజూరు చేయాలి. అయితే గతంలో ఆ లబ్ధిదారులు దీపం పథకంలో గ్యాస్ కనెక్షన్ పొందలేదని క్షేత్రస్థాయిలో నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. లబ్ధిదారుల ఆధార్ కార్డును సేకరించి.. పౌర సరఫరాల శాఖ వద్ద గల రికార్డులతో సరిపోల్చుకుని ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల సంఖ్య ఎక్కువగా ఉన్నపక్షంలో సాధారణ కోటా నుంచి కూడా వారికి కనెక్షన్ల మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే దీపం పథకంలో ప్రతి కనెక్షన్‌ను మహిళల పేరుతోనే మంజూరు చేయనున్నారు. అదే విధంగా ఆయా పరిధిలోని చమురు సంస్థల వద్ద అందుబాటులోని కనెక్షన్ల ఆధారంగానే దీపం పథకం కనెక్షన్లు మంజూరు చేసేవారు. అయితే ఏ సంస్థ వద్ద అందుబాటులో ఉంటే ఆ సంస్థకే గ్యాస్ కనెక్షన్లు కేటాయించాలని నిర్ణయించారు.

స్తంభోద్భవుడికి శాస్త్రోక్తంగా స్వాతి పూజలు

● హరిహరులకు విశేష పూజలు

● 5 నుంచి పాతగుట్టలో పవిత్రోత్సవాలు

● శాస్త్రోక్తంగా నారాయణ అష్టాక్షరీ హోమం

యాదాద్రి టౌన్ : స్తంభోద్భవుడు యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి సోమవారం స్వాతి జన్మనక్షత్రం పురస్కరించుకొని అష్టోత్తర శతఘటాభిషేక పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. సుప్రభాతంతో స్వయంభువులను మేల్కొల్పిన అర్చకులు బాలాలయంలో కవచమూర్తులకు హారతి నివేదనలు చేశారు. ఆలయ మండపంలో 108 కలశాలను ఏర్పాటు చేసి హోమ పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను 108 కలశాలతో అభిషేకించి తులసి దళాలు, సువర్ణ పుష్పాలతో అర్చించారు. యాదాద్రిక్షేత్ర మహాత్యాన్ని దేవస్థాన స్థానాచార్యులు భక్తులకు వివరించారు. స్వామి జన్మనక్షత్రం స్వాతిని పురస్కరించుకొని భక్తులు, స్థానికులు గిరిప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ విశేష పూజా పర్వాలను దేవస్థాన ప్రధానార్చకులు కారంపూడి నరసింహాచార్యులు, ఉపప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, అర్చక బృందం నిర్వహించగా ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి దంపతులు, పర్యవేక్షకులు సంద్ర మల్లేశం, పాల్గొన్నారు. అదేవిధంగా పాతగుట్ట ఆలయంలో స్వాతి జన్మనక్షత్రం సందర్భంగా విశేష పూజలు జరిగాయి. స్వయంభువులకు అభిషేకించి తులసి దళాలతో అర్చనలు చేశారు.



అయుత శ్రీ మహావిష్ణు యాగ పూజల్లో పాల్గొన్న త్రిదండి వ్రతధర జీయర్‌స్వామి



కలశాలకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



స్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

హరిహరులకు విశేష పూజలు

యాదాద్రిలో సోమవారం సందర్భంగా హరిహరులకు విశేష పూజలు కొనసాగాయి. శ్రీ వైష్ణవ సంప్రదాయ పరంగా బాలాయంలో, స్మార్త పద్ధతిలో శివాలయంలో పూజలు నిర్వహించారు. బాలాలయంలో నిత్య కైంకర్యాలు చేపట్టిన అర్చకులు ఉత్సవమూర్తులను దివ్యమనోహరంగా అలంకరించి గజవాహన సేవ నిర్వహించి నిత్య కల్యాణ పర్వాలను ఆగమ శాస్త్రరీతిలో జరిపారు. ఆలయంలో అష్టోత్తరం కొనసాగింది. వ్రత మండపంలో సత్యనారాయణస్వామి వ్రతపూజలు సంప్రదాయరీతిలో జరిగాయి. కొండపైన శివ ఉపాలయంలోని చరమూర్తులను అభిషేకించి బిల్వపత్రాలతో అర్చించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అష్టోత్తర పూజల్లో భక్తులు పాల్గొన్నారు. స్వామికి సోమవారం భక్తుల నుంచి రూ.9,45,835 ఆదాయం సమకూరింది.

రేపటి నుంచి యాదాద్రిలో పవిత్రోత్సవాలు

యాదాద్రి క్షేత్రంలో ఆగస్టు 2 బుధవారం నుంచి మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు కొనసాగుతాయని, మూడు రోజుల పాటు భక్తులు నిర్వహించుకునే మొక్కు-కల్యాణోత్సవాలు, బ్రహ్మోత్సవాలు, సుదర్శన హోమ పూజలు రద్దు చేసినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.

5 నుంచి పాతగుట్టలో పవిత్రోత్సవాలు

యాదాద్రి దేవస్థాన అనుబంధ ఆలయమైన పాతగుట్టలో ఆగస్టు 5 నుంచి 7 వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ పవిత్రోత్సవాల సమయంలో మూడు రోజుల పాటు భక్తులు నిర్వహించుకుని మొక్కుకల్యాణోత్సవాలు, బహ్మోత్సవాలు నిలిపివేయనున్నట్లు, ఈ ఉత్సవాల నిర్వహణకు ప్రధానార్చకుడు కారంపూడి నరసింహాచార్యులు, ఉపప్రధానార్చకుడు కాండూరి వెంకటాచార్యులను, నియమించినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.

నేడు హుండీ లెక్కింపులు

స్వామికి భక్తులు హుండీల్లో కానుకలుగా సమర్పించిన నగదు, నగల లెక్కింపులు బాలాలయ కల్యాణమండపంలో నిర్వహించనున్నట్టు దేవస్థాన అధికారులు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులు ఉదయం 8.00 గంటల నుంచి కొనసాగుతాయని పేర్కొన్నారు.

శాస్త్రోక్తంగా నారాయణ అష్టాక్షరీ హోమం

స్వామి సన్నిధిలో కొండకింద పాత జడ్పీ హైస్కూల్ మైదానంలో సోమవారం అయుత శ్రీ మహావిష్ణుయాగంలో భాగంగా నారాయణ అష్టాక్షరీ జపం, హోమ పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. యాగశాల మండపంలో రుత్వికులు వేద పారాయణాలు, మూలమంత్ర జప పఠనం చేశారు. ఈ విశేష పూజలను యాజ్ఞీకస్వామి రాజశేఖరశర్మ, అయ్యప్పశర్మ నిర్వహించగా యాగకర్త కేసాప్రగఢ హరిహరహరనాథశర్మ, త్రిదండి వ్రతధర జీయర్‌స్వామి, దివ్య ఆస్ట్రో సెంటర్ వ్యవస్థాపకురాలు దివ్యవెంకటరమణ, కేహెచ్‌ఎస్ సేవా ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. అంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సమస్యలు పరిష్కరించరూ

గ్రీవెన్స్ డేలో బాధితుల మొర

నల్లగొండ టౌన్: ఆపదలో ఉన్నాం.. ఆదుకోండి అంటూ జిల్లా నలుమూలల నుంచి అనేక మంది బాధితులు ఎన్నో వ్యయప్రయాసల కోర్చి వారంవారం కలెక్టరేట్‌లో నిర్వహించే గ్రీవెన్స్‌డేకు హాజరవుతున్నారు. వారిలో కొందరు వ్యక్తిగత అంశాలపై హాజరవుతుండగా మరికొందరు సామాజికాంశాలపై హాజరయ్యారు. కలెక్టర్ డాక్టర్ గౌ రవ్‌ఉప్పల్, జేసీ సి.నారాయణరెడ్డి ఇతర అధికారులతో కలిసి బాధితుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. వాటిలో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్ని సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు లేఖలు రాశారు.

జనావాసాలకు దూరంగా వేయాలి



తమ తండాలో జనావాసాలకు సమీపం నుంచి స్టెర్లింగ్ అండ్ వీల్స్ సంస్థ సోలార్ హైటెన్షన్ ట్రాన్స్‌మిషన్ లైన్‌ను లాగుతున్నారు. దీంతో భవిష్యత్‌లో అ నేక ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. అంతేగాకుండా లైన్ నుంచి రేడియేషన్‌తో వర్షాకాలంలో విద్యుదాఘాతంతో ప్రమాదాలు కూడా చో టుచేసుకునే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఎన్నోమార్లు అధికారులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోవటం లేదు. నిబంధనల ప్రకారం జ నావాసాలకు అర కిలోమీటర్ దూరంలో లైన్ లాగాల్సి ఉన్నా వాటిని పట్టించుకోవటంలేదు. దయచేసి విచారణ జరిపి చర్యలు తీసుకోండి.

● నామానాయక్ తండా యువకులు, నాంపల్లి

ఉపాధి కల్పించండి



వికలాంగుడినైన నేను అతి కష్టం మీద ఇంటర్ వరకు చదువుకున్నాను. ప్రస్తుతం ఉపాధి మార్గాల కోసం అన్వేషిస్తున్నాను. అయినప్పటికీ ఎలాంటి అవకాశాలు లభించటం లేదు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణం మంజూరు చేస్తే సొంత కాళ్లపై నిలబడతాను.

● పి.వెంకటేశ్వర్లు, రాజవరం, తిరుమలగిరి మండలం

తగ్గని మోత.. తప్పని బాధ

- ప్రభుత్వం ఆదేశించినా మారని తీరు
- పుస్తకాల సంచులతో విద్యార్థుల తిప్పలు
- ప్రమాదం తప్పదంటున్న వైద్యులు
- ఆదేశాలను ఖాతరు చేయని విద్యాసంస్థలు
- తల్లిదండ్రులకు తప్పని మోతభారం

యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 901పాఠశాల లున్నాయి. వీటిలో ప్రాథమిక పాఠశాలలు 487, ప్రాథమికోన్నత పాఠశాలలు 129, ఉన్నత పాఠ శాలలు 285ఉన్నాయి. వీటిలో మొత్తం 1,07,957 మంది విద్యార్థులు విద్యాభ్యాసం సాగిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల బరువు విషయంలో పెద్దగా సమస్య లేనప్పటికీ ప్రైవేటు విద్యాసంస్థల్లోనే విద్యార్థుల పరిస్థితి ఆందోళన కరంగా ఉంది. అవసరం లేకున్న విద్యార్థుల తల్లిదండ్రులతో అధిక పుస్తకాలు కొనిపించి వారిపై బలవంతంగా రుద్దుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చొరవ తీసుకుని ఏ తరగతి ఎన్ని పుస్తకాలు ఉండాలి.. వాటి బరువు ఎంత ఉండాలన్న విషయాలను ఇటీవల స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఉత్తర్వుల ప్రకారం 1, 2 తరగతుల పుస్తకాల బరువు 1.5కిలోలకు మించరాదని స్పష్టం చేసింది. 3,4,5 తరగతులకు గరిష్ఠంగా మూడు కిలోల బరువు ఉండాలని సూచించింది. ఇక 6,7తరగతులకు గరిష్ఠంగా నాలుగు కిలోలు, 8,9తరగతులకు 4.5కిలోలు ఉండాలని నిర్ణయించింది. ఇక పదో తరగతి విద్యార్థులకు 5కిలోల బరువు పుస్తకాలు ఉండేలా చూడాలని స్పష్టమైన ఆదే శాలు జారీచేసింది. అయితే ఈ విషయమై ఇళ్లల్లో, విద్యార్థుల తల్లిదండ్రుల్లో చర్చలు జరుగుతున్న పాఠశాలల్లో దీనిపై ఏ మార్పు కనిపించడం లేదు. చిన్న పిల్లలు సైతం 8-10కిలోల బరువు ఉన్న పిల్లలు బ్యాగులను తగిలించుకుని భారంగా పాఠశాలలకు వెళ్తున్నారు. పాఠశాలలకు ఎంత పేరు ఉంటే అందులో చదివే పిల్లలు అంత ఎక్కువ బరువు మోసుకెళ్తున్నట్లు విద్యావేత్తలు పేర్కొంటు న్నారు. కొన్నిచోట్ల పిల్లలు బరువు మోయ లేకపోతుండడంతో వారిని బడికి పంపించేటప్పుడు, తిరిగి ఇంటికి తీసుకువచ్చేటప్పుడు తల్లిదండ్రులు బ్యాగ్‌లను మోస్తు న్నారు. కాగా మరికొంత మంది ద్విచక్రవాహ నాలపై తమ పిల్లలను వదిలేసి వెళ్తున్నారు.



> పుస్తకాల మోతపై ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. వాటిని పాటిం చాలని ప్రైవేటు విద్యాసంస్థలకు స్పష్టం చేసింది. తమ ఉత్తర్వులు అమలయ్యేలా చూడాలని అధికారులకు పూర్తి స్వేచ్ఛ నిచ్చింది. ఈ విషయమై తల్లి దండ్రులు కూడా చొరవ చూపాలని కోరింది. కానీ, వాటిని అమలు చేసే వారు కనిపించడం లేదు. అవస రమున్నా... లేకున్నా.. కిలోల కొద్దీ పుస్తకాలు ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు ఇప్పటికీ మోస్తూనే ఉన్నారు. వారంతా రోజు అధి కారులకు కనిపిస్తున్నా.. తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో తగ్గని మోతతో విద్యార్థులకు భారం తప్పడం లేదు. సాక్షాత్తూ పుస్తకాల మోతపై ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదు.



(చౌటుప్పల్)

ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయాలి



పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల పుస్తకాల బరువు విషయంలో ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చినప్పటికీ ఎక్కడ అమలుకు నోచుకోవడం లేదు. విద్యార్థులు పుస్తకాల మోత బరువుతో ఇబ్బందులు పడడంతోపాటు అనారోగ్యాలకు గురవుతున్నారు. కొన్ని పాఠశాలల్లో ఎంత ఎక్కువ హోంవర్క్ ఇస్తే ఆ పాఠశాల అంత పెద్దదనే భావనలో ఉన్నారు. విద్యార్థుల మోత బరువు స్టేటస్ సింబల్‌గా మారింది. ఇప్పటికైనా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు స్పందించి ప్రభుత్వ మార్గద ర్శకాలు పాటించాలి.

- బాతరాజు సత్యం, విద్యార్థి తండ్రి

ప్రభుత్వ ఉత్తర్వుల ఆలస్యంతో సమస్య

పుస్తకాల బరువు తగ్గించాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు బాగున్న విద్యా సంవత్సరం ప్రారంభమైన ఒకటినర నెలల తర్వాత ఉత్తర్వులి వ్వడంతో ఏమీ చేయలేకపోతున్నట్లు కొంతమంది తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో చర్చించగా ఇప్పటికిప్పుడు పుస్తకాల ధరలు తగ్గించ లేమని, వచ్చే విద్యాసంవత్సరం నుంచి చూదామని చెబుతున్నారని మరికొంత మంది పేర్కొంటున్నారు. అయితే చిన్న వయస్సులో ఎక్కువ బరువులు మోస్తే వెన్నుముకపై అధికభారం పడుతుందని, దీర్ఘకాలంలో దుష్ప్రభావాలు పడుతాయని వైద్యులు హెచ్చరి స్తున్నారు. వెన్నునొప్పి, గూని వంటి రోగాలు వచ్చే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. వీలైనంత త్వరగా బరు వును తగ్గిస్తే మంచిదని సూచిస్తున్నారు.



ముర్రుపాలే అమృతం

"ప్రతి శిశువుకు ప్రకృతి అందించే అమూల్య సంపద తల్లిపాలు. బిడ్డకు తల్లి పాలు అమృతంతో సమానం. ప్రేమానురాగాలతో బిడ్డకు తల్లి పాలుపట్టిస్తే జీవితాంతం ఆరోగ్యంగా మనుగడ సాగిస్తారు. శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో, వజ్ర సమానమైన రోగ నిరోదక శక్తిని పొందాలంటే తల్లి పాలు కీలకం. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పడితే తల్లితోపాటు బిడ్డకు ఆరోగ్యకరం. ఎన్నోరకాల వ్యాధుల నివారణకు దోహదం చేస్తుంది."

(నల్లగొండఅర్బన్/నిడమనూరు)

- అమ్మపాలతో తల్లీబిడ్డకు ఎంతో ఆరోగ్యం
- అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు
- తల్లి పాల విశిష్టతపై ప్రచారం
- నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

తల్లిపాలపై సరైన అవగాహన లేకపోవడంతో 60శాతం పిల్లలు రక్తహీనతకు గురవుతున్నారు. 56శాతం శిశు మరణాలు సంభవిస్తున్నాయి. ఇంతటి విశిష్టత కలిగిన తల్లి పాలను బిడ్డ ఎంత వయస్సు వచ్చేవరకు ఇవ్వాలి. రోజుకు ఎన్నిసార్లు ఇవ్వాలి.. తల్లిపాలు పుష్కలంగా రావాలంటే ఏం తినాలి.. ముర్రుపాలు బిడ్డకు ఎప్పుడు పట్టాలి.. ఇలా అనేక అంశాలపై అందరికీ అవగాహన ఉండకపోవచ్చు. ఆధునిక కాలంలో అమ్మలకు ఇలాంటి విషయాలపై అసలు అవగాహన ఉండకపోవచ్చు. ఇలాంటి విషయాలను తెలియజేస్తూ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతను చాటేందుకు మంగళవారం నుంచి జిల్లాలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించనున్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో కార్యక్రమాలను నిర్వహించేందుకు సన్నద్ధమయ్యారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో గర్భిణులు, బాలింతలకు అవగాహన కలిగించేందుకు ప్రత్యేక తరగతులు, శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. ఆరోగ్య శాఖ సహకారంతో ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను చేపట్టనున్నారు.





తల్లికి ప్రయోజనాలు

తల్లిపాలు శిశువుకే కాకుండా తల్లికి కూడా ఎన్నో ప్రయోజనాలున్నాయి. శిశువుకు పాలివ్వడం వల్ల తల్లి శరీరం తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటుంది. రక్తహీనత నుంచి కాపాడుకుంటుంది. తల్లిపాలు ఇవ్వడం వల్ల అండ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉండే అవకాశాలే ఎక్కువగా ఉంటాయి. స్థనాల్లో పాలు గడ్డలు కట్టకుండా తల్లికి, శిశువు ఆర్యోగ్యానికి ఎంతో మేలు.



తల్లికి బోలెడు లాభాలు

- తల్లులు చనుబాలు ఇవ్వడం వల్ల బిడ్డలకు మాత్రమే కాకుండా తల్లులకు సైతం ఎన్నో లాభాలు ఉన్నాయనే విషయాన్ని తల్లులు గ్రహించాలి. గర్భదారణ తర్వాత రక్తస్రావ ప్రమాదం తగ్గడంతోపాటు త్వరగా కోలుకుంటారు. జీవితాంతం ఆరోగ్యంగా ఉంటారు.
- చనుబాలు ఇచ్చినందు వల్ల ఊబకాయం వచ్చే ప్రమాదం తగ్గుతుంది. గర్భానికి పూర్వం ఉన్న బరువును పొందగలుగుతారు.

తల్లిపాలు పుష్కలంగా రావాలంటే

- గర్భిణీగా ఉన్నప్పటి నుంచే పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి. పాలు, చేపలు, గుడ్లు, వెల్లుల్లి పాయ, పండ్లు, తాజా కూరగాయలు తగిన మోతాదులో తీసుకోవాలి.

ముర్రుపాలే మురిపాలు

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం. పుట్టగానే శిశువుకు ముర్రుపాలు పట్టిస్తే శిశువుకు ఎంతో ఆరోగ్యం. శిశువులు ఆరోగ్యంగా ఎదగా లంటే తల్లిపాలే ప్రధానం. పుట్టిన గంటలోపే శిశువులకు ముర్రుపాలు తాపించా లని, ఇలా చేస్తే శిశువులు అనారోగ్యం బారిన పడకుండా ఉంటారు. పుట్టినప్పటి నుంచి 6నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలి. తల్లిపాల ప్రాధాన్యంపై చాలామందికి తెలియదు. మొదటి ఆరు నెలలు శిశువుకు ఎలాంటి ఇతర ద్రవ పదార్థాలు ఇవ్వకుండా తల్లిపాలనే పట్టాలని వైద్యులు సూచిస్తున్నారు. మంచినీరు కూడా అవసరం లేదు. తల్లి పాలతోనే శిశువుకు సరిపోయే పోషకాలు సమృద్ధిగా ఉండడం వల్ల పిల్లలకు తల్లిపాలే పట్టించాలి. ఇతర డబ్బా పాలు పట్టించడం వల్ల శిశువులకు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. తల్లి శిశువుకు పాలివ్వలేని స్థితిలో ఉన్నప్పుడు సురక్షితమైన పద్ధతిలో పాలు ఇవ్వవచ్చు.



ముర్రుపాలు తప్పనిసరి ఎందుకంటే

- బిడ్డ పుట్టిన మొదటి అరగంట లోపు తల్లులకు వచ్చే పాలను ముర్రు పాలు అంటారు.
- ఇవి ఖచ్చితంగా బిడ్డకు పట్టాల్సిందే. దీనివల్ల రోగ నిరోదకశక్తి పెరగడమే కాకుండా శివువుకు సమతుల్యమైన పోషకాహార పదార్థాలు అందుతాయి. ఇందులో మాంసకృత్తులతో పాటు విటమిన్ ఏ ఉంటుంది.
- ముర్రుపాలు వ్యాధులు రాకుండా శిశువును కాపాడుతాయి.
- శిశువు పేగులను శుభ్రంచేసి మొదటి మలవిసర్జనకు దోహదం చేస్తాయి.
- తల్లులు సహజంగా బిడ్డకు సరిపడా పాలు రావడం లేదని అనుకోవడం అపోహ మాత్రమే.
- ఆరు నెలల వరకు తప్పనిసరిగా బిడ్డకు రోజూ 8నుంచి 10సార్లు పాలివ్వాలి.

బిడ్డకు లాభాలివి

- తల్లిపాలు శిశువుకు సంపూర్ణమైన సంతులిత ఆహారాన్ని అందిస్తాయి.
- శిశువులకు అవసరమయ్యే విటమిన్లు, ప్రొటీన్లు తల్లి పాలలో పుష్కలంగా లభిస్తాయి.
- రక్తహీనత నుంచి కాపాడుతాయి.
- తొలి నెలలో వివిధరకాల అంటు వ్యాధుల నుంచి రక్షిస్తాయి.
- బిడ్డ మనోవికాసానికి తల్లిపాలు ఎంతగానో తోడ్పడతాయి.
- ఎలర్జీ, అస్తమా, డయాబెటిస్ తదితర వ్యాధులు రావు.
- బాల్యం, యవ్వనంలో ఊబకాయం వచ్చే ప్రమాదం తక్కువ.



తెలుగు అకాడమీ స్టడీ మెటీరియల్‌కు 'పేట' వాసి

- గురుకుల మెయిన్స్‌కు స్టడీ మెటీరియల్ సిద్ధం
- 'వృక్షశాస్త్రం' సబ్జెక్టు మెటీరియల్ రూపకర్త సైదులు
- ప్రస్తుతం అనాజిపురం మోడల్‌స్కూల్‌లో బయోలజీ టీచర్‌గా విధులు
- జిల్లా నుంచి ఎంపికైన ఏకైక వ్యక్తి
- చదివింది తెలుగు మీడియం.. రాసింది ఇంగ్లీష్‌లో..


కలెక్టరేట్, సూర్యాపేట : సమాజంలో ప్రతి వ్యక్తిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. దానిని సరైన మార్గంలో ఉపయోగిస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుంది. కానీ, కొందరు వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికితీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారు. మేధావుల మౌనం సమాజానికి హానికరం. మేధావులు ఎక్కడో జన్మించరని, వారంతా సమాజంలోని ప్రజల్లో నుంచి వచ్చేవారని పలువురు తరచూ వారి అభిప్రాయం వెల్లడిస్తుంటారు. అయితే కొంతమంది వ్యక్తులు వారిలో దాగి ఉన్న ప్రతిభకు సానపెట్టి ఏదో ఒకటి సాధించాలని తపన పడుతుంటారు. అదే కోవకు చెందిన ఉపాధ్యాయుడు బండి సైదులుగౌడ్. గరిడేపల్లి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన బండి సైదులుగౌడ్ ప్రస్తుతం పెన్పహాడ్ మండలంలోని అనాజిపురం మోడల్ పాఠశాలల్లో పీజీటీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే తనలోని ప్రతిభకు పదునుపెట్టాడు. ఇటీవల తెలుగు అకాడమి గురుకుల మెయిన్స్ కోసం రూపొందించిన స్టడీమెటీరియల్ బుక్స్‌లో సైదులు ఒక రచయితగా ఎంపికయ్యాడు.

గురుకుల స్టడీ మెటీరియల్‌లో జిల్లా వాసి

తెలుగు అకాడమి గురుకుల మెయిన్స్ కోసం పోటీపడే అభ్యర్థులకోసం పలు సబ్జెక్టుల్లో స్టడీ మెటీరియల్‌ను తయారు చేసింది. అందుకోసం వివిధ జిల్లాల నుంచి పలువురు ఉపాధ్యాయులను ఎంపిక చేసింది. అందులో సూర్యాపేట జిల్లావాసి సైదులుగౌడ్ 'వృక్షశాస్త్రం' సబ్జెక్టును రూపొందించడానికి ఎంపికయ్యాడు.

గురుకుల మెయిన్స్‌కు స్టడీ మెటీరియల్ సిద్ధం

గతంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉండేది కాదు. దీంతో ఎంతో మంది అభ్యర్థులు ప్రైవేట్ సంస్థలు రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను ఆశ్రయించేవారు. దీంతో తెలుగు అకాడమి అభ్యర్థుల సౌకర్యార్థం వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకోసం స్టడీ మెటిరియల్‌ను రూపొందిస్తుంది. అందులో భాగంగా ఇటీ వల ప్రభుత్వం నిర్వహించిన గురుకుల మెయిన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థులకోసం తెలుగు అకాడమి వివిధ సబ్జెక్టులకు సంబంధించిన స్టడి మెటీరియల్‌ను రూపొందించింది. అనం తరం వాటిని మార్కెట్‌లోకి విడుదల చేయడం జరిగింది. దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో మేలు చేకూరింది. ఈ మెటీరియల్‌ను సులభంగా, సరళ పదాలతో అర్థమయ్యే రీతిలో రూపొందించడంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా చాలా సులభంగా చదువుకోవడానికి అవకాశం కలిగింది. వీటి ధర కూడా తక్కువగా ఉంటుంది.



చదివింది తెలుగు మీడియం

ప్రతిభకు మీడియం అడ్డంకి కాదని నిరూపించాడు సైదులు. ఇటీవల గురుకుల పాఠశాలల టీచర్స్ ఎంపికకోసం తెలుగు అకాడమి రూపొందించిన స్టడీ మెటీరియల్ రచయితగా సైదులుగౌడ్ ఎంపికే ఒక ఉదాహరణ. ఎందుకంటే సైదులు ప్రాథమిక స్థాయి నుంచి పీజీ వరకు తెలుగు మీడియంలో చదివాడు. కానీ, 'వృక్షశాస్త్రం' సబ్జెక్టులో మెటీరియల్ ఇంగ్లీష్‌లో రాశాడు. చదివింది తెలుగు మీడియం అయినప్పటికీ తనలో దాగిఉన్న ప్రతిభను వెలికితీసి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఆంగ్లభాషలో స్టడీమెటీరియల్‌ను అందించాడు.



ప్రభుత్వ తిరస్కారమే ఆంగ్లంపై పట్టు

గతంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల ఎంపికకోసం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లో కేవలం ఆంగ్లభాషలో విద్యనభ్యసించిన అభ్యర్థులు మాత్రమే అర్హులుగా ప్రకటించడం జరిగింది. దీంతో తెలుగు మీడియంలో చదివినంత మాత్రాన ఆంగ్లంలో పట్టులేదనుకోవడం అపోహ మాత్రమేనని సైదులు నిరూపించాడు. తెలుగు భాషలో చదివిన వారిని ఆనాడు ప్రభుత్వం మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల ఎంపిక పరీక్షకు అనర్హులుగా ప్రకటించింది. దీనిపై కోర్టు ఉత్తర్వుల ద్వారా పరీక్ష రాశారు తెలుగు మీడియం అభ్యర్థులు. కానీ, పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలో మొదటి, రెండవ ర్యాంకులు తెలుగు మీడియం అభ్యర్థులు సాధించారు. అందులో సైదులు రెండో ర్యాంకు సాధించాడు. ఆనాటి నుంచి ఆంగ్లంలో పట్టు సాధించాలని తపన పూనాడు. దీంతో ఆంగ్లంలో రాణిస్తూ ప్రస్తుతం బొటనీలో అనేక వ్యాసాలను ఆంగ్లంలో రాశాడు.

కష్టపడితే ఫలితాలు వస్తాయి



ప్రతి వ్యక్తి కష్టపడితే ఫలితాలు సాధించవచ్చు. ఏదైనా రంగంలో రాణించాలనుకుంటే దానిపై దృష్టి సారించాలి. ఒకవైపు ఉద్యోగం చేస్తూనే తెలుగు అకాడమీకి స్టడీ మెటీరియల్‌ను అందించా. భవిష్యత్‌లో జీవశాస్త్ర భోధనా పద్దతులపై పుస్తకం రాయనున్నా. నిరుద్యోగ యువత ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.

- బండి సైదులుగౌడ్, మోడల్ స్కూల్, ఉపాధ్యాయుడు

At present member nations of NATO?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. ICC Women's Cricket World Cup 2017 won by…
1) England 2) India
3) South Africa 4) Australia

2. 105th Indian Science Congress 2018 to be held in
1) Osmania University, Hyderabad
2) S.V.University, Tirupati
3) University of Mysore, Mysore
4) University of Mumbai, Mumbai

3. Find the wrong pair?
1) National Voters Day : January 25
2) National Science Day : February 28
3) National Mathematics Day : March 22
4) National Civil Services Day : April 21

4. Name the largest economy in the European Union (EU)?
1) United Kingdom 2) France
3) Germany 4) None of these

5. Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?
1) Ministry of Home Affairs
2) Ministry of Law and Justice
3) Ministry of Women and Child Development
4) Ministry of Human Resource Development

6. The United Nations declared 2017 as…..
1) International Year of Family Farming
2) International Year of Soils
3) International Year of Pulses
4) International Year of Sustainable Tourism for Development

7. Nobel Prizes are awarded every year in …..
1) 5 categories 2) 6 categories
3) 7 categories 4) 8 categories

8. Find the Indirect Tax?
1) Income Tax 2) Corporate Tax
3) Gift Tax 4) Goods and Service Tax

9. National Democratic Alliance (NDA) was founded in
1) 1998 2) 1999 3) 2000 4) None of these

10. At present member nations of NATO?
1) 27 2) 28 3) 29 4) None of these

11. Who is associated with Bachpan Bachao Andolan?
1) Medha Patkar 2) Anna Hazare
3) Baba Amte 4) Kailash Satyarthi

12. Income Tax Day observed every year in India on…..
1) June 29 2) July 24
3) August 29 4) September 15

13. Which country has recently declared total independence from IMF and World Bank (WB)?
1) North Korea 2) South Korea
3) Bolivia 4) Myanmar

14. Who is Takehiko Nakao?
1) The President of New Development Bank
2) The President of Asian Development Bank
3) The President of World Bank
4) The President of Asian Infrastructure Investment Bank

15. Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?
1) Harmanpreet Kaur 2) Poonam Raut
3) Rajeshwari Gayakwad
4) Mithali Raj

16. Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to
1) Mauritius 2) Trinidad and Tobago
3) Jamaica 4) Panama

17. Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..
1) 24 July 2017 2) 25 July 2017
3) 26 July 2017 4) 27 July 2017

18. Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?
1) Veerappa Moily 2) Shashi Tharoor
3) Ashwani Kumar 4) None of these

19. Rahul Chaudhari is associated with which sport?
1) Billiards 2) Hockey
3) Shooting 4) Kabaddi

20. Who among the following person is NOT associated with BRICS countries?
1) Mauricio Macri 2) Vladimir Putin
3) Jacob Zuma 4) Xi Jinping

21. Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?
1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by defeating Stan Wawrinka (Switzerland).
3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
4) All of the above

FOR ALL COMPETITIVE EXAMS

22. Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?



1) Amitabh Bachchan
2) Shah Rukh Khan
3) Priyanka Chopra 4) None of these

23. Match the following?

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. Shikha Sharma is the MD & CEO of……
1) Kotak Mahindra 2) AXIS Bank
3) HDFC Bank 4) ICICI Bank

25. The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...
1) Arvind Subramanian
2) Arvind Panagariya
3) Ajit Kumar Doval
4) Nand Kishore Singh (N. K. Singh)

26. The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..
1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July

27. The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..
1) New Delhi 2) Mumbai
3) Chennai 4) Hyderabad

28. Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..
1) Bahujan Samaj Party (BSP)
2) Samajwadi Party (SP)
3) Nationalist Congress Party (NCP)
4) All India Trinamool Congress (AITC)

29. The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..
1) World Trade Organisation (WTO)
2) World Economic Forum (WEF)
3) International Monetary Fund (IMF)
4) Organisation for Economic Co-operation and Development (OECD)

30. Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?
1) FICCI 2) FIPO
3) FSSAI 4) None of these

31. Which of these are payment banks in India?
1) Airtel Payments Bank
2) Paytm Payments Bank
3) India Post Payments Bank
4) All of the above

32. Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..
1) New Delhi 2) Mumbai
3) Bengaluru 4) Hyderabad

33. What is the 'Malabar Exercise 2017'?
1) It is the naval exercise amongst USA, UK and India.
2) It is the naval exercise amongst Russia, Japan and India.
3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
4) It is the naval exercise amongst USA, India and Japan.

34. Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)
1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan

35. Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………
1) WTO 2) WHO 3) ILO 4) WEF

36. Find the correct statement?
1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
4) All of the above

37. Name the trophies/Cups which are associated with Tennis?
1) Davis Cup 2) Hopman Cup
3) Fed Cup 4) All of the above

38. The current Central Vigilance Commissioner of India?
1) K.K.Venugopal 2) K.V.Chowdary
3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

1) 1 2) 1 3) 3 4) 3 5) 3
6) 4 7) 2 8) 4 9) 1 10) 3
11) 4 12) 2 13) 3 14) 2 15) 4 16) 4 17) 2
18) 3 19)4 20) 1 21) 4 22) 3 23) 4 24) 2
25) 4 26) 3 27) 4 28) 1 29) 3 30) 3 31) 4
32) 1 33) 4 34) 1 35) 2 36) 4 37) 4 38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 382
పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్‌మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 29 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2
అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: రెండేళ్ల ఐటిఐ అభ్యర్థులకు నెలకు రూ.5148 కాగా ఏడాది ఐటిఐ కోర్సు చేసిన అభ్యర్థులకు రూ.4576
ఎంపిక: రాత పరీక్ష ద్వారా
రాత పరీక్ష: సెప్టెంబరు 10న
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 19
చిరునామా: Ch Mgr.(HR)R&E, Indian Copper Complex, PO- Moubhandar - 832103, East Singhbhum, Jharkhand
వెబ్‌సైట్: www.hindustancopper.com

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్)- **ఆఫీస్ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అడ్మినిస్ట్రేషన్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 21 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.21,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటరాక్షన్/ డిస్కషన్ ద్వారా
పరీక్షల వివరాలు: జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ రైటింగ్ అంశాలకు సంబంధించి రాత పరీక్ష ఉంటుంది. స్కిల్ టెస్ట్‌లో వర్డ్, ఎక్సెల్& పవర్ పాయింట్ అంశాలమీద కంప్యూటర్ నాలెడ్జ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ఉంటాయి.
దరఖాస్తు ఫీజు: 300
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 18
చిరునామా: Assistant General Manager (HR), Corporate Office , BECIL Bhawan, c - 56/ A-17, Sector - 62, Noida 201307
వెబ్‌సైట్: www.becil.com

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

ఉష్ణం

1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు

4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వాక్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్‌నికో

5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. కింది వానిలో సరైన దానిని గుర్తించండి
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\,^0C \leq 1\,^0F$ డి) $1^0C \geq 1\,^0F$

7. ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2

8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటీగ్రేడ్స్‌లో
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. బాహ్య పీడనం పెరిగితే
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి


10. విశిష్టోష్ణం---------- పై ఆధారపడుతుంది
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. α, β, γ మధ్య సంబంధం?
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1

12. పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్కాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. అధమ ఉష్ణ శోషకాలు?
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరిమీటర్ డి) రేడియో మైకోర మీటర్

16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం

17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C

18. మానవ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి

19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$

20. $10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?
ఎ) తెల్ల ఫాస్ఫరస్ బి) ఎర్ర ఫాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను

13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం

24. ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?
ఎ) ఆల్టిమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సా మీటర్

25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. నీటి విశిష్టోష్ణం --------- $cal/gr^\circ C$
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?
ఎ) $du = dq + dw$ బి) $dw = dq + dv$
సి) $dq = du + pdv$ డి) $dw = dq + pdv$

31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?
ఎ) $0^\circ C$ బి) $32^\circ C$ సి) $-40^\circ C$ డి) $40^\circ F$

33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?
ఎ) $0^\circ C$ బి) $273^\circ C$ సి) $-273^\circ C$ డి) $546^\circ C$

34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. $pv = nRT$ సమీకరణంలో n అనేది?
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. టార్ అనేది దేని ప్రమాణం?
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నౌలి డి) క్లాసియస్

43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం

44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్

46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్

49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిడే సి) దేవార్ డి) కపిట్జా

50. సీబెక్ ప్రభావానికి విపర్యం?
ఎ) ఓమ్ నియమం బి) కిర్కాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

1) బి	9) ఎ	17) బి	25) సి	34) బి	43) ఎ
2) సి	10) ఎ	18) డి	26) సి	35) బి	44) బి
3) ఎ	11) బి	19) బి	27) ఎ	36) ఎ	45) బి
4) బి	12) సి	20) సి	28) ఎ	37) సి	46) సి
5) డి	13) డి	21) ఎ	29) సి	38) బి	47) సి
6) బి	14) ఎ	22) బి	30) సి	39) బి	48) బి
7) సి	15) సి	23) ఎ	31) బి	40) ఎ	49) సి
8) బి	16) సి	24) డి	32) సి	41) సి	50) సి
			33) సి	42) సి	

అడ్మిషన్స్



బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటి: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్‌ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్‌ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info





చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్ఎమ్ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

* * *

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'

- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మెసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేక పోతున్నాను'

- క్రిష్ చెంగప్ప

నవ్వుల్ నవ్వుల్



మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తారట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.

నిరంజన్ : అలా ఎందుకు రా?

మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!

నిరంజన్ : !!!!!!!!!!!!!

ఔనా !



ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తారనేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయకపోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.

మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.

చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ ఉరుకులో లేను

మరువులో ఉన్నా గానీ మెరుపులో లేను

గాయంలో ఉన్నా గానీ గానంలో లేను


అయితే ఇంతకీ నేనెవరో చెప్పగలరా?

పదవినోదం

ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

1. మంచు			W
2. తక్కువ			W
3. విల్లు			W
4. ఆవు			W
5. వరుస			W

బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ▸ ....
2. జబులు ▸ ....
3. వుకొలు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి


1. CWRO ▸ ....
2. CERA ▸ ....
3. DWIN ▸ ....

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

దారి కనుక్కోండి




చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND
జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్

భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
BVK MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

రాధికా - వరంగల్
నర్తకి ఎ/సి - ఖమ్మం
రాజా డీలక్స్ - కరీంనగర్
అశోకా - నిజామాబాద్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
తేజా మ్యాక్స్ - సూర్యాపేట్
కృష్ణ ప్రియ ఎ/సి - కోదాడ
శ్రీనివాస - సిద్దిపేట
మరియు మీ అభిమాన థియేటర్లలో

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
BVK MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శాంతి 70 ఎంఎం ఎ/సి నారాయణగూడ

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట

LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం
సాయిరంగా ఎ/సి - మియాపూర్
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం
నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ
కళ్యాణి 70 ఎంఎం ఎ/సి - బోయిన్‌పల్లి
సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్
శ్రీరామా ఎ/సి - బహుదుర్‌పురం
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
భుజంగా 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల
జ్యోతి 70 ఎ/సి - ఐడిఎ బొల్లారం
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు
శారాదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర
వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ

వెంకటరామా - వరంగల్
సుందర్ మ్యాక్స్- ఖమ్మం
తిరుమల - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ
నటరాజ్ - ఆదిలాబాద్
సాగర్ ఎ/సి - మెదక్
విజయ - హన్మకొండ
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ

వెంకటేశ్వర - తొర్రూర్
నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి
సూర్యా కళామందిర్ - నెక్కొండ
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సీతారామా - ఇల్లందు
వాసవి ఎ/సి - వైరా

శివం 70 ఎ/సి - సారపాక
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
లక్ష్మి 70 ఎ/సి - సిరిసిల్లా
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి

కృష్ణా ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి- నారాయణపేట్
రాఘవేంద్ర - దేవరకద్ర

పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి - నారాయణపేట్
వెంకటరమణ - మక్తాల్
వెంకటేశ్వర - వనపర్తి
నవరంగ్ - గద్వాల్
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
రాఘవ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట

ఓంకార్ - భువనగిరి
సాయికృష్ణ - కోదాడ
అంజిరెడ్డి - చౌటుప్పల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70 ఎ/సి - మాల్
తారా సినీమాస్ - మోత్కుర్
వెంకటేశ్వర - వలిగొండ
మయూరి - మంచిర్యాల

తిరుమల కాంప్లెక్స్ - సిసిసి నస్‌పూర్
సితారా - సంగారెడ్డి
వెంకటేశ్వర - సిద్దిపేట
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
చంద్రా ఎ/సి - తాండూర్
సందీప్ - గంగావతి
మరియు మీ అభిమాన థియేటర్లలో

SUPER HIT నేడే చూడండి



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.15,1.00,5.30,8.00,10.45

PVR INORBIT MALL 10.05,12.55,4.10,7.25,10.40

PVR RK COMPLEX 10.00,1.05,7.20,11.00

PVR CENTRAL MALL 10.30,1.05,4.10,7.25,10.40

PVR FROUM MALL 10.00,11.35,1.15,4.30,7.45,11.00

INOX GVK 10.00,1.55,4.25,7.40,10.00

INOX 10.35,1.45,6.55,10.10

Cinemas AMEERPET 10.00,1.20,7.30,10.40

Cinemas SHAMEERPET 10.00,1.20,7.30,10.40

Cinépolis KUKATPALLY - కూకట్‌పల్లి 11.00,1.20,4.40,7.20,10.45

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 10.00,1.10,4.20,7.40,10.50

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,2.00,4.30,7.50,10.30

TIVOLI SECUNDERABAD 10.50,1.50,4.50,10.20

Cine Planet - కొంపల్లి 10.20,1.25,4.30,7.25

MIRAJ ఎ/సి - 10.00,1.10,7.40,10.30

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.15,9.00

ASIAN CINE SQUARE - ఉప్పల్ 10.30,1.20,4.30,7.10,10.30

ASIAN CINEPRIDE మూసాపేట్ 11.00,2.15,6.00,9.30

ASIAN MULTIPLEX - కూకట్‌పల్లి 10.30,1.30,4.20,7.25,10.30

ASIAN CINEMAS అత్తాపూర్ 10.30,1.35,4.30,7.35,10.40

ASIAN RADHIKA - కాప్రా 10.30,1.30,4.35,7.25,10.45

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.00

Cinetown MIYAPUR ఎ/సి - మియాపూర్ 11.00,6.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN SHAH SHAHENSHAH చింతల్ 11.15,2.30,6.15,9.30

ASIAN CINEMAS హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40

GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30

ఎస్2 సినిమాస్ - వరంగల్

SVC Cinemas మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

తారకరామ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంతోష్ ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీలత ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళా ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి మూవిమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00

శ్రీరామా - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శారద ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 12.00,3.00,7.00,10.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
కృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC కృష్ణ కళామందిర్ - జనగాం | SVC శ్రీతిరుమల ఎ/సి - ఖమ్మం

Dolby Atmos Sound System

వరంగల్

జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
శాంభవి - కాజిపేట
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
ఆనంద్ - భుపాలపల్లి
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్
శాంతి ఎ/సి - మర్రిపెడ
లక్ష్మి - స్టేషన్ ఘన్‌పూర్
తిరుమల - ములుగు
శ్రీ లక్ష్మి ఎ/సి - డోర్నకల్
సూర్య కళామందిర్ - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
నారాయణ - హసన్‌పర్తి
మోహన్ - కేసముద్రం
భారతీయ - వర్ధన్నపేట
మెహర్‌రంగ - పసర
అన్నపూర్ణ - చెల్పూర్
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్
బాలాజీ ఎ/సి - చేర్యాల

ఖమ్మం

పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస - మధిర
వాసవి 70 ఎ/సి - వైరా
శివం ఎ/సి - సారపాక
బాలాజీ ఎ/సి - దమ్మపేట
శ్రీదుర్గా ఎ/సి - బోనకల్
లక్ష్మీనరసింహా - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం
వెంకటలక్ష్మి ఎ/సి - చెర్ల
సాయిసుమన్ - ఆశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్

సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
శారదా కళామందిర్ - కమలాపూర్
శివరామకృష్ణ - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్

దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట
శ్రీనివాస ఎ/సి - భీంగల్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
భువనేశ్వర్ ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - మక్తాల్
రాఘవేంద్ర - దేవరకద్ర
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
సత్యనారాయణ - మద్దూరు
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - ఆమన్‌గల్
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ

వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబ - హుజూర్‌నగర్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి 70 ఎ/సి - మాల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
వెంకటరమణ - నేరేడుచర్ల
తారా సినిమా - మోత్కూరు
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్

నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
కమల ఎ/సి - భైంసా

మెదక్

గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
దేవి సిసి - నర్సాపూర్
సంతోష్ - రామయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి

శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్

పూర్ణిమ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
అపర్ణ ఎ/సి - మాన్వి
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్
లక్ష్మి 70 ఎ/సి - కర్తగి
సవిత - దేశాయ్‌క్యాంప్
భారత్ ఎ/సి - దేవదుర్గ
విజయ ఎ/సి - మస్కి
శ్రీలక్ష్మి ఎ/సి - కొప్పల్

'నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలి'

దామరచర్ల : బీసీలకు చట్టసభలో 50 శాతం రిజర్వేషన్‌ను కల్పించాలని కోరుతూ ఆగస్టు 6 నుంచి 9 వరకు పార్లమెంట్ ఎదుట జరిగే నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జాజుల లింగయ్యగౌడ్ కోరారు. సోమవారం మండలకేంద్రంలో నిరసన ప్రదర్శన, ఛలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఏడు దశాబ్దాలుగా బీసీల అభివృద్ధిలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, కాకునూరి రామకృష్ణగౌడ్, కొండారపు శ్రీనివాస్, అంజయ్య, విజయ్, సురేష్, ఎల్లయ్య, రాజు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి : ఎన్ఎస్‌యూఐ

వేములపల్లి: పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకుడు బొంగర్ల వినోద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని శెట్టిపాలెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని తిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో నీటి సరఫరా సరిగా లేకపోవడంతో పాఠశాల ఆవరణంలోని మరుగుదొడ్లు నిరుపయోగంగా మారడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో వీరస్వామి, పుట్టల శివసాయి, పగడాల పవన్, హరికృష్ణ, రవి, మనోజ్ పాల్గొన్నారు.

'పూసల కులస్తులకు డబుల్‌బెడ్ రూం పథకం వర్తింపచేయాలి'

హాలియా: పూసల కులస్తులకు డబుల్‌బెడ్‌రూం పథకం వర్తింపచేయాలి ఆసంఘ జిల్లా అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాలియాలో సోమవారం ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటలు చెబుతూ రెండేళ్లుగా బీసీ సంక్షేమ నిధులను విడుదల చేయకుండా జాప్యం చేస్తుందని విమర్శించారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పొదిల రాము, ప్రధాన కార్యదర్శిగా పోలేపల్లి శేఖర్, కోశాధికారిగా పొదిల గోవింద్, ఉపాధ్యాక్షులుగా రమణమ్మ, ప్రవీణ్, శ్రీను, సైదులు, కంచుకొమ్ముల సైదులు వీరితో పాటు మరో 26 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పొదిలి కృష్ణ, పసుపులేటి అంజిబాబు, కోటేశ్వర్‌రావు, నారాయణ, ఆంజనేయులు, ఏడుకొండలు, రామయ్య, రాము, శేఖర్, గోవిందు పాల్గొన్నారు.

పట్టాలు ఇవ్వాలని తహసీల్దార్‌కు వినతి

తిరుమలగిరి(సాగర్): మండల పరిధిలోని కోనేటిపురం శివారులో గల సర్వే నెంబర్ 135లో సేద్యం చేసుకుంటున్న గిరిజన రైతులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సోమవారం సంబంధిత రైతులు తహసీల్దార్ ఎడ్ల వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రెవిన్యూ అధికారుల పర్యవేక్షణలో క్షేత్ర స్థాయి పరిశీలన చేసి న్యాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆంగోతు పకీరానాయక్, బాలునాయక్, బన్నీ, మంగ్తా, మోతీ, బోడా తదితరులు పాల్గొన్నారు.

అయిదో రోజుకు ఎమ్మార్పీఎస్ రిలే నిరహార దీక్ష

పెద్దవూర: ఎమ్మార్పీఎస్ రిలేనిరహారదీక్షలో ఐదోరోజు చలకుర్తి గ్రామశాఖ సభ్యులు, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణబిల్లు ప్రవేశ పెట్టిచట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తరిపెద నాగయ్యమాదిగ, కె.నాగార్జున, సైదులు, నరెంధర్, పెద్దులు, మైబు, నాగయ్య, శివ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపులేని విద్యాసంస్థలను మూసివేయాలి

మిర్యాలగూడ టౌన్: గుర్తింపులేని విద్యాసంస్థలను మూసివేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పరంగి రాము, ధీరావత్ లింగానాయక్ అన్నారు. సోమవారం సీపీఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో కేజీటుపీజీ ఉచిత విద్యను అందిస్తామన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ దిశగా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అరకొరగా ఏర్పాటు చేసిన గురుకులాలతో విద్యార్థులు ఇబ్బందులకు గురివుతున్నారన్నారు. విద్యాప్రమాణాలు పక్కన పెట్టి పర్మీషన్ లేకుండా విద్యాసంస్థలు నిర్వహిస్తున్న యాజమాన్యాలపై ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా పోయిందన్నారు. పాఠశాలల గుర్తింపుపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.

● బస్సు యాత్రను విజయవంతం చేయాలి

ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పరంగిరాము పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మిడతపల్లి సైదులు, దామర సైదులు, దేవరకొండ చంద్రగిరి, గోగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

'అపోహాలు వీడి జీఎస్టీలోకి మారాలి'

మిర్యాలగూడ: కేంద్ర ప్రభుత్వం దీర్ఘకాలికంగా కసరత్తు చేసి ఒకే దేశం, ఒకే పన్ను విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చేదానిలో భాగంగానే జీఎస్టీని ప్రవేశ పెట్టింది. జీఎస్టీపై వ్యాపారులకు, సామాన్యులకు అనేక అపోహాలు ఉన్నాయి. వాటన్నింటిని పక్కనబెట్టి వ్యాపారులు జీఎస్టీలోకి మారి ప్రభుత్వానికి సహకరించాలని ఆడిట్ శాఖ అధికారులు శ్రీలత, రామలక్ష్మయ్య అన్నారు. సోమవారం స్థానిక అతిధి ఫంక్షన్‌హాల్‌లో వ్యాపారులు, వినియోగదారులు, అకౌంటెంట్లకు జరిగిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ప్రతి వ్యాపారి వ్యాట్ నుంచి జీఎస్టీలోకి మారాలని సూచించారు. వ్యాపారులందరికి ప్రొఫెషనల్ ఐడీలను జారీ చేయడం జరుగుతుందన్నారు. జీఎస్టీలోకి మారిన వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని పాదర్శకమైన వ్యాపార లావాదేవీలను కొనసాగించే అవకాశం ఉంటుందన్నారు. జీఎస్టీ కారణంగా బహిరంగ మార్కెట్లో వస్తువుల ధరలు తగ్గుతాయన్నారు. వస్తు విక్రయాలతో వ్యాపారులపై పన్నుభారం పడదన్నారు. బహిరంగ మార్కెట్లో ప్రజలు తమకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేసే క్రమంలో వినియోగదారులు పరోక్షంగా పన్ను చెల్లిస్తారని స్పష్టం చేశారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యాపారులు వినియోగించుకుని జీఎస్టీతో సులభంగా పన్నులు చెల్లించవచ్చని వివరించారు. అనంతరం వ్యాపారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక సీటీవో మస్తాన్‌వలీ, ఏసీటీవో నరేష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవి, కోటిరెడ్డి, సైదయ్య, వ్యాపారులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఆడిట్ అధికారిని శ్రీలత

ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించాలి: ఆర్డీవో



ఆర్డీవోకు వినతిపత్రంఅందజేస్తున్న సీఐటీయు నాయకులు

మిర్యాలగూడ: ప్రజా సమస్యలు ఎక్కడికక్కడే పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులకు ఆర్డీవో కిషన్‌రావు సూచించారు. గ్రీవేన్స్‌డే సందర్భంగా సోమవారం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుసమగ్ర సర్వే నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. హరితహారం కార్యక్రమ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

● సీఐటీయూ ఆద్వర్యంలో వినతి

సివిల్ సప్లై హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయు ఆధ్వర్యంలో ఆర్డీవో కిషన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి మహమ్మద్ బిన్ సయ్యద్ మాట్లాడుతూ ఆహారభద్రతా పథకంలో నిత్యావసర వస్తువుల పంపిణీని ప్రభుత్వం తగ్గిస్తూ ఉండడంతో సివిల్ సప్లై హమాలి కార్మికులకు దినసరి కూలి అందడం లేదన్నారు. ఈ విషయమై కార్మికులు గోదాం ఎదుట మూడు రోజులు నిరసన కార్యక్రమాలు చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రాలేదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మల్లు గౌతమ్‌రెడ్డి, సత్యనారాయణరావు, కార్మికులు, కరీమ్, శంకర్, పుల్లయ్య, సైదులు, ఈదయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించాలని ఉపాధి కూలీల ధర్నా

నిడమనూరు: మండల పరిధిలోని వేంపాడ్‌గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ నారబోయిన రమణను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఉపాధి కూలీలతో పాటు గ్రామస్థులు సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కూలీలు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ కూలీలకు ఉపాధి కల్పించకుండా అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తక్షణమే ఆమెను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో ఇందిర అక్కడికి వచ్చి ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ, తొలగించే వరకు కదిలేదిలేదంటూ కూలీలు అక్కడే భీష్మించుకు కూర్చున్నారు. దీంతో ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపిన ఎంపీడీవో ఫీల్డ్ అసిస్టెంట్‌ను పీడీ సస్పెండ్ చేస్తున్నట్లు తెలిసిందని, ఉత్తర్వులు రాగానే విధుల నుంచి తొలగిస్తామని చెప్పడంతో కూలీలు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఉపాధి కూలీలు

టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

హాలియా: నియోజకవర్గ పరిధిలోని ఇంటర్, డిగ్రీ కళాశాలలో టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు టీఆర్ఎస్‌వీ నాయకులు దుబ్బ శివాజీ, రావులపాటి ఎల్లయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో రాయనబోయిన రామలింగయ్యాయాదవ్, అజ్జు, దుబ్బ మహేష్, శేఖర్, రవి, గోవర్దన్ పాల్గొన్నారు.

త్రిపురారం: మండలంలో టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి శాంతినికేతన్ కళాశాల విద్యార్థులకు సభ్యత్వాలను అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, సురేష్, జాగృతి కన్వీనర్ నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని పలు కళాశాలల్లో సోమవారం సభ్యత్వ నమోదును టీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ. షోయబ్ ప్రారంభించారు. కార్యక్రమంలో బాబా, కిరణ్, శ్రీనాథ్, మహేష్, ఎంకే నాయుడు, రెహామాన్, మౌనిక, సుష్మిత, విజయ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తిరుమలగిరి(సాగర్): మండలంలోని రాజవరం వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టు కున్నట్లు ఎస్ఐ కుర్మయ్య తెలిపారు. వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం రాజవరం వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారంపై అక్కడికి వెళ్లిన పోలీసులను చూసి వాగులో టీఎస్ 05 యువీ 5485 నెంబర్ గల ట్రాక్టర్‌ను వదిలేసి పారిపోగా అట్టి వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సంబంధింత ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎదురెదురుగా వస్తున్న ట్యాంకర్, లారీ ఢీ



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన వాహనాల ముందు భాగాలు

పెద్దవూర: మండల కేంద్రం సమీపంలోని నారయ్యబండ వద్ద ఉన్న మూలమలుపు వద్ద ఎదురెదురుగా వస్తున్న ఆయిల్ ట్యాంకర్, లారీ ఆదివారం అర్ధరాత్రి ఢీ కొనడంతో రెండు వాహనాల ముందు భాగాలు ధ్వసమయ్యాయి. లారీ డ్రైవర్లకు స్వల్పగాయాలు కావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు. హైదరాబాద్ వైపు నుంచి అతివేగంతో ట్యాంకర్ రావడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలుపుతున్నారు. ఈ విషయమై ఎలాంటి కేసు నమోదు కాలేదని సమాచారం.

'వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి'

శాలిగౌరారం: ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నందున గ్రామాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు అంబటి చిరంజీవి, కార్యదర్శి ఆలకుంట్ల సైదులు కోరారు. పీవైఎల్ ఆధ్వర్యంలో సోమవారం శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి వెంకన్నకు వినతిపత్రం అందజేశారు. అన్ని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లను అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తూర్పాటి వెంకన్న, అంబటి శ్రీకాంత్, అనిల్, నర్సయ్య, ప్రేమకుమార్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై రంధ్రాలు.. పొంచి ఉన్న ప్రమాదాలు



పావురాలగూడెంలో రోడ్డులో రంధ్రం, శిథిలమైన రోడ్డు

శాలిగౌరారం: మండలంలోని పలు గ్రామాల రోడ్లలో మధ్యలో రంధ్రాలు పడి ప్రమాదభరితంగా మారాయి. దగ్గరగా వచ్చే వరకు రంధ్రాలు కనిపించక వాహనదారులు వాటిలోపడి గాయాలపాలవుతున్నారు. ముఖ్యంగా మండలంలో ఆర్అండ్‌బీ రోడ్లు అధ్వానంగా మారాయి. రోడ్లపై వెళ్లాలంటే వాహన చోదకులు భయపడుతున్నారు. మండలంలోని పావురాలగూడెం నుంచి ఊట్కూరుకు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. ఈ రోడ్డులో ఆంజనేయస్వామి గుడి వద్ద కల్వర్టు మధ్యలో రంధ్రం పడి ప్రమాదకరంగా ఉంది. భారీ వాహనాలు వెళితే ఈ కల్వర్టు కూలిపోయే ప్రమాదముంది. రంధ్రం పడి వారం రోజులవుతున్నా దానిని పూడ్చడం లేదు. మిషన్ కాకతీయ పనుల్లో భాగంగా రోడ్డు పక్కనే గుంతలు తీయడంతో రోడ్డంతా కుంగిపోయింది. ఆకారం వెళ్లే రోడ్డు కూడా పూర్తిగా దెబ్బతింది. సంబంధిత అధికారులు రోడ్లను పరిశీలించి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

రంధ్రాలు పూడ్చాలి



దగ్గరకు వచ్చే వరకు రంధ్రాలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి వాటిని పూడ్చాలి.

●మెట్టు సురేందర్, ఊట్కూరు

●గోపలాయపల్లిని పంచాయతీగా గుర్తించాలి

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఆవాస గ్రామమైన గోపలాయపల్లిని గ్రామ పంచాయతీగా గుర్తించాలని ఆ గ్రామస్థులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మాజీ సర్పంచ్ నాంపల్లి జనార్దన్, గాలి నర్సింహ్మ అల్లె పరమేశ్, గోసుల భద్రాచలం, యాదయ్యలు ఉన్నారు.

●సమయానికి అనుగుణంగా బస్సులు నడపాలి

నకిరేకల్: కళాశాలల సమయానికి అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడపాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.శాలిగౌరారం మండలం ఇటుకుల పహడ్ గ్రామంలో 80 మంది విద్యార్థులకు బస్సుపాసులు జారీ చేసిన అధికారులు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మల్లం మహేష్ బుస్సు లింగస్వామి, దాసరి శంకర్, తేలు మహేష్, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

●'ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి'

నార్కట్‌పల్లి: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌ఛార్జి బకరం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సోమవారం సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొమ్ము శ్రీను, నల్ల అశోక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

●నీటి శుద్ధికేంద్రం ప్రారంభం

తొండ్లాయి (నార్కట్‌పల్లి): మండలంలోని తొండ్లాయి గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర్లబావి గ్రామంలో ఎంఎల్‌సీ నిధులు రూ.3.50లక్షలతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని తొండ్లాయి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బసిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శనిగరపు రేణుక, ఎంపీటీసీ నరేందర్‌రెడ్డి, ముత్యాలు, దశరథ, వెంకన్న, రమేశ్‌లు పాల్గొన్నారు.

●సర్పంచ్‌ను దూషించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

కట్టంగూరు: కట్టంగూరు గ్రామ పంచాయతీలో జరిగిన వేలం పాటలో దళిత సర్పంచ్‌ను అసభ్య పదజాలంతో దూషించిన 9వ వార్డు మెంబర్ హరిబాబుపై తగిన చర్యలు తీసుకోవాలని ఉప సర్పంచ్ నర్సింగ్ శ్రీను డిమాండ్ చేశారు. కట్టంగూరులో సోమవారం విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో గుండు శేఖర్, మేడి చిన్నబాబు, అయితగోని నరసింహ, నిమ్మనగోటి సైదులు పాల్గొన్నారు.

●ప్రజావాణికి అధికారుల డుమ్మా

కట్టంగూరు: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి పలువురు అధికారులు డుమ్మా కొట్టారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఎంపీపీ కొండా లింగస్వామి, ఎంపీడీఓ యాకూబ్ నాయక్ మాత్రమే హాజరయ్యారు. మిగిలిన అధికారులు లేనందున ఫిర్యాదుదారులు ఇబ్బంది పడ్డారు.

●నేటి నుంచి గీత కార్మికుల ప్రచార జాత

కట్టంగూరు: సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని ఈ నెల 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతాను నిర్వహించనున్నట్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బీమగాని శ్రీనివాసులు తెలిపారు.

●టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా సైదులు



శాలిగౌరారం: టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా వల్లాల గ్రామానికి చెందిన గుండ్లపల్లి సైదులును నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు కూరం లింగయ్య సోమవారం విలేకరులకు తెలిపారు.

●కేతేపల్లి ఏవోగా కల్యాణచక్రవర్తి

కేతేపల్లి: మండల వ్యవసాయ శాఖ అధికారిగా కల్యాణచక్రవర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఏవో కె. మల్లారెడ్డి డిప్యుటేషన్‌పై సంస్థాన్‌నారాయణపురం బదిలీ కావడంతో అక్కడ పని చేస్తున్న కల్యాణచక్రవర్తి బదిలీపై కేతేపల్లికివచ్చారు.

●ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో పెట్టాలి

శాలిగౌరారం: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరం లింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం శాలిగౌరారంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

ఇంటర్వ్యూ



వర్షాలతో రైతులకు లాభం

● ఏవో సన్నిరాజ్, కట్టంగూరు

ఆంధ్రజ్యోతి: ఇటీవల కురిసిన వచ్చిన ముసురుతో రైతులకు లాభమా, నష్టమా?

ఏవో: ఇటీవల కురిసిన వర్షాల వల్ల రైతులకు ఎక్కువ శాతం లాభమే. ఇలాంటి వర్షాలు ఎక్కువగా పడినట్లయితే పత్తిలో వేరు పురుగు ఆశించే అవకాశముంది, దీంతో కోసం కార్బన్ డెజైన్ రెండు గ్రాముల మందును లీటర్ నీటిలో కలిపి చెట్ల మొదళ్లల్లో పోయాలి.

ఆంధ్రజ్యోతి: ఫసల్ బీమా యోజనపై రైతులకు అవగాహన కల్పించారా?

ఏవో: వేసవి కాలంలో మన తెలంగాణ -మన వ్యవసాయంలో గ్రామ సభల ద్వారా అవగాహన కల్పించాం. ఇప్పటికే గ్రామాల్లో ప్రచారం నిర్వహించాం.

ఆంధ్రజ్యోతి: ఈ సీజన్‌లో ఏఏ పంటలు ఎక్కువగా సాగు చేస్తున్నారు?

ఏవో: రైతులు గతంలో కంటే ఈ సీజన్‌లో పత్తిని ఎక్కువగా సాగు చేస్తున్నారు. గత 2వేల హెక్టార్లలో సాగు చేయగా ఈ సీజన్‌లో 2500 హెక్టార్లకు పైగా సాగు చేసే అవకాశముంది.

● కట్టంగూరు

మొక్కలు నాటి సంరక్షించాలి: ఎమ్మెల్యే వీరేశం



నకిరేకల్‌లో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పట్టణంలోని న్యూవిజన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో సోమవారం హరితహారంలో భాగంగా మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో పూజర్ల శంభయ్య, పల్‌రెడ్డి నర్సింహారెడ్డి, సోమా యాదగిరి, ఉపసర్పంచ్ మంగినపల్లి రాజు, కొండ వెంకన్న, రమేష్, చేతరాజు వెంకటేశ్వర్లు అధ్యాపకులు పాల్గొన్నారు.

పట్టణానికి చెందిన షేక్ సయ్యద్ మియాకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 24వేల చెక్కును ఎమ్మెల్యే వీరేశం అందజేశారు.

కొర్లపహాడ్(కేతేపల్లి): మొక్కల పెంపకంతో పర్యావరణ సమతౌల్యం సాధించవచ్చని ఎన్‌హెచ్ఏఐ పీడీ శైలజ అన్నారు. సోమవారం కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ గ్రామంలో గల ఆదర్శ పాఠశాలలో సోమవారం నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఆమె ఎన్‌హెచ్ఏఐ, జీవీమ్మార్ ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ఏఐ టెక్నికల్ మేనేజర్ ఇందుమతి, జీఎమ్మార్ ప్రాజెక్టు మేనేజర్ చంద్రశేఖర్, టోల్‌మేనేజర్ శ్రీనివాసరావు, వరలక్ష్మీ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ థామస్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి(కేతేపల్లి): అందరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) సీసీఎం బత్తుల శ్రీకాంత్ అన్నారు.. కేతేపల్లి మండలంలోని తుంగతుర్తి గ్రామ జడ్పీ పాఠశాల ఆవరణలో సంస్థ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు నిర్వహించిన స్వచ్ఛ పఖ్వాడ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆరుబయట మలమూత్ర విసర్జన చేయవద్దన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో చెత్తచెదారాన్ని తొలగించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఐఓసీఎల్ కంపిటేటివ్ అథారిటీ ఎం.నారాయణరావు, ఐఓసీఎల్ ప్రతినిధులు రామకృష్ణరాజు, వెంకట్రావు, వీఆర్వో నాగయ్య, హెచ్ఎం వెంకన్న, రఫీ, ఎన్.వెంకట్‌రెడ్డిలు పాల్గొన్నారు

నెల్లిబండ ఉపసర్పంచ్‌గా లక్ష్మణ్



నియామకపత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారులు

నకిరేకల్:మండలంలోని నెల్లిబండ గ్రామ ఉపసర్పంచ్‌గా టీఆర్ఎస్‌కు చెందిన బొడ్డుపల్లి లక్ష్మణ్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపసర్పంచ్ చిలుముల రాములమ్మ అనారోగ్యంతో ఇటీవల రాజీనామా చేయడంతో ఉపసర్పంచ్‌కు ఎన్నిక నిర్వహించారు. 8 మంది వార్డు సభ్యులలో 6గురు వార్డు సభ్యులు ఎన్నికలో పాల్గొని ఏకగ్రీవంగా లక్ష్మణ్‌ను ఎన్నుకున్నారు కార్యక్రమంలో నకిరేకల్ గ్రామపంచాయితీ ఈవో జావెద్ అహ్మద్, ఎంపీడీవో సురేష్, గ్రామ వీఆర్‌వో వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఉపసర్పంచ్‌గా లక్ష్మణ్ ఎన్నికైనందున సర్పంచ్ పాపమ్మ ఎంపీటీసీ శేఖర్‌రెడ్డి, వై. శ్రీనివాస్‌రెడ్డి, రవి హర్షం వ్యక్తం చేశారు.

వార్డు సభ్యుడి నిరసన

కట్టంగూరు: తనను అసభ్య పదజాలంతో దూషించిన అధికార పార్టీకి చెందిన మర్రి రాజుపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీకి చెందిన 9వ వార్డ్ మెంబర్ ఒరుగంటి హరిబాబు సోమవారం కట్టంగూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట టెంటు వేసుకుని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను పేర్లు తరలించారు. ఈ కార్యక్రమంలో సుంకరబోయిన నరసింహయాదవ్, రెడ్డిపల్లి సాగర్, గోలి ప్రభాకర్, మిట్టపల్లి శివ, మండల వెంకన్న, ముదుసు భిక్షపతి, నోముల వెంకటేశ్వర్లు, మేడి ఈదయ్య, కోమటి భాస్కర్, ఎం. శేఖర్, యాదయ్యలు పాల్గొన్నారు.

మీజిల్స్ రూబెల్లా పై అవగాహన ర్యాలీ

చిట్యాల: మీజిల్స్ రూబెల్ వ్యాధిపై సోమవారం చిట్యాల, వట్టిమర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎంఆర్ వ్యాధి రాకుండా విద్యార్థులు టీకాలు వేయించుకోవాలని కోరారు. ఎంఆర్ వ్యాధితో అంగవైకల్యం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వట్టిమర్తి సర్పంచ్ బూర్గు కృష్ణ వేణి, హెల్త్ సూపర్‌వైజర్ పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బోనాలు, కోలాట ప్రదర్శన

శాలిగౌరారం: మండల కేంద్రంలోని జేఎంజే ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం విద్యార్థులు బోనాల పండుగ నిర్వహించారు. విద్యార్థినులు తయారు చేసిన బోనాలను ఎత్తుకుని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, కళాకారులు ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి పంతంగి జానయ్య, ప్రిన్సిపాల్ మల్లేష్, కె.శివశంకర్, సలాం, ఖాజా, వెంకటమ్మ, గీత తదితరులు పాల్గొన్నారు.



శాలిగౌరారంలో విద్యార్థుల బోనాల ర్యాలీ

కూరగాయల ధరలు

కిలో:దోస రూ.25, బెండ 40, కాకర 40, బీర 35, ఆలుగడ్డ 18, దొండ 25, వంకాయ 30, గోరకాయ 30, చిక్కుడు 50, టమాట 60, సొరకాయ 25, క్యాప్సికం 50, మిర్చి 60, క్యాబేజీ 20, బీన్స్ 55, క్యారెట్ 60, బీట్‌రూట్ 40, బీన్స్ 55, కీర 30, మునగ 80

సినిమాలు

నకిరేకల్

రామకృష్ణ - గౌతమ్‌నంద

-వెంకటేశ్వర - పిడా

చిట్యాల

సుజన - పిడా

'బీసీ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలి'

దామరచర్ల : బీసీలకు చట్టసభలో 50 శాతం రిజర్వేషన్‌ను కల్పించాలని కోరుతూ ఆగస్టు 6 నుంచి 9 వరకు పార్లమెంట్ ఎదుట జరిగే నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జాజుల లింగయ్యగౌడ్ కోరారు. సోమవారం మండలకేంద్రంలో నిరసన ప్రదర్శన, ఛలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఏడు దశాబ్దాలుగా బీసీల అభివృద్ధిలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, కాకునూరి రామకృష్ణగౌడ్, కొండారపు శ్రీనివాస్, అంజయ్య, విజయ్, సురేష్, ఎల్లయ్య, రాజు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

వేములపల్లి: పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకుడు బొంగర్ల వినోద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని శెట్టిపాలెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని తిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో నీటి సరఫరా సరిగా లేకపోవడంతో పాఠశాల ఆవరణంలోని మరుగుదొడ్లు నిరుపయోగంగా మారడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో వీరస్వామి, పుట్టల శివసాయి, పగడాల పవన్, హరికృష్ణ, రవి, మనోజ్ పాల్గొన్నారు.

'పూసల కులస్తులకు డబుల్‌బెడ్ రూం పథకం వర్తింపచేయాలి'

హాలియా: పూసల కులస్తులకు డబుల్‌బెడ్‌రూం పథకం వర్తింపచేయాలి ఆసంఘ జిల్లా అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాలియాలో సోమవారం ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటలు చెబుతూ రెండేళ్లుగా బీసీ సంక్షేమ నిధులను విడుదల చేయకుండా జాప్యం చేస్తుందని విమర్శించారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పొదిల రాము, ప్రధాన కార్యదర్శిగా పోలేపల్లి శేఖర్, కోశాధికారిగా పొదిల గోవింద్, ఉపాధ్యాక్షులుగా రమణమ్మ, ప్రవీణ్, శ్రీను, సైదులు, కంచుకొమ్ముల సైదులు వీరితో పాటు మరో 26 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పొదిలి కృష్ణ, పసుపులేటి అంజిబాబు, కోటేశ్వర్‌రావు, నారాయణ, ఆంజనేయులు, ఏడుకొండలు, రామయ్య, రాము, శేఖర్, గోవిందు పాల్గొన్నారు.

పట్టాలు ఇవ్వాలని తహసీల్దార్‌కు వినతి

తిరుమలగిరి(సాగర్): మండల పరిధిలోని కోనేటిపురం శివారులో గల సర్వే నెంబర్ 135లో సేద్యం చేసుకుంటున్న గిరిజన రైతులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సోమవారం సంబంధిత రైతులు తహసీల్దార్ ఎడ్ల వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రెవిన్యూ అధికారుల పర్యవేక్షణలో క్షేత్ర స్థాయి పరిశీలన చేసి న్యాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆంగోతు పకీరానాయక్, బాలునాయక్, బన్నీ, మంగ్తా, మోతీ, బోడా తదితరులు పాల్గొన్నారు.

అయిదో రోజుకు ఎమ్మార్పీఎస్ రిలే నిరహార దీక్ష

పెద్దవూర: ఎమ్మార్పీఎస్ రిలేనిరహారదీక్షలో ఐదోరోజు చలకుర్తి గ్రామశాఖ సభ్యులు, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణబిల్లు ప్రవేశ పెట్టిచట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తరిపెద నాగయ్యమాదిగ, కె.నాగార్జున, సైదులు, నరెంధర్, పెద్దులు, మైబు, నాగయ్య, శివ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపులేని విద్యాసంస్థలను మూసివేయాలి

మిర్యాలగూడ టౌన్: గుర్తింపులేని విద్యాసంస్థలను మూసివేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పరంగి రాము, ధీరావత్ లింగానాయక్ అన్నారు. సోమవారం సీపీఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో కేజీటుపీజీ ఉచిత విద్యను అందిస్తామన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ దిశగా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అరకొరగా ఏర్పాటు చేసిన గురుకులాలతో విద్యార్థులు ఇబ్బందులకు గురివుతున్నారన్నారు. విద్యాప్రమాణాలు పక్కన పెట్టి పర్మీషన్ లేకుండా విద్యాసంస్థలు నిర్వహిస్తున్న యాజమాన్యాలపై ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా పోయిందన్నారు. పాఠశాలల గుర్తింపుపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.

● బస్సు యాత్రను విజయవంతం చేయాలి

ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పరంగిరాము పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మిడతపల్లి సైదులు, దామర సైదులు, దేవరకొండ చంద్రగిరి, గోగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

'అపోహలు వీడి జీఎస్టీలోకి మారాలి'

మిర్యాలగూడ: కేంద్ర ప్రభుత్వం దీర్ఘకాలికంగా కసరత్తు చేసి ఒకే దేశం, ఒకే పన్ను విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చేదానిలో భాగంగానే జీఎస్టీని ప్రవేశ పెట్టింది. జీఎస్టీపై వ్యాపారులకు, సామాన్యులకు అనేక అపోహలు ఉన్నాయి. వాటన్నింటిని పక్కనబెట్టి వ్యాపారులు జీఎస్టీలోకి మారి ప్రభుత్వానికి సహకరించాలని ఆడిట్ శాఖ అధికారులు శ్రీలత, రామలక్ష్మయ్య అన్నారు. సోమవారం స్థానిక అతిధి ఫంక్షన్‌హాల్‌లో వ్యాపారులు, వినియోగదారులు, అకౌంటెంట్లకు జరిగిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ప్రతి వ్యాపారి వ్యాట్ నుంచి జీఎస్టీలోకి మారాలని సూచించారు. వ్యాపారులందరికి ప్రొఫెషనల్ ఐడీలను జారీ చేయడం జరుగుతుందన్నారు. జీఎస్టీలోకి మారిన వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని పాదర్శకమైన వ్యాపార లావాదేవీలను కొనసాగించే అవకాశం ఉంటుందన్నారు. జీఎస్టీ కారణంగా బహిరంగ మార్కెట్లో వస్తువుల ధరలు తగ్గుతాయన్నారు. వస్తు విక్రయాలతో వ్యాపారులపై పన్నుభారం పడదన్నారు. బహిరంగ మార్కెట్లో ప్రజలు తమకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేసే క్రమంలో వినియోగదారులు పరోక్షంగా పన్ను చెల్లిస్తారని స్పష్టం చేశారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యాపారులు వినియోగించుకుని జీఎస్టీతో సులభంగా పన్నులు చెల్లించవచ్చని వివరించారు. అనంతరం వ్యాపారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక సీటీవో మస్తాన్‌వలీ, ఏసీటీవో నరేష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవి, కోటిరెడ్డి, సైదయ్య, వ్యాపారులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఆడిట్ అధికారిని శ్రీలత

ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించాలి: ఆర్డీవో


ఆర్డీవోకు వినతిపత్రంఅందజేస్తున్న సీఐటీయు నాయకులు

మిర్యాలగూడ: ప్రజా సమస్యలు ఎక్కడికక్కడే పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులకు ఆర్డీవో కిషన్‌రావు సూచించారు. గ్రీవేన్స్‌డే సందర్భంగా సోమవారం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుసమగ్ర సర్వే నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. హరితహారం కార్యక్రమ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

● సీఐటీయూ ఆద్వర్యంలో వినతి

సివిల్ సప్లై హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయు ఆధ్వర్యంలో ఆర్డీవో కిషన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి మహమ్మద్ బిన్ సయ్యద్ మాట్లాడుతూ ఆహారభద్రతా పథకంలో నిత్యావసర వస్తువుల పంపిణీని ప్రభుత్వం తగ్గిస్తూ ఉండడంతో సివిల్ సప్లై హమాలి కార్మికులకు దినసరి కూలి అందడం లేదన్నారు. ఈ విషయమై కార్మికులు గో దాం ఎదుట మూడు రోజులు నిరసన కార్యక్రమాలు చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రాలేదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మల్లు గౌతమ్‌రెడ్డి, సత్యనారాయణరావు, కార్మికులు, కరీమ్, శంకర్, పుల్లయ్య, సైదులు, ఈదయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించాలని ఉపాధి కూలీల ధర్నా

నిడమనూరు: మండల పరిధిలోని వేంపాడ్‌గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ నారబోయిన రమణను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఉపాధి కూలీలతో పాటు గ్రామస్థులు సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కూలీలు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ కూలీలకు ఉపాధి కల్పించకుండా అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తక్షణమే ఆమెను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో ఇందిర అక్కడికి వచ్చి ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ, తొలగించే వరకు కదిలేదిలేదంటూ కూలీలు అక్కడే భీష్మించుకు కూర్చున్నారు. దీంతో ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపిన ఎంపీడీవో ఫీల్డ్ అసిస్టెంట్‌ను పీడీ సస్పెండ్ చేస్తున్నట్లు తెలిసిందని, ఉత్తర్వులు రాగానే విధుల నుంచి తొలగిస్తామని చెప్పడంతో కూలీలు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న ఉపాధి కూలీలు

టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

హాలియా: నియోజకవర్గ పరిధిలోని ఇంటర్, డిగ్రీ కళాశాలలో టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు టీఆర్ఎస్‌వీ నాయకులు దుబ్బ శివాజీ, రావులపాటి ఎల్లయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో రాయనబోయిన రామలింగయ్యయాదవ్, అజ్జు, దుబ్బ మహేష్, శేఖర్, రవి, గోవర్ధన్ పాల్గొన్నారు.

త్రిపురారం: మండలంలో టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి శాంతినికేతన్ కళాశాల విద్యార్థులకు సభ్యత్వాలను అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, సురేష్, జాగృతి కన్వీనర్ నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని పలు కళాశాలల్లో సోమవారం సభ్యత్వ నమోదును టీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ. షోయబ్ ప్రారంభించారు. కార్యక్రమంలో బాబా, కిరణ్, శ్రీనాథ్, మహేష్, ఎంకే నాయుడు, రెహమాన్, మౌనిక, సుష్మిత, విజయ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తిరుమలగిరి(సాగర్): మండలంలోని రాజవరం వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టు కున్నట్లు ఎస్ఐ కుర్మయ్య తెలిపారు. వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం రాజవరం వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారంపై అక్కడికి వెళ్లిన పోలీసులను చూసి వాగులో టీఎస్ 05 యువీ 5485 నెంబర్ గల ట్రాక్టర్‌ను వదిలేసి పారిపోగా అట్టి వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సంబంధింత ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎదురెదురుగా వస్తున్న ట్యాంకర్, లారీ ఢీ


ప్రమాదంలో నుజ్జునుజ్జయిన వాహనాల ముందు భాగాలు

పెద్దవూర: మండల కేంద్రం సమీపంలోని నారయ్యబండ వద్ద ఉన్న మూలమలుపు వద్ద ఎదురెదురుగా వస్తున్న ఆయిల్ ట్యాంకర్, లారీ ఆదివారం అర్ధరాత్రి ఢీ కొనడంతో రెండు వాహనాల ముందు భాగాలు ధ్వసమయ్యాయి. లారీ డ్రైవర్లకు స్వల్పగాయాలు కావడంతో ఆసుపత్రికి తీసుకెళ్ళారు. హైదరాబాద్ వైపు నుంచి అతివేగంతో ట్యాంకర్ రావడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలుపుతున్నారు. ఈ విషయమై ఎలాంటి కేసు నమోదు కాలేదని సమాచారం.

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
PRASADS 10.15,11.15,2.00,4.30,5.00,7.45,10.15
PVR ఇన్ఆర్బిట్ - మాదాపూర్ 10.00,1.05,4.10,7.15,10.20
PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.00,4.00,7.25,11.00
PVR సెంట్రల్ - పంజాగుట్ట 10.40,1.45,4.50,7.55,11.00
PVR ఫోరం - కూకట్‌పల్లి 10.25,11.30,1.30,4.35,7.00,7.40,10.45
BIG Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 10.30,1.20,7.10,10.10
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ ఎ/సి - 11.00,2.00,7.40
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి - 10.45,1.45,4.45,7.45,10.45
Cinépolis మల్కాజ్‌గిరి - 10.45,1.45,4.45,7.50,9.50,10.55
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
Cinépolis ATTAPUR అత్తాపూర్ - 11.00,1.20,4.40,7.20,10.45
TIVOLI SECUNDERABAD సికింద్రాబాద్ - 11.00,1.50,4.40,7.30,10.30
Cine Planet కొంపల్లి - 10.40,1.35,4.20,7.40,10.35
దిల్‌సుఖ్‌నగర్ - 10.30,1.30,4.30,7.30,10.40
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.20,7.30,10.20
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,6.00,9.15
INOX బంజారాహిల్స్ - 10.00,1.50,4.25,7.40,10.00
INOX కాచిగూడ - 10.25,1.20,4.20,7.20,10.20
ASIAN MULTIPLEX జిపిఆర్ - కూకట్‌పల్లి 10.40,1.30,4.30,7.35,10.40
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
స్వప్న - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30
ASIAN RADHIKA రాధికా - కాప్రా 10.40,1.40,4.30,7.35,10.30
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.15,2.30,6.15,9.15
MULTIPLEX L.B.NAGAR ఎల్.బినగర్ - 11.00,1.45,4.30,7.15,10.15
ASIAN SHAH SHAHENSHAH షహన్ షా - చింతల్ - 11.30,2.15,9.15
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ 10.40,1.40,4.40,7.40,10.40
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.40,1.35,4.30,7.35,10.30
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి:

హైటెక్ 70 ఎంఎం ఎ/సి - మాదాపూర్
సంతోష్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్
శ్రీసాయిపూజా 70 ఎంఎం ఎ/సి - సూరారం
శివరంజిని డీలక్స్ ఎ/సి - ఇస్నాపూర్
ఇస్నాపూర్ డీలక్స్ ఎ/సి - ఇస్నాపూర్
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజీపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్కుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక


రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణబసవేశ్వర - సింధనూర్

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



INDRA CINEMAS రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్

వెంకటరమణ మెగాప్లెక్స్ - కాచిగూడ

తారకరామా 70 ఎంఎం - కాచిగూడ

శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్

వెంకటాద్రి 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎ/సి - అమీర్‌పేట్	లక్ష్మీకళ - మూసాపేట్	ప్రతిమ - కరీంనగర్
ఎ/సి - శామీర్‌పేట్	జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ఎంక్యూబ్ - అత్తాపూర్	

షామా సినిమా 70 ఎంఎం ఎ/సి - జహనుమా

మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర

యాదగిరి 70 ఎంఎం ఎ/సి - సంతోష్‌నగర్

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్

ప్రియా 70 ఎంఎం ఎ/సి - మల్లేపల్లి

శ్రీసాయిరాజా 70 ఎంఎం ఎ/సి - ముషీరాబాద్

సెన్సేషన్ ఇన్‌సోమియా 70 ఎంఎం ఎ/సి - ఖైరతాబాద్


ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక

సెలక్ట్ 70 ఎంఎం ఎ/సి - మచ్చబొల్లారం

తిరుమల - నిజామాబాద్	సాయిరాజా - షాద్‌నగర్	అలంకార్ - సూర్యాపేట్	మీరాజ్ సినీమాస్ - గుల్బర్గ
మమత ఎ/సి - కరీంనగర్	శ్రీనివాస ఎ/సి - తాండూరు	సాయికృష్ణ ఎ/సి - కోదాడ	ముక్తా ఎ2 - గుల్బర్గ
ఆదిత్యా 70 ఎ/సి - ఖమ్మం	సినీమ్యాక్స్ - జహీరాబాద్	దుర్గా కళామందిర్ - జగిత్యాల	అమర్ 70 ఎంఎం ఎ/సి - భల్కి
శ్రీగణేష్ ఎ/సి - ఆదిలాబాద్	పరమేశ్వరి- కొత్తగూడెం	శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గ	అమర్ 70 ఎ/సి - గంగావతి
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్			మరియు మీ అభిమాన థియేటర్లలో

INDRA FILMS RELEASE

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి

రంగా 70 ఎ/సి - వనపర్తి   మహేశ్వరి - మహబూబ్‌నగర్   బాబా 35 - నారాయణ్‌పేట్

మరియు మీ అభిమాన థియేటర్లలో

REJENDER FILMS - 9848162553

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



సప్న 35 ఎంఎం ఎ/సి -అబిడ్స్

అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎ/సి - అమీర్‌పేట్	లక్ష్మీకళ - మూసాపేట్	ప్రతిమ - కరీంనగర్
ఎ/సి - శామీర్‌పేట్	జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ఎంక్యూబ్ - అత్తాపూర్	

రామకృష్ణ 70 - వరంగల్	రంగా 70 ఎంఎం ఎ/సి - వనపర్తి
రాజా డీలక్స్ ఎ/సి - కరీంనగర్	కిన్నెరసాని 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం

మరియు మీ అభిమాన థియేటర్లలో

Releases - 9296509333 / 9989522999

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళా - మూసాపేట్

విజయలక్ష్మి మల్టీప్లెక్స్ - ఎల్.బి.నగర్

మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో

CHINMYANANADA FILMS thro PRK RELEASE - 9154578901

1940లో ఒక గ్రామం (జాతీయ అవార్డు చిత్రం), హై స్కూల్, కమలతో నా ప్రయాణం, లజ్జ లాంటి విభిన్న తరహా చిత్రాల దర్శకులు నరసింహా నంది దర్శకత్వం వహించిన కమర్షియల్ ఎంటర్‌టైనర్

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళా సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

సినీప్లానెట్ మల్టీప్లెక్స్ - కొంపల్లి

రామకృష్ణ - వరంగల్	అలంకార్ - సూర్యాపేట	కిన్నెరసాని - ఖమ్మం
ఉషాప్రసాద్ - నిజామాబాద్	కృష్ణప్రియ - కోదాడ	మహేశ్వరి - మహబూబ్‌నగర్

మరియు మీ అభిమాన థియేటర్లలో   **N CINEMAS 9121466509**

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20
నల్లగొండ
మంగళవారం 1 ఆగస్టు 2017

16మంది బెటాలియన్ సిబ్బంది బదిలీ

నల్లగొండ క్రైం : నల్లగొండ మండలపరిధిలోని అన్నెపర్తి 12వ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్న 16మంది సిబ్బంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదిలీ అయ్యారు. బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎనిమిది మంది ఏఆర్ ఎస్ఐలు, ఒక హెచ్‌సి, ఏడుగురు కానిస్టేబుళ్లను బదిలీచేశారు. బదిలీ అయిన వారికి బెటాలియన్ అధికారులు సోమవారం ఆదేశాల పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ కృష్ణప్రసాద్, ఆర్ఐలు వెంకన్న, లక్ష్మారెడ్డి.. శ్రీరాముల నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

హరితహారం వేగవంతం చేయాలి

● కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నల్లగొండ టౌన్ : తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు. హరితహారం కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువకులు స్వచ్ఛందంగా పాల్గొనే విధంగా వారికి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. మండలానికి నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునే విధంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. గుంతలు సిద్ధం చేసుకుని అందుబాటులో ఉన్న మొక్కలను నాటాలని, జిల్లాకు అవసరమైన మేరకు టేకు, యూకలిప్టస్, మలబారు వేప మొక్కలు రప్పించడం జరుగుతుందని, మండలాల వారీగా ఇచ్చిన ఇండెంట్ ప్రకారం మొక్కలను మండలాలకు నేరుగా సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను జియోట్యాగింగ్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. మండల, గ్రామ స్థాయిలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి హరితహారం కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అన్నారు. మండలం వారీగా అచీవ్‌మెంట్ జియోట్యాగింగ్ వివరాలను కలెక్టర్ సమీక్షించారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. వివిధ శాఖలు అభివృద్ధి ప్రదర్శన శకటాలు ఏర్పాటు చేయాలని, లబ్దిదారులకు రుణాలు మంజూరు పత్రాలు, చెక్కులు అందజేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో జేసీ నారాయణరెడ్డి, డీఎఫ్‌వో శాంతారాం, డీఆర్వో ఖీమ్యా నాయక్, డీఆర్‌డీవో అంజయ్య, డప్పీ సీఈవో హనుమా నాయక్, ఎఫ్‌డీవో సుదర్శన్‌రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

24 గంటల విద్యుత్ వద్దు..


రాస్తారోకో చేస్తున్న రైతులు

సంస్థాన్‌నారాయణపురం : 24 గంటల విద్యుత్ సరఫరాతో స్టార్టర్లు, మోటార్లు కాలిపోతున్నాయని పేర్కొంటూ సోమవారం సంస్థాన్‌నారాయణపురం మండలానికి చెందిన రైతు అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో రైతులు మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా వర్షాభావ పరిస్థితులతో భూగర్భజలాలు అడుగంటి దీంతో బోరు బావులన్నీ వట్టిపోయాయన్నారు. ఉన్న కొద్దోగొప్పో నీళ్లతో పంటలు సాగు చేస్తున్నామని తెలిపారు. నిన్న మొన్నటి వరకు గ్రామాల వారీగా ఫీడర్లు ఏర్పాటు చేసి షిఫ్టుల వారీగా ఉదయం, రాత్రి వేళల్లో కరెంటు సరఫరా చేయడం వల్ల బోరు మోటార్లకు కొంత విరామం సమయం దొరకడంతో భూగర్భజలాలు ఊరి బోరు బావులు సాగయ్యేవన్నారు. తాజాగా వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం వల్ల ఉన్న భూగర్భ జలాలు అడుగంటి నీరందక మోటార్లు, పంప్‌సెట్లు కాలిపోతున్నాయన్నారు. దీంతో పంటలకు నీరు లేక ఎండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు పంటల సాగుకు ఆటంకం కలుగుతుందన్నారు. గతంలో మాదిరిగానే ఫీడర్ల ద్వారా షిఫ్టుల పద్ధతిన రోజుకు 12గంటల విద్యుత్‌ను అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు మందుగుల బాలకృష్ణ, ఏపూరి సతీష్, బద్దుల కృష్ణయ్య, రాసమల్ల యాదయ్య, జక్కిడి మేఘారెడ్డి, జక్కల యాదయ్య, ఉప్పల శ్రీను, వీరమళ్ల యాదయ్య, జక్కిడి మధుసూదన్‌రెడ్డి, వలిగొండ మల్లయ్య, పొట్ట వెంకటేశం, మహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు. కాగా 24గంటల కరెంటు కాకుండా 12గంటల సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.

నిర్మాణ పనులకు రైతులు సహకరించాలి

● భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గోపాల్‌రావు

చింతపల్లి : డిండి ప్రాజెక్టు రిజర్వాయర్‌ల నిర్మాణ పనులకు రైతులు సహకరించాలని భూసేకరణ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ గోపాల్ రావు అన్నారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్‌లో భూ నిర్వాసితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ గోపాల్‌రావు మాట్లాడుతూ డిండి ప్రాజెక్టు పరిధిలో ఏడు రిజర్వాయర్ల పనుల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ప్రాజెక్టు పరిధిలో రిజర్వాయర్ల నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు 123 జీవో ప్రకారం ఎకరానికి రూ.4లక్షల 15వేలను చెల్లించడం జరుగుతుందన్నారు. 123జీవో ఒప్పుకోని పక్షంలో 2013 చట్టాన్ని వర్తింపజేస్తామని ఆయన పేర్కొన్నారు. చింతపల్లి రిజర్వాయర్ కింద 1285ఎకరాల భూమి సేకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. 90ఎకరాలకు సంబంధించి రైతులు ముందుకొచ్చి రిజిస్ట్రేషన్లు చేశారని, వారికి ఎకరానికి రూ.4లక్షల 15వేల చెల్లించడం జరిగిందని తెలిపారు. బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం భూమికి విలువ ఇవ్వాలని రైతులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే తాము భూమికి ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో దేవరకొండ ఆర్డీవో జి.లింగ్యానాయక్, ప్రాజెక్టు ఈఈ రమేష్, తహసీల్దార్ దేవదాస్, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఇరిగేషన్‌శాఖ అధికారులు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గోపాల్‌రావు

మూషిక రాజు
కొబ్బరి చిప్పల చోరీ



కనగల్ : కనగల్ మండలంలోని దర్వేశిపురం శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో భక్తులు కొట్టిన కొబ్బరి కాయలను ఓ మూషిక రాజు చోరీ చేస్తూ కెమెరా కంటికి చక్కాడు. కొబ్బరి చిప్ప లను నోటిలో కరుచుకుని తాను ఏర్పాటు చేసుకున్న స్థావరానికి తరలించేందుకు నానా పాట్లు పడింది. నిత్యం ఎలుక రాజు కొబ్బరికాయలను ఎత్తుకెళ్తుందని ఆలయ సిబ్బంది తెలిపారు.

డైనోసార్ దొండ తీగ

మర్రిగూడ : మండల కేంద్రానికి చెందిన చెరుకు శ్రీరాములు రైతు వ్యవసాయ భూమిలో దొండ తీగను సాగుచేశారు. అయితే ఈ దొండ తీగ పెద్దగా ఎదిగి డైనోసార్ జంతువు ఆకారంలో ఉండడం వల్ల పలువురు ఆశ్చర్యపడుతున్నారు. డైనోసార్ ఆకారంలో ఉన్న ఈ దొండతీగను చూడడానికి ప్రజలు వచ్చి తిలకిస్తున్నారు.



'చాకలిగట్టును అభివృద్ధి చేస్తాం'

నాగార్జునసాగర్ : కృష్ణనది మధ్యలో ఉన్న చాకలిగట్టును అభివృద్ధి చేస్తామని వరల్డ్ లైఫ్ వెల్ఫేర్ ఫండ్(డబ్ల్యూడబ్ల్యూఎఫ్) మెంబర్ ఫరీదా అన్నారు. సోమవారం అమె రైట్ బ్యాంకు నుంచి తెలంగాణ అటవీశాఖ లాంచీలో చాకలిగట్టును సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న జింకల సంరక్షణ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ చాకలిగట్టులో జంతువుల సంరక్షణ కోరకు అన్నిరకాల చర్యలు చేపడతామని తెలిపారు. జింకలకు మేత కోసం మెత్తని గడ్డిని పెంచుతామన్నారు. అలాగే రాత్రి వేళలలో అక్కడ పెట్రోలింగ్ నిర్వహించే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సోలార్‌లైట్‌లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సోలార్ పంపులను ఏర్పాటు చేసి నదిలో నుంచి నీటిని తోడి తోట్లను నింపుతామని తెలిపారు. ఆమె వెంట ఎఫ్‌డీవో రవి, శ్రీనివాస్, రేంజర్ భవానిశంకర్ ఉన్నారు.


శ్రీవిద్యను అభినందిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

రష్యా ఎలబర్సు పర్వతశిఖరం అధిరోహించిన శ్రీవిద్యను
అభినందించిన మంత్రి జగదీష్‌రెడ్డి

ఆలేరు : రష్యాలోని ఎలబర్సు పర్వతాశిఖరాన్ని అధిరోహించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆలేరు గురుకుల విద్యాలయం విద్యార్థినిని బొల్లెద్దు శ్రీవిద్యను విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి సోమవారం అభినందించారు. రష్యాపర్యటన ముగించుకుని ఢిల్లీ నుంచి విమానంలో హైద్రాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో దిగిన గురుకుల విద్యార్థినులు శ్రీవిద్య, మాలోతు పూర్ణకు గురుకుల విద్యాలయాల సంస్థ అధికారులు, లెక్చరర్లు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి ఘన స్వాగతం పలికి అభినందించారు. అనంతరం శ్రీవిద్యను హైద్రాబాద్‌లో ఉంటున్న మంత్రి జగదీష్‌రెడ్డి ఇంటికి తీసుకెళ్లారు. అక్కడ మంత్రి శ్రీవిద్యతో కొద్దిసేపు మాట్లాడి ఎలబర్సు పర్వతశిఖరం అధిరోహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను అభినందించారు. ఎలబర్సు పర్వత శిఖరం అధిరోహణతో తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థకు ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతలు సంపాదించడం హర్షణీయమని శ్రీవిద్యను ఆశీర్వదించారు. విద్యార్థులకు స్వాగతం పలికిన వారిలో గురుకుల విద్యాలయాల సంస్థ అధికారులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గీత లక్ష్మీ, పార్వతి దేవి, లక్ష్మీనారాయణ, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.శ్రీశైలం, ఉపాధ్యాయులు ఎస్.గణేశ్, శ్రీధర్ గౌడ్ ఉన్నారు.